తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
Estd : 2002
# జనంసాక్షి
www.janamsakshi.org
RNI NO.APTEL / 2013 /50370
మంగళవారం 02.07.2024 | సంపుటి : 10 సంచిక : 353 | పేజీలు : 12 వెల: రూ. 4/-
తెలంగాణ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్

ప్రకటనల కోసం సంప్రదించండి
98483 28698




## హింసా,ద్వేషాలను రెచ్చగొట్టే మీరు
# హిందువెట్లైతరు?
## సభలో రాహుల్ ఫైర్



దేశమంతా ఏకమై రాజ్యాంగ పరిరక్షణకు విశేష కృషి చేసింది

- నోట్ల రద్దు, జిఎస్టీతో దేశం అతలాకుతలం
- నీట్ పరీక్షలో అవకతవకలపై ఎందుకు చర్చించరు?
- మణిపూర్‌లో చెలరేగిన అల్లర్లపై మాట్లాడరేం?
- అధికార బీజేపీని ఏకిపారేసిన విపక్షనేత
- మోదీపై తీవ్ర విమర్శలు
- లోక్‌సభలో రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానం



న్యూఢిల్లీ(జనంసాక్షి): లోక్‌సభలో రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై రాహుల్‌గాంధీ చేసిన ప్రసంగంపై రచ్చ రాజుకుంది. లోక్ సభలో ప్రతిపక్ష నేతగా తన తొలి ప్రసంగంతోనే బీజేపీపై పదునైన విమర్శనాస్త్రాలు సంధించారు. బీజేపీని, ప్రధాని మోదీని టార్గెట్ చేస్తూ రాహుల్‌గాంధీ తీవ్ర విమర్శలు చేశారు. శివుడి నుంచి తాను ప్రేరణ పొందానని , శివుడి ఫోటోను రాహుల్ గాంధీ లోక్‌సభలో చూపించారు. అయితే స్పీకర్ అభ్యంతరం తెలిపారు. శివుడి ఫోటోను చూపిస్తే

మిగతా 2లో..

### రాహుల్ ప్రసంగంపై ప్రధాని మోదీ అభ్యంతరం



దిల్లీ(జనంసాక్షి):దేశమంతా ఏకమై రాజ్యాంగ పరిరక్షణకు కృషి చేసిందని లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ పేర్కొన్నారు. భారత్ అనే భావన, రాజ్యాంగంతోపాటు

మిగతా 2లో..

### రాహుల్ హిందువులను కించపర్చలేదు

లోక్‌సభలో ప్రసంగాన్ని సమర్థించిన ప్రియాంక

న్యూఢిల్లీ(జనంసాక్షి): రాహుల్ గాంధీ హిందువులను కించపరిచేలా వ్యాఖ్యలు చేశారంటూ ఆయన క్షమాపణ చెప్పాలని బీజేపీ ఎంపీలు డిమాండ్ చేశారు. ఈ క్రమంలో రాహుల్ గాంధీకి ఆయన సోదరి ప్రియాంక గాంధీ మద్దతుగా

మిగతా 2లో..

## త్వరలో
# మంత్రివర్గ విస్తరణ

- గవర్నర్‌తో సీఎం రేవంత్‌రెడ్డి భేటి
- కేంద్రమంత్రి పీయూష్‌గోయల్‌తో సీఎం సమావేశం.. పలు అంశాలు చర్చ



హైదరాబాద్(జనంసాక్షి): రాష్ట్ర కేబినెట్ ను విస్తరించొచ్చు నేపథ్యంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, గవర్నర్ సి.పి.రాధాకృష్ణన్ సోమవారం కలుసుకున్నారు. రాజ్‌భవన్‌లో గవర్నర్‌తో సిఎం భేటీ అయ్యారు. రానున్న కొన్ని రోజుల్లో కేబినెట్ విస్తరణ ఉండనున్నదన్న నేపథ్యంలో ఈ సమావేశం ప్రాముఖ్యతను సంతరించుకుంది. ముఖ్యమంత్రి గతవారం ఢిల్లీకి వెళ్లి అక్కడ కాంగ్రెస్ ప్రధాన నాయకులతో కేబినెట్ విస్తరణ గురించి చర్చించారని తెలిసింది. ఐదు నుంచి ఆరుగురు మంత్రులను కేబినెట్ లోకి తీసుకోవడం ఖరారయిందని తెలుస్తోంది. మంత్రి పదవులు వస్తాయని చాలా మంది గత ఆరు మాసాలుగా ఎదురుచూస్తున్నారు.రేవంత్ రెడ్డి, ఆయన 11 మంది కేబినెట్ కొలీగులు 2023 డిసెంబర్ 7న ప్రమాణస్వీకారం చేశారు. ముఖ్యమంత్రి సహా రాష్ట్రానికి గరిష్ఠంగా 18 మంది మంత్రులు ఉండొచ్చు. ఇదిలావుండగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రానున్న అసెంబ్లీ బడ్జెట్ సమావేశంలో ప్రవేశపెట్టనున్న బిల్లుల గురించి గవర్నర్‌కు వివరించారని తెలుస్తోంది. ఈ సందర్భంగా నామినేటెడ్

మిగతా 2లో..

## కేసీఆర్ పిటిషన్ కొట్టివేత

విచారణకు హాజరు కావాల్సిందే • హైకోర్టు హుకుం



హైదరాబాద్(జనంసాక్షి): తెలంగాణ హైకోర్టులో బీఆర్‌ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌కు ఎదురుదెబ్బ తగిలింది. విద్యుత్ విచారణపై వేసిన కమిషన్ ను రద్దు చేయాటంలూ కేసీఆర్ వేసిన పిటిషన్‌ను న్యాయస్థానం కొట్టివేసింది. ప్రభుత్వ వాదనలకు న్యాయస్థానం ఏకీభవించింది. విద్యుత్ అవకతవకలపై జ్యుడిషియరీ కమిషన్ విచారణపై కేసీఆర్ సవాల్



మిగతా 2లో..

### ప్రభుత్వ సలహాదారుగా శ్రీనివాసరాజు నియామకం

హైదరాబాద్(జనంసాక్షి): తెలంగాణ ప్రభుత్వ సలహాదారుగా రిటైర్డ్ ఐఏఎస్ అధికారి కేవస్ శ్రీనివాసరాజు నియమితులయ్యారు. మౌలిక వసతులు, ప్రాజెక్టుల సలహాదారుగా ఆయన వ్యవహరించ నున్నారు. ఈ మేరకు సీఎస్ శాంతి కుమారి ఉత్తర్వులు జారీ చేశారు.తిరుమల తిరుపతి

మిగతా 10లో..

## రాహుల్ క్షమాపణ చెప్పాలి



- కేంద్ర హోంమంత్రి అమిత్‌షా డిమాండ్
- కొత్త చట్టాలతో బాధితులకు రక్షణ
- విపక్షాలది అనవసర రాద్ధాంతమని వ్యాఖ్య

దిల్లీ(జనంసాక్షి): కొత్త నేర, న్యాయ చట్టాలతో త్వరగా న్యాయం జరుగుతుందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా పునరుద్ఘాటించారు. ఆదివారం అర్ధరాత్రి నుంచి అవి అమల్లోకి వచ్చిన తరుణంలో ఆయన మీడియాతోమాట్లాడారు. వాటిపై విపక్ష నేతలు అనవసరంగా ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు.స్వాతంత్ర్యం వచ్చిన 77 సంవత్సరాల తర్వాత దేశానికి పూర్తిస్థాయి స్వదేశీ న్యాయవ్యవస్థ లభించిందని అమిత్ షా వెల్లడించారు. అందులోని నిబంధనలతో వివిధ వర్గాలకు చెందిన ప్రజలు లబ్ధి పొందనున్నారని చెప్పారు. ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా బ్రిటిష్‌కాలం నాటి పలు సెక్షన్ల స్థానంలో కొత్త వాటిని తీసుకువచ్చామని తెలిపారు. మహిళలపై హింసకు సంబంధించిన నేరాలపై మాట్లాడుతూ.. బాధితురాలి ఇంటివద్దే ఆమె వాంగ్మూలం రికార్డు చేసేందుకు కొత్త చట్టాలు అనుమతిస్తాయని, ఆన్‌లైన్‌లోనే ఎఫ్‌ఐఆర్ నమోదు చేసుకునే వీలు ఉందని

మిగతా 2లో..

### అమల్లోకి వచ్చిన కొత్త న్యాయచట్టాలు

ఢిల్లీలో తొలి కేసు నమోదు

న్యూఢిల్లీ(జనంసాక్షి): భారత న్యాయవ్యవస్థలో నూతన అధ్యాయం ప్రారంభమైంది. ఆదివారం అర్ధరాత్రి నుంచి భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్షా సంహిత

మిగతా 2లో..

## ఆ బాలుడికి చికిత్స అందించండి

క్యాన్సర్ బాధితుడు మహ్మద్ అదిల్ అహ్మద్‌కు తక్షణమే వైద్యసహాయం అందించాలి • సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు






హైదరాబాద్(జనంసాక్షి): వరంగల్ క్యాన్సర్ బాధిత బాలుడు మహ్మద్ అదిల్ అహ్మద్ చికిత్సకు అవసరమైన నిధులు సమకూర్చేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. వరంగల్ లో తనను కలవలేకపోయిన ఆ బాలుడి విషయమై స్పందించిన సీఎం రేవంత్, అహ్మద్‌కు వైద్య తక్షణ మే వైద్య సహాయం అందించాలని సీఎంవో అధికారులను ఆదేశించారు.సీఎం సూచనలతో బాలుడి కుటుంబసభ్యులతో సీఎంఓఎస్డీ వేముల శ్రీనివాస్ ఫోన్‌లో మాట్లాడారు. నెలరోజుల కిం దట అదిల్ అహ్మద్ చికిత్స కోసం బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రికి లక్ష రూపాయల మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వం

మిగతా 10లో..




## ఉత్తరాదిలో కుండపోత

ఏడు రాష్ట్రాల్లో రెడ్ అలర్ట్ జారీ

దిల్లీ(జనంసాక్షి):ఉత్తరభారతాన్ని వర్షాలు ముంచెత్తుతున్నాయి. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వానలకు లోతట్టు ప్రాంతాలు జలమయమవుతున్నాయి. రవాణా ఎక్కడికక్కడ స్తంభించి పోతోంది.ఇదే పరిస్థితి మరికొన్ని రోజుల పాటు కొనసాగే అవకాశాలున్నాయని భారత వాతావరణశాఖ తాజాగా వెల్లడించింది. వర్షపాతం అధికంగా నమోదయ్యే అవకాశమున్న ఏడు రాష్ట్రాల్లో రెడ్ అలర్ట్ జారీ చేసింది. అరుణాచల్‌ప్రదేశ్, త్రిపుర, పశ్చిమబెంగాల్, సిక్కిం, గుజరాత్, అస్సాం, మేఘాలయ రాష్ట్రాల్లో ఈ నెల 4 వరకు హెచ్చరికలు అమల్లో ఉంటాయని స్పష్టం చేసింది. మరోవైపు హిమాచల్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్, పంజాబ్, హరియాణా, ఉత్తర్‌ప్రదేశ్,

మిగతా 2లో..



నాగర్‌కర్నూల్‌లో

### కూలిన మట్టిమిద్దె

నలుగురు మృతి

నాగర్‌కర్నూల్ జిల్లా బ్యూరో (జనంసాక్షి): రెండు రోజులుగా కురుస్తున్న వానలకు నాగర్ కర్నూల్ మండలం వనపట్ల గ్రామంలో తెల్లవారు జామున 3 గంటల ప్రాంతంలో పాత మిద్దె కూలడంతో ఒకే కుటుంబంలో నలుగురు మృతి చెందారు. ఒక

మిగతా 2లో..




## పార్టీ మారిన ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించాలి

ఎంగిలిమెతుకుల కోసం ఎగిరిపోతున్నారు • బీఆర్‌ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో కెటిఆర్

జగిత్యాల(జనంసాక్షి): గాలికి కొట్టుకుపోయేది గడ్డిపోచలు మాత్రమే అని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కు బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చురకలంటించారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో నిర్వహించిన జిల్లా బీఆర్‌ఎస్ పార్టీ సమావేశంలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. పార్టీ ఆత్మీయ సమ్మేళనంలో కేటీఆర్ అందరినీ ఆప్యాయంగా పలకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జగిత్యాలకు పట్టిన శని పోయిందని ఈ నియోజకవర్గ ప్రజలు ఉత్సాహంగా ఉన్నట్లు అనిపిస్తోందని అన్నారు. కొన్ని సందర్భాల్లో కష్టాలు వచ్చినప్పుడు మనషుల విలువ తెలుస్తది. గాలికి గడ్డపారలు కొట్టుకుపోవు. గట్టి నాయకులు కొట్టుకుపోరు. గాలికి కొట్టుకుపోయేది గడ్డిపోచలు మాత్రమే. గడ్డపారల్లాంటి మీరు వెళ్లలేదు.. ఒక

మిగతా 2లో..

### తెరుచుకున్న బాబ్లీ గేట్లు

నిజామాబాద్(జనంసాక్షి):శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ ఎగువన మహారాష్ట్రలో నిర్మించిన బాబ్లీ ప్రాజెక్టు గేట్లను సోమవారం ఎత్తారు. జూలై 1 నుంచి అక్టోబర్ 28 వరకు గేట్లు

మిగతా 2లో..



## ఐపీఎస్‌ల బదిలీలు

మరో ఎనిమిది మందికి స్థానచలనం



హైదరాబాద్(జనంసాక్షి): తెలంగాణలో ఎనిమిది మంది ఐపిఎస్ అధికారులు బదిలీ చేస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి. రాష్ట్రంలో ఎనిమిది మంది ఐపీఎస్‌లను రాష్ట్ర ప్రభుత్వం బదిలీ చేసింది. వీరిని బదిలీ చేస్తూ సీఎస్ శాంతి కుమారి సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. హైదరాబాద్ సౌత్ ఈస్ట్ జోన్ డిసిపిగా సుభాశ్ నియమితులయ్యారు. కొత్తగూడెం ఓఎస్డీగా పరితోష్ పంకజ్‌ను, ములుగు ఓఎస్డీగా మహేశ్ బాబా సాహెబ్ ను, గవర్నర్ ఓఎస్డీగా సిరిశెట్టి సంకీర్త్ నియమితులయ్యారు. భద్రాచలం ఏఎస్పీగా అంకిత్ కుమార్‌ను భైంసా ఏఎస్పీగా

మిగతా 2లో..



## మరోసారి కవితకు చుక్కెదురు

బెయిల్ పిటిషన్ తిరస్కరించిన ఢిల్లీ హైకోర్టు

సుప్రీంకు వెళ్లే యోచనలో లాయర్లు


న్యూఢిల్లీ(జనంసాక్షి): ఢిల్లీ హైకోర్టులో బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీ కవితకు చుక్కెదురైంది. ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో జైలు శిక్ష అనుభవిస్తున్న బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత బెయిల్ ఆశలపై ఢిల్లీ హైకోర్టు నీళ్లు చల్లింది. ఆమె బెయిల్ పిటిషన్‌పై సోమవారం విచారణ జరిపిన ధర్మాసనం బెయిల్ ఇచ్చేందుకు నిరాకరించింది.

మిగతా 2లో..

నీట్ రీ–టెస్ట్

### ఫలితాలు విడుదల..

మారిన ర్యాంకుల జాబితా



2లో

## పేదల సొంతింటి కల నెరవేరుస్తాం

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంపై అధ్యయనానికి ఇతర రాష్ట్రాలకు బృందాలు

- బడ్జెట్‌లో నిధుల కేటాయింపు చేయిస్తాం
- ఔటర్, ఆర్‌ఆర్‌ఆర్ మధ్యన నిర్మాణంపై హౌజింగ్ శాఖ దృష్టి సారించాలి
- అధికారుల సమీక్షలో డిప్యూటి సీఎం భట్టి
- హాజరైన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



హైదరాబాద్(జనంసాక్షి):ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై ఇతర రాష్ట్రాలకు అధికారులను పంపించి అధ్యయనం చేయించి త్వరగా ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాలని డిప్యూటి సీఎం భట్టి విక్రమార్క హౌజింగ్ శాఖ అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో ఇండ్లు లేని పేదలకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఇండ్లు నిర్మించి ఇవ్వడానికి ఈ ఏడు ప్రతి నియోజకవర్గంలో 3500 ఇండ్ల చొప్పున బడ్జెట్‌లో నిధులు కేటాయించిందన్నారు. ప్రభుత్వం అమలు చేసే ఆరు గ్యారంటీల అమలులో భాగమే ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణమన్నారు. సోమవారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలోని ఉప ముఖ్యమంత్రి కార్యాలయంలో రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో కలిసి హౌజింగ్, రెవెన్యూ, ఐ అండ్ పిఆర్ శాఖల అధికారులతో బడ్జెట్ ప్రతిపాదనలపై సమీక్షించారు. ఇతర రాష్ట్రాల్లో పేదలకు అక్కడి ప్రభుత్వాలు నిర్మిస్తున్న ఇండ్ల నమూనాలు, లబ్ధిదారుల ఎంపిక విధానం గురించి ప్రత్యేకంగా అధ్యయనం చేయాలని సూచించారు. కాలుష్యం లేనటువంటి గ్రీన్ ఎనర్జీని ఈ ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నందున ఇందిరమ్మ ఇండ్లకు సోలార్ విద్యుత్ ఏర్పాటు తప్పనిసరి అని ప్రభుత్వం భావిస్తుం దన్నారు. ఇండ్ల నిర్మాణ సమయంలో కచ్చితంగా సోలార్ విద్యుత్ ఏర్పాటు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను సూచించారు. రాష్ట్ర రాజధాని హైదరబాద్ మహానగరం శరవేగంగా అభివృద్ధి చెందుతున్న నేపత్యంలో ఔటర్, రీజినల్ రింగ్ రోడ్డు చుట్టూ ఇండ్ల నిర్మాణంపై హౌజింగ్ శాఖ

మిగతా 2లో..

జనంసాక్షి
www.janamsakshi.org
మంగళవారం
02.07.2024

# త్వరలో మంత్రివర్గ విస్తరణ

ఎంఎల్సిల అంశం కూడా చర్చకు వచ్చిందని తెలుస్తోంది. గత మార్చిలో తెలంగాణ హైకోర్టు గవర్నర్ కోటా కింద నామినేట్ అయిన ఎం.కోదండరామ్, అమీర్ అలీ ఖాన్ నామినేషన్లను కొట్టేసింది. గవర్నర్ ఉత్తర్వును 2023 సెప్టెంబర్ 19న హైకోర్టు కొట్టేసింది. బిఆర్ఎస్ నాయకులు శ్రవణ్ దాసోజు, కె. సత్యనారాయణ నామినేషన్లను తిరస్కరించింది. ఆ తర్వాత గవర్నర్ తమిళిసై సౌందరరాజన్, గవర్నర్ కోటా కింద వారి నామినేషన్లను తిరస్కరించారు. గవర్నర్ ఉత్తర్వులను సవాలు చేస్తూ బిఆర్ఎస్ నాయకులు హైకోర్టులో రిట్ పిటీషన్లను దాఖలు చేశారు. గవర్నర్ ఎంఎల్ సిలను నియమించేలా వారు అప్పీలు చేసుకున్నారు. ఈ క్రమంలో సిఎం భేటీలో ఈ అంశాలు కూడా చర్చించి ఉంటారని భావిస్తున్నారు. ప్రధానంగా కేబినేట్ భేటీ, అసెంబ్లీ సమావేశలు, నామినేటెడ్ ఎమ్మెల్సీల అంశాలను చర్చించి ఉంటారని అనుకుంటున్నారు.

**పీయూష్‌గోయల్‌తో సీఎం రేవంత్ సమావేశం**

కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. హైదరాబాద్ కు వచ్చిన కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ ను సీఎం రేవంత్ తన నివాసానికి ఆహ్వానించారు. ఈక్రమంలో జూలై 1వ తేదీ సోమవారం జూబ్లీహిల్స్ లోని తన నివాసానికి వచ్చిన కేంద్ర మంత్రికి సీఎం రేవంత్ సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డితో కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ భేటీలో రాష్ట్ర ఐటీ శాఖమంత్రి శ్రీధర్ బాబు, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డిలు కూడా పాల్గొన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర అభివృద్ధికి సంబంధించి పలు అంశాలపై కేంద్ర మంత్రితో సీఎం రేవంత్ రెడ్డి చర్చించినట్లు తెలుస్తోంది.

# అమల్లోకి వచ్చిన కొత్త న్యాయచట్టాలు

(బీఎన్ఎస్ఎస్), భారతీయ సాక్ష్య అధినియమ్ అమల్లోకి వచ్చాయి. ఈ నేపథ్యంలో భారతీయ న్యాయ సంహిత కింద తొలి కేసు నమోదైంది. న్యూఢిల్లీ రైల్వే స్టేషన్ పరిధిలోని ఓ వీధి వ్యాపారిపై కొత్త క్రిమినల్ కోడ్‌లోని సెక్షన్ 285 కింద పోలీసులు ఈ ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. దేశ రాజధానిలో ఒక వీధి వ్యాపారి రోడ్డుపై వాటర్ బాటిళ్లు, గుట్కా, బీడీ, సిగరెట్లు అమ్మడాన్ని పెట్రోలింగ్ పోలీసులు గుర్తించారు. అతడి తాత్కాలిక దుకాణం ఎన్‌డీఆర్ఎస్ సమీపంలోని ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ కింద ఉంది. దానివల్ల రహదారిపై రాకపోకలకు అంతరాయం కలుగుతోంది. దాంతో దానిని వేరేచోటుకు తరలించమని అతడికి పోలీసులు పలుమార్లు చెప్పినా ప్రయోజనం లేకపోయింది. దానివల్ల ప్రజలకు ఎదురవుతున్న ఇబ్బందులను వీడియో తీసి, కేసు నమోదు చేసినట్లు పోలీసులు ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు. ఆ వీధి వ్యాపారిని బిహార్‌కు చెందిన వ్యక్తిగా గుర్తించారు. ఈ కొత్త చట్టాల ప్రకారం.. క్రిమినల్ కేసుల్లో విచారణ పూర్తయిన 45 రోజుల్లోగా కచ్చితంగా తీర్పు వెలువడాలి. తొలి విచారణ జరిగిన 60 రోజుల్లోపు అభియోగాలు నమోదు చేయాలి. మహిళలు, చిన్నారులపై జరిగే నేరాల కోసం కొత్త అధ్యాయాన్ని చేర్చారు. కొత్త చట్టాల ప్రకారం.. చిన్నారులపై సామూహిక అత్యాచారానికి పాల్పడితే మరణశిక్ష లేదా యావజ్జీవశిక్ష పడనుంది. పెళ్లి చేసుకుంటానని చెప్పి మోసం చేయడం, చిన్నారులపై సామూహిక అత్యాచారం, మూకదాడి తదితర నేరాలకు ఇంతకుముందు ఐపీసీలో ప్రత్యేకంగా సెక్షన్లు లేవు. దీంతో గందరగోళం ఏర్పడేది. భారతీయ న్యాయ సంహితలో ఆ లోటును పూడ్చారు.

# కేసీఆర్ పిటిషన్ కొట్టివేత

చేశారు. దీనిపై విచారించిన కోర్టు సోమవారం కేసీఆర్ పిటిషన్‌పై హైకోర్టు తీర్పును వెలువరించింది. విద్యుత్ కొనుగోలు అవకతవకలపై జ్యుడిషియరీ కమిషన్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. కమిషన్ విచారణను కేసీఆర్ సవాల్ చేశారు. ఇరువైపుల వాదనలూ విన్న న్యాయస్థానం ప్రభుత్వ వాదనలను సమర్థిస్తూ కేసీఆర్ పిటిషన్‌ను కొట్టేసింది. హైకోర్టులో తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ దాఖలు చేసిన పిటిషన్‌పై మూడు రోజుల ముందే వాదనలు ముగిశాయి. అయితే ఆ రోజున హైకోర్టు తీర్పును రిజర్వ్ చేసింది. జస్టిస్ ఎల్ నరసింహారెడ్డి జారీ చేసిన నోటీసులు రద్దు చేయాలని కేసీఆర్ పిటిషన్ దాఖలు చేశారు. అసలు కేసీఆర్ పిటిషన్‌కు విచారణ అర్హత ఉందా లేదా అనే దానిపై వాదనలు ముగియడంతో తీర్పును రిజర్వ్ చేసింది. ఈ ఏడాది మార్చి 14న జస్టిస్ ఎల్ నరసింహారెడ్డి నేతృత్వంలో యాదాద్రి, భద్రాద్రి థర్మల్ విద్యుత్తు కేంద్రాల నిర్మాణం, ఛత్తీస్‌గఢ్-తెలంగాణ మధ్య విద్యుత్తు కొనుగోలు ఒప్పందాల్లో అక్రమాలు జరిగాయన్న ఆరోపణలపై విచారణ సంఘాన్ని నియమించింది. కమిషన్ ఏర్పాటు నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ కేసీఆర్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిని ఇవాళ హైకోర్టు కొట్టివేసింది.

# నాగర్‌కర్నూల్‌లో కూలిన మట్టిమిద్దె

గదిలో ఐదుగురు నిద్రిస్తుండగా పైకప్పు ఒక్కసారిగా కుప్పకూలింది. ఈ సంఘటనలో పద్మ (26) పప్పీ(9), వసంత(6), విక్కీ(10నెలలు) పైకప్పు శిథిలాల కింద మృతి చెందారు. గొడుగు భాస్కర్ (27) గాయాలతో బయటపడ్డాడు. చికిత్స నిమిత్తం జిల్లా ఆస్పత్రికి తరలించారు. ఘటనపై మంత్రి జూపల్లి కృష్ణారావుగ్ర్భ్రాంతి వ్యక్తం చేశారు. ఇళ్లు కుప్పకూలి ఇంట్లో నిద్రిస్తున్న పద్మతోపాటు ఆమె ఇద్దరు కుమార్తెలు తేజస్విని, వసంత, కుమారుడు రిత్విక్ చనిపోవడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనపై అధికారులను పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆదివారం రాత్రి కుండపోత వర్షం పడటంతో.. ఇళ్లు కుప్పకూలిందని అధికారులు మంత్రికి వివరించారు. మృతుల కుటుంబానికి మంత్రి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆ కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. తీవ్రంగా గాయపడిన భాస్కర్ కు సరైన వైద్య చికిత్స అందించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కుటుంబ యజమాని భాస్కర్ ను జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సోమవారం పరామర్శించారు. భాస్కర్ ను ఘటన వివరాలను అడిగి తెలుసుకున్నారు. భాస్కర్ ఆరోగ్య వివరాలను వైద్యులను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...ప్రభుత్వ పరంగా మృతులకు 4 లక్షల నష్టపరిహారాన్ని అందించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. భాస్కర్ కు మెరుగైన సేవలు అందిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. అంతకుముందు కలెక్టర్ ఆస్పత్రిలోని అన్ని విభాగాలను పరిశీలించారు. ఆసుపత్రిలో మరమ్మతుల కావలసిన వివరాలను వైద్యులతో అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ వెంట ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రఘు ఇతర వైద్యులు, ఆర్డీవో, నాగర్ కర్నూల్ తాహసిల్దార్ తదితరులు ఉన్నారు. మృతుల కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటామని ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి తెలిపారు. సంఘటన విషయం తెలిసిన వెంటనే హైదరాబాద్ నుంచి హుటాహుటి జిల్లా ఆసుపత్రికి చేరుకుని కుటుంబాన్ని పరామర్శించారు. గొడుగు భాస్కర్ ఆరోగ్య పరిస్థితి తెలుసుకుని, మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. మృతుల అంత్యక్రియలకు ఎమ్మెల్యే 20వేల సహాయం అందజేశారు.

# రాహుల్ హిందువులను కించపర్చలేదు

నిలిచారు. తన సోదరుడు ఎప్పుడూ హిందువులను కించపరచడుని, రాహుల్ కేవలం బీజేపీ, ఆ పార్టీ నేతల గురించి మాత్రమే మాట్లాడారంటూ ప్రియాంక మద్దతుగా నిలిచారు. లోక్‌సభలో ప్రతిపక్ష నేతగా తన మొదటి ప్రసంగంలో కేంద్రంలోని ఎన్‌డిఎ సర్కార్ పై తీవ్రస్థాయిలో రాహుల్ గాంధీ ఫైరయ్యారు. అయితే రాహుల్ తన ప్రసంగంలో హిందువులని చెప్పుకునే బీజేపీ నేతలు హింసను ప్రేరేపిస్తుందని, హిందుత్వం పేరుతో దేశ ప్రజలను బీజేపీ భయపెడుతుందంటూ ఆయన చేసిన కామెంట్స్ దూమారం రేపాయి. అయితే రాహుల్ చేసిన కామెంట్స్ పై ప్రధాని మోదీ సీరియస్ అయ్యారు. హిందు సమాజాన్ని మొత్తం హింసావాదులతో పోల్చడం సీరియస్ మ్యాటర్ అని అన్నారు. దీనికి మోదీ, బీజేపీ, ఆర్ఎస్ఎస్ కలిస్తే మొత్తం హిందు సమాజం అవ్వదు అని రాహుల్ కౌంటర్ ఇచ్చారు. దీంతో లోక్ సభ రసాభసాగా మారింది.

# హింసా ద్వేషాలను రెచ్చగొట్టే మీరు హిందువెట్లైతరు?




తప్పవుతుందా..? అని రాహుల్ ప్రశ్నించారు. శివుడు శాంతికి ప్రతీక, హింసకు వ్యతిరేకమని.. బీజేపీ హిందువులకు వ్యతిరేకమని తీవ్ర వ్యాఖ్యలు చేశారు రాహుల్. భగవాన్ శివుడి నుంచి తాను ప్రేరణ పొందినట్టు తెలిపారు. దేశమంతా ఏకమై రాజ్యాంగ పరిరక్షణకు కృషి చేసిందని లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీపేర్కొన్నారు. భారత్ అనే భావన, రాజ్యాంగంతోపాటు భాజపా ఆలోచనలను ప్రతిఘటించిన లక్షలాదిమందిపై గత పదేళ్లలో క్రమపద్ధతిలో దాడి జరిగిందని ఆరోపించారు. తానూ బాధితుడినేనని.. తనపై 20కిపైగా కేసులు మోపారన్నారు. నాకు రెండేళ్ల జైలుశిక్ష పడింది. నా ఇల్లు తీసేసుకున్నారు. ఈడీ ఆధ్వర్యంలో 55 గంటల పాటు విచారణ ఎదుర్కొన్నా అని రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు చెప్పే తీర్మానంపై చర్చలో భాగంగా రాహుల్ ప్రసంగించారు. ప్రతిపక్షంలో ఉండటం గర్వంగా, సంతోషంగా ఉందని పేర్కొంటూ.. అధికారంలో కంటే ఇదే ఎక్కువ విలువైనదని, ఇందులో 'సత్యం' ఉందని తెలిపారు. అయితే కాంగ్రెస్ ఎంపీ మాట్లాడుతుండగా ప్రధాని సహా భాజపా ఎంపీలు పదే పదే అభ్యంతరం తెలపడం గమనార్హం. ఈ సందర్భంగా ఆర్ఎస్ఎస్, భాజపాపై విమర్శలు గుప్పించిన రాహుల్ గాంధీ.. సభలో కొన్ని ఫొటోలను చూపించారు. దీనిపై అధికార పక్షం నుంచి తీవ్ర అభ్యంతరం వ్యక్తమైంది. సభలో ఇలాంటి మతపరమైన ఫొటోల ప్రదర్శనకు నిబంధనలు అంగీకరించవని స్పీకర్ ఓం బిర్లా వారించారు. ఈ క్రమంలోనే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కలగజేసుకుని రాహుల్ వ్యాఖ్యలపై అభ్యంతరం తెలిపారు.

హిందువులను హింసావాదులుగా రాహుల్ పేర్కొనడం ఆమోదనీయం కాదని దుయ్యబట్టారు. అటు కేంద్ర మంత్రి అమిత్ షా సైతం విపక్ష నేత క్షమాపణలు చెప్పాలంటూ డిమాండ్ చేశారు. ఎమర్జెన్సీ, 1984 సిక్కు వ్యతిరేక అల్లర్లకు కారకులైన వారికి.. అహింస గురించి మాట్లాడే హక్కు లేదన్నారు. అయితే.. తాను భాజపాను ఉద్దేశించి వ్యాఖ్యలు చేశానని.. ఆ పార్టీ, ఆర్ఎస్ఎస్‌లే మొత్తం హిందూ సమాజం కాదని రాహుల్ తెలిపారు. అన్ని మతాలు ధైర్యం, నిర్భయత, అహింస సందేశాలను చాటి చెబుతున్నాయన్నారు. రాష్ట్రపతి ప్రసంగంలో నీట్, అగ్నివీర్‌ల ప్రస్తావన లేదు. ప్రొఫెషనల్ పరీక్ష అయిన 'నీట్'ను కమర్షియల్‌గా మార్చారు. గతంలో తీసుకొచ్చిన రైతు చట్టాల వల్ల 700 మంది అన్నదాతలు ప్రాణాలు కోల్పోయారు. వారికి సంతాపంగా సభలో మౌనం కూడా పాటించలేదు. భాజపా హయాంలో సంస్థలు నిర్వీర్యమయ్యాయి. దేవుడితో ప్రత్యక్షంగా మాట్లాడ తానని స్వయంగా ప్రధాని చెప్పారు. భాజపా ప్రభుత్వం.. జమ్మూకశ్మీర్‌ను రెండు ముక్కలు చేసింది. అల్లర్లతో మణిపుర్ అట్టుడికి పోయినా.. ఇప్పటివరకు ప్రధాని వెళ్లలేదు. అక్కడ నా కళ్లముందే పిల్లలపై బుల్లెట్ల వర్షం కురిసింది. నోట్ల రద్దు వల్ల యువత ఉపాధి కోల్పోయింది. జీఎస్టీ వల్ల వ్యాపారులు, ప్రజలు అనేక బాధలు పడ్డారు. వీటి వల్ల దేశప్రజలకు కలిగిన లాభం ఏంటని విపక్షనేత రాహుల్ ప్రశ్నించారు. హిందుత్వ పేరుతో దేశ ప్రజలను బీజేపీ భయపెడుతోందని మండిపడ్డారు. ప్రధాని మోదీ మణిపూర్ ఎందుకు వెళ్లలేదని ప్రశ్నించారు. మణిపూర్‌లో అంతర్యుద్ధం జరుగుతుందన్నారు. చిన్న, మధ్యతరహా పరిశ్రమలను గాలికొదిలేశారని పేర్కొన్నారు. బడా పారిశ్రామికవేత్తల కోసమే పనిచేస్తున్నారని ఫైర్ అయ్యారు. తాను దేవుడితో నేరుగా మాట్లాడతానని మోదీ చెప్పారు.. నోట్ల రద్దు చేయాలని దేవుడే మోదీకి చెప్పి ఉంటారంటూ రాహుల్ పేర్కొన్నారు. చిన్న, మధ్యతరహా పరిశ్రమలను సర్వనాశనం చేశారని.. ఉద్యోగాలు లేక యువత అల్లాడుతోందన్నారు. అగ్నివీర్ పథకంపై తీవ్ర విమర్శలు చేశారు. అగ్నివీర్ జవాన్లు యుద్ధంలో చనిపోతే అమర జవాన్ హోదా లభించదన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే అగ్నివీర్ పథకాన్ని రద్దు చేస్తామన్నారు. ఈ సారి గుజరాత్ లో ఇండియా కూటమి అధికారంలోకి వస్తుందని.. రాసిపెట్టుకోండంటూ రాహుల్ గాంధీ పేర్కొన్నారు. రైతులను పట్టించుకోలేదని.. 700 మంది చనిపోయారని తెలిపారు. అయోధ్యలో భూముల్ని లాక్కొని విమానాశ్రయం నిర్మించారంటూ ఆరోపించారు. అయోధ్య బీజేపీ సొత్తు కాదని,.. ఇదే అంశాన్ని ప్రజలు ఎన్నికల్లో ప్రూవ్ చేసారని అన్నారు.అయోధ్యలో ప్రజల్ని మందిరం దగ్గరకు కూడా రానివ్వలేదని మండిపడ్డారు. అయోధ్య ఓపెనింగ్ కి కార్పొరేట్ పెద్దలను మాత్రమే ఆహ్వానించారని అన్నారు.అక్కడ అంబానీ, అదానీలు మాత్రమే ఉన్నారని అన్నారు. రామజన్మ భూమి బీజేపీకి మాత్రమే సొంతం కాదని ప్రజలు తీర్పునిచ్చారని అన్నారు. మోదీ వారణాసిలో బతికి బయటపడ్డారని అన్నారు. హిందూ సమాజం అంటే బీజేపీ, ఆర్ఎస్సెస్ మాత్రమే కాదని అన్నారు. హిందూ సమాజం అంటే ఒక్క మోదీనే కాదని, సభలో ఉన్నవారు, బయట ఉన్నవారంతా హిందువులే అని అన్నారు.

**రాహుల్ ప్రసంగంపై ప్రధాని మోదీ అభ్యంతరం**

భాజపా ఆలోచనలను ప్రతిఘటించిన లక్షలాదిమందిపై గత పదేళ్లలో క్రమపద్ధతిలో దాడి జరిగిందని ఆరోపించారు.తానూ బాధితుడినేనని.. తనపై 20కిపైగా కేసులు మోపారన్నారు. "నాకు రెండేళ్ల జైలుశిక్ష పడింది. నా ఇల్లు తీసేసుకున్నారు. ఈడీ ఆధ్వర్యంలో 55 గంటల పాటు విచారణ ఎదుర్కొన్నా" అని రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు చెప్పే తీర్మానంపై చర్చలో భాగంగా రాహుల్ ప్రసంగించారు. ప్రతిపక్షంలో ఉండటం గర్వంగా, సంతోషంగా ఉందని పేర్కొంటూ.. అధికారంలో కంటే ఇదే ఎక్కువ విలువైనదని, ఇందులో 'సత్యం' ఉందని తెలిపారు. అయితే కాంగ్రెస్ ఎంపీ మాట్లాడుతుండగా ప్రధాని సహా భాజపా ఎంపీలు పదే పదే అభ్యంతరం తెలపడం గమనార్హం.ఈ సందర్భంగా ఆర్ఎస్ఎస్, భాజపాపై విమర్శలు గుప్పించిన రాహుల్ గాంధీ.. సభలో కొన్ని మతపరమైన ఫొటోలను చూపించారు. దీనిపై అధికార పక్షం నుంచి తీవ్ర అభ్యంతరం వ్యక్తమైంది. సభలో ఇలాంటి మతపరమైన ఫొటోల ప్రదర్శనకు నిబంధనలు అంగీకరించవని స్పీకర్ ఓం బిర్లా వారించారు. ఈ క్రమంలోనే మోదీ కలగజేసుకుని రాహుల్ వ్యాఖ్యలపై అభ్యంతరం తెలిపారు. హిందువులను హింసావాదులుగా రాహుల్ పేర్కొనడం ఆమోదనీయం కాదని దుయ్యబట్టారు.

# మరోసారి కవితకు చుక్కెదురు

కవిత దాఖలు చేసిన రెండు బెయిల్ పిటిషన్లనూ కోర్టు తిరస్కరించింది. లిక్కర్ స్కాం విచారణలో భాగంగా కవితను ఇప్పటికే ఈడీ, సీబీఐ అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. బెయిల్ కోసం హైకోర్టును ఆశ్రయించగా న్యాయమూర్తి జస్టిస్ స్వర్ణకాంత శర్మ విచారణ జరిపి తీర్పు వెలువరిం చారు. ఈడీ, సీబీఐ వాదనలను పరిగణనలోకి తీసుకొని కవితకు బెయిల్ ఇవ్వడానికి న్యాయమూర్తి నిరాకరించారు. ఈ కేసులో ఆమెను మార్చి 15న ఈడీ, ఏప్రిల్ 11న సీబీఐ అరెస్ట్ చేసింది. జ్యుడీషియల్ కస్టడీలో భాగంగా కవిత ప్రస్తుతం తీహార్ జైలులో ఉన్నారు. ఈడీ, సీబీఐ కేసులో అరెస్టై.. తీహార్ జైల్లో ఉన్న కవిత ఢిల్లీ హైకోర్టులో దాఖలు చేసిన రెండు బెయిల్ పిటిషన్లపై విచారణ జరిగింది. ఆమె దాఖలు చేసిన బెయిల్ పిటిషన్లను ఢిల్లీ హైకోర్టు తిరస్కరించింది. ఈ క్రమంలో కవిత సుప్రీంకోర్టులో బెయిల్ పిటిషన్ దాఖలు చేసే అవకాశం ఉంది. ఢిల్లీ మద్యం కుంభకోణంలో అరెస్టయి తీహార్ జైలులో ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత బెయిల్ పిటిషన్‌పై ఢిల్లీ హైకోర్టులో విచారణ జరిగింది. ఈడీ, సీబీఐ కేసుల్లో తనకు బెయిల్ నిరాకరిస్తూ ట్రయల్ కోర్టు ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ కవిత హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. కవిత దాఖలు చేసిన రెండు పిటిషన్లను ఢిల్లీ హైకోర్టు తిరస్కరించింది.ఢిల్లీ మద్యం కుంభకోణంలో అరెస్టయి తీహార్ జైలులో ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత బెయిల్ పిటిషన్‌పై ఢిల్లీ హైకోర్టులో విచారణ జరిగింది. ఈడీ, సీబీఐ కేసుల్లో తనకు బెయిల్ నిరాకరిస్తూ ట్రయల్ కోర్టు ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ కవిత హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. కవిత దాఖలు చేసిన రెండు పిటిషన్లను ఢిల్లీ హైకోర్టు తిరస్కరించింది. ఢిల్లీ లిక్కర్ పాలసీ, ఈడీ, సీబీఐ కేసుల్లో మే 6న కవిత బెయిల్ పిటిషన్లను ట్రయల్ కోర్టు తిరస్కరించిన సంగతి తెలిసిందే. మరోవైపు ఢిల్లీ లిక్కర్ పాలసీ ఈడీ, సీబీఐ కేసుల్లో కవిత పాత్రపై సాక్ష్యాలు ఉన్నాయని పేర్కొంటూ బెయిల్ నిరాకరించింది. మార్చి 16న లిక్కర్ పాలసీ ఈడీ కేసులో, ఏప్రిల్ 11న సీబీఐ కేసులో కవిత అరెస్టయిన సంగతి తెలిసిందే.కవిత ప్రస్తుతం జ్యుడీషియల్ కస్టడీలో తీహార్ జైలులో ఉన్నారు. పీఎంఎల్ఏ సెక్షన్-19 ప్రకారం.. కవిత అరెస్ట్ చట్ట విరుద్ధమని, ఆమె రూ.100 కోట్లు చెల్లించినట్లు ఎక్కడా ఆధారాలు లేవని ఆమె తరపు న్యాయవాది కోర్టులో గట్టిగా వాదించారు. ఈ మేరకు ఈ కేసులో కౌంటర్ దాఖలు చేయాలని ఈడీ, సీబీఐలకు కోర్టు నోటీసులు జారీ చేసింది. ఈడీ .. సీబీఐ వాదనలతో ఏకీభవించిన ఢిల్లీ హైకోర్టు కవిత బెయిల్ పిటిషన్లను తిరస్కరించింది.

# రాహుల్ క్షమాపణ చెప్పాలి

గుర్తుచేశారు. "మూకదాడులకు సంబంధించి ఇంతకాలం ప్రత్యేక నిబంధన ఏదీ లేదు. వీటిలో దానిని నిర్వచించాం. రాజద్రోహం అనే పదాన్ని తొలగించాం. అయితే దేశ సార్వభౌమత్వం, సమగ్రతలకు భంగం కలిగించే చర్యలు శిక్షార్హమైనవి" అని వెల్లడించారు.కొత్త చట్టాల కింద అర్ధరాత్రి 12.10 గంటలకు గ్వాలియర్‌లో తొలి కేసు నమోదైందని, అది ద్విచక్ర వాహన దొంగతనానికి సంబంధించినదని హోం మంత్రి తెలిపారు. దీనికి ముందు దిల్లీలో వీధి వ్యాపారిపై తొలి కేసు నమోదైందని జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. తాజాగా దానిపై మంత్రి స్పష్టత ఇచ్చారు."కొత్త న్యాయ చట్టాలపై విపక్ష నేతలు అనవసర ఆరోపణలు చేస్తున్నారు. వాటిపై లోక్‌సభలో 9.30 గంటలు, రాజ్యసభలో 6 గంటలు చర్చించాం. నాలుగు సంవత్సరాల చర్చ తర్వాతే వాటిని తీసుకువచ్చాం. కొత్త చట్టాలతో త్వరగా న్యాయం జరుగుతుంది. నేర విచారణ నిర్దిష్ట సమయంలో పూర్తవుతుంది. వాటిపై చర్చించేందుకు సిద్ధంగా ఉన్నాం. అలాగే తమ అభిప్రాయాలు చెప్పాలని ఎంపీలకు లేఖ కూడా రాశా" అని అమిత్ షా తెలిపారు. గతంలో పోలీసుల హక్కులకు రక్షణ ఉందని, ఇప్పుడు ఫిర్యాదు చేసిన, బాధిత వ్యక్తి హక్కులకు కూడా రక్షణ లభిస్తుందని చెప్పారు. బ్రిటిష్ పాలన నాటి చట్టాలు శిక్షకు ప్రాధాన్యమిస్తే, తాము న్యాయానికి పెద్దపీట వేశామని మరోసారి గుర్తు చేశారు.మన దేశంలో బ్రిటిష్ వలస పాలన నుంచి కొనసాగుతున్న భారతీయ శిక్షా స్మృతి(ఐపీసీ), నేర శిక్షాస్మృతి (సీఆర్‌పీసీ), భారత సాక్ష్యాధార చట్టం కనుమరుగు కానున్నాయి. వాటి స్థానంలో గతేడాది పార్లమెంటు ఆమోదించిన భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్), భారతీయ నాగరిక్ సురక్షా సంహిత (బీఎన్ఎస్ఎస్), భారతీయ సాక్ష్య అధినియమ్(బీఎస్ఏ) అమల్లోకి వచ్చాయి.

## తెరుచుకున్న బాబ్లీ గేట్లు

తెరిచి ఉంచాలన్న సుప్రీంకోర్టు ఉత్తర్వులమేరకు గేట్లను లేపారు. తెలంగాణ, మహారాష్ట్రతో పాటు సీడ బ్ల్యూసీ ప్రతినిధుల సమక్షంలో14 గేట్లను తెరిచారు. బాబ్లీలో ఉన్న 0.2 టీఎంసీల నీరు దిగువకు వస్తున్న దని ఎస్సారెస్పీ సూపరింటెండెంట్ శ్రీనివాస్‌గుప్తా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సారెస్పీ ఎస్ఈ శ్రీనివాస్ గుప్త, సీడబ్ల్యూసీ ఈఈ వెంకటేశ్వర్లు, నాందేడ్ ఈఈ చక్రపాణి, ఏఈఈ బస్వద్, ఏఈఈ వంశీ, సతీష్ ఉన్నారు.

## ఉత్తరాదిలో కుండపోత

రాజస్థాన్, బిహార్, తమిళనాడు, మహారాష్ట్ర, గోవా తదితర రాష్ట్రాల్లో ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసింది. జులై 5 వరకు ఇదే పరిస్థితి కొనసాగుతుందని పేర్కొంది.రాబోయే నాలుగైదు రోజుల్లో భారత్‌లోని వాయవ్య, తూర్పు, ఈశాన్య ప్రాంతాల్లో రుతుపవనాలు మరింత చురుగ్గా కదిలే అవకాశం ఉందని ఐఎండీ తెలిపింది. వాతావరణశాఖ వెల్లడించిన వివరాల ప్రకారం.. అరుణాచల్‌ప్రదేశ్‌లో జులై 1, 4, 5 తేదీల్లో అత్యధిక వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉంది.త్రిపుర, పశ్చిమబెంగాల్, సిక్కిం రాష్ట్రాల్లో జులై 1, 2 తేదీల్లో భారీ వర్షాలు కురవొచ్చుభారీ వర్షపాతం నమోదయ్యే సూచనలు కనిపిస్తున్నాయి.

# పేదల సొంతింటి కల నెరవేరుస్తాం

దృష్టి సారించాలన్నారు. మధ్య తరగతి ప్రజల సొంతింటి కలను సాకారం చేయాల్సిన బాధ్యత హౌజింగ్ శాఖపై ఉందని గుర్తు చేశారు. ఎస్ ఆర్ నగర్, బర్కత్‌పుర, కూకట్‌పల్లి, ఈసిఐఎల్ లాంటి ప్రాంతాల్లో హౌజింగ్ బోర్డు ఆధ్వర్యంలో ఎల్‌ఐజి, ఎంఐజి, హెచ్‌ఐజి పేరిట ఇండ్ల నిర్మాణాలు చేయడం వల్ల ఎంతో మంది మధ్య తరగతి ప్రజలకు లబ్ధి చేకూరిన విషయాన్ని ఈ సందర్భంగా అధికారులకు వివరించారు. అవుటర్ రింగ్ రోడ్డు, రీజినల్ రింగ్ రోడ్డు మధ్యన హౌజింగ్ బోర్డు ఇండ్ల ఏర్పాటుకు రెవెన్యూ శాఖ నుంచి భూమిని సేకరించుకోవాలని సూచించారు. ఇండ్ల నిర్మాణం చేయడానికి అనువైన ప్రాంతాలను గుర్తించి, అక్కడ ఇండ్లు నిర్మాణం చేయడానికి కావాల్సిన భూమి కొరకు హౌజింగ్ శాఖ నుంచి రెవెన్యూ శాఖకు ప్రతిపాదనలు పంపాలని సూచించారు. రాష్ట్రంలో చేపట్టబోయే ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం హౌజింగ్ శాఖ అధికారులు మూడు బృందాలుగా ఇతర రాష్ట్రాలకు వెళుతున్నట్టు అధికారులు డిప్యూటి సీఎంకు వెల్లడించారు. తమిళనాడు రాష్ట్రంలో చెన్నై, కర్ణాటకలో బెంగళూర్, మహారాష్ట్రలో ముంబాయి నగరాలకు హౌజింగ్ శాఖ అధికారులు వెళ్లి ఇండ్ల నిర్మాణం, లబ్ధిదారులు ఎంపిక, లబ్ధిదారులకు ఉండాల్సిన అర్హత తదితర విషయాలపై సమగ్రంగా అధ్యయనం చేసి వచ్చిన తరువాత ప్రభుత్వానికి నివేదిక ఇస్తామని డిప్యూటి సీఎంకు తెలిపారు. గత ప్రభుత్వంలో జరిగిన డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణాల గురించి ఆరా తీశారు. ఇప్పటి వరకు నిర్మాణమైన ఇండ్లు, ఇంక పూర్తి కావాల్సిన ఇండ్ల వివరాలను అడిగి తెలుసుకున్నారు. జీహెచ్ఎంసి పరిధిలో గత ప్రభుత్వం లక్ష ఇండ్ల నిర్మాణం లక్ష్యంగా పెట్టుకొని 69 వేల ఇండ్లను మాత్రమే పూర్తి చేసి 65 వేల ఇండ్లను లబ్ధిదారులకు పంపిణీ చేసిందని అధికారులు వివరించారు. మిగత ఇండ్ల నిర్మాణం ప్రక్రియ కొనసాగుతుందని చెప్పారు. ధరణి పెండింగ్ దరఖాస్తుల గురించి ఆరా తీశారు. డిజిటల్ భూ సర్వే చేయడానికి నిధులను ఇవ్వాలని అధికారులు డిప్యూటి సీఎంను కోరారు. సంపద సృష్టించి ఆ సంపదను ఈ రాష్ట్ర ప్రజలకు పంచడమే ఇందిరమ్మ రాజ్యంలో ఏర్పడిన ప్రజా ప్రభుత్వం లక్ష్యమని, ఈ లక్ష్యానికి అనుగుణంగా అధికారులు ప్రత్యామ్నాయ వనరులను సమీకరించడంలో ప్రత్యేకంగా దృష్టి సారించాలన్నారు. ఈ సమావేశంలో ఫైనాన్స్ స్పెషల్ చీఫ్ సెక్రటరి రామకృష్ణారావు, మిట్టల్, తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ మారిన ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించాలి

గడ్డిపోచ మాత్రమే కొట్టుకుపోయింది అని ఎమ్మెల్యే సంజయ్‌ను ఉద్దేశించి కేటీఆర్ వ్యాఖ్యానించారు. కవితక్కతో సహా వేలమంది కష్టపడితే ఆయన ఎమ్మెల్యే అయిండు. ఇప్పుడు ఆ ఎమ్మెల్యే దొంగల్లో కలిసిండు. రేవంత్ రెడ్డి విసిరే ఎంగిలి మెతుకులకు ఆశపడి పోయిండు. ఎమ్మెల్యే బుద్ధి ఇవాళ తెలిసి వచ్చింది. అభివృద్ధి కోసం పోయినా అని సంజయ్ అన్నాడు. జగిత్యాల జిల్లా రద్దు చేస్తా.. మెడికల్, నర్సింగ్ కాలేజీ రద్దు చేస్తా అని రేవంత్ రెడ్డి అన్నందుకు సంజయ్ కాంగ్రెస్‌లోకి వెళ్లిండా.. అని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా 4500 డబుల్ బెడ్రూం ఇండ్లు ఇచ్చినందుకు రద్దు చేయమని పోయావా..? ఏ అభివృద్ధి ఆశించి పోయిండు సంజయ్. ఆయన పోయింది ఒక్కదాని కోసం.. ఇయ్యంకుడి బిల్లులు రావాలి.. ఆయన క్రషర్ ఆగొద్దని పోయిండు. సొంత అభివృద్ధి కోసం పోయిండు.. జిగిత్యాల అభివృద్ధి కోసం పోలేదు అని కేటీఆర్ పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ సిగ్గు లేకుండా పార్టీ ఫిరాయింపులకు పాల్పడుతోందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు. ఈ ఆయారాం, గయారాం అనే విషబీజానికి శ్రీకారం చుట్టిందే ఇందిరాగాంధీ హాయాంలోని కాంగ్రెస్ పార్టీ అని గుర్తు చేశారు. 2004లో మనతో పొత్తు పెట్టుకొని మన 26 మంది ఎమ్మెల్యేలలో 10 మంది ఎమ్మెల్యేలను కలుపుకునే పని చేసిందని అన్నారు. అయినా సరే 2014లో ఇదే కాంగ్రెస్‌తో కొట్లాడి కేసీఆర్ ఆధ్వర్యంలో మనం తెలంగాణ తెచ్చుకున్నామని అన్నారు. 2014లో ఇప్పుడున్న సీఎం రేవంత్ రెడ్డి మన ప్రభుత్వాన్ని పడగొట్టే ప్రయత్నం చేసింది మీరంతా చూశారు. తెలంగాణను నడిపియ్యలేకపోతున్నారని చెప్పేందుకు, ప్రభుత్వం స్థిరంగా లేదని సర్కార్ ను పడగొట్టే ప్రయత్నం చేశారు. ఆ పరిస్థితుల్లో రాజ్యాంగ బద్దంగా మూడింట రెండు వంతుల మంది ఎమ్మెల్యేలు మన పార్టీలో చేరారు. రాజ్యాంగాన్ని తుంగలో తొక్కే విధంగా మనం వ్యవహరించలేదు. అప్పుడు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు బీఆర్ఎస్ లో చేరినప్పుడు ఇదే రేవంత్ రెడ్డి వాళ్లను రాళ్లతో కొట్టి చంపాలన్నాడు. ÷శివంత్ రెడ్డి ఇప్పుడు చెప్పాలె? ఎవరిని రాళ్లతో కొట్టాలే? ఎవరు పిచ్చి కుక్క? ఇప్పుడు రేవంత్ రెడ్డిని కొట్టాలా? ఇక్కడి ఎమ్మెల్యే సంజయ్ ను కొట్టాలా? రేవంత్ రెడ్డి నీకు దమ్ముంటే, నీవు మగాడివైతే నువ్వు తీసుకున్న ఆరుగురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించాలన్నారు. వాళ్లను మళ్లీ గెలిపించుకుంటే నువ్వు దమ్మునోడివి. ఒక్క రేవంత్ రెడ్డి మాత్రమే కాదు. రాహుల్ గాంధీ ఏమన్నాడో కూడా వినాలె. ఒక పార్టీలో గెలిచి ఇంకో పార్టీలో చేరితే ఆటోమేటిక్ గా సభ్యత్వం రద్దు అయ్యేలా చేస్తామని హైదరాబాద్ లోనే చెప్పిండు. పాంచ్ న్యాయ్ పేరుతో ఇదే అంశాన్ని రాహుల్ గాంధీ మేనిఫెస్టోలో కూడా పెట్టిండు. కానీ ఇప్పుడు రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి చేస్తుందేమిటీ ప్రజలు గుర్తించాలని అన్నారు. వాళ్ల పార్టీ నాయకుడు జీవన్ రెడ్డి కూడా ఇదే అంశంపై సొంత పార్టీ పై విమర్శలు చేశాడు. బీఆర్ఎస్ కార్యకర్తలు భయపడాల్సిన, ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. బీఆర్ఎస్ రెండు సార్లు అధికారంలోకి వచ్చింది. మూడోసారి మూడో వంతు సీట్లలో గెలిచింది. 14 సీట్లలో కొద్ది తేడాతో మాత్రమే ఓడిపోయింది. ఇక పార్లమెంట్ ఎన్నికల్లో ఏం జరిగిందో మీకు తెలుసు? మోదీ కావాలా? వద్దా? అన్నట్లుగా ప్రచారం చేశారు. దీంతో ఐతే ఎన్డీయే, ఇండియా కూటమి లో లేని పార్టీలకు ఇబ్బంది జరిగింది. ఒక్క బీఆర్ఎస్ కు మాత్రమే కాదు. ఏ కూటమిలో లేని సీపీఎం, వైఎస్ఆర్ సీపీ, బీజేడీ, అన్నాడీఎంకే, బీఎస్పీ, అకాలీదల్ లకు కూడా ఎదురుదెబ్బ తగిలిందన్నారు. 20 హామీలు ఇచ్చి రేవంత్ రెడ్డి గద్దెనెక్కిండు అని అన్నారు.

# నీట్ రీ-టెస్ట్ ఫలితాలు విడుదల..

**ఢిల్లీ(జనంసాక్షి):** వైద్య, విద్యా కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన నీట్ యూజీ 2024 పరీక్షలో అక్రమాలు చోటుచేసుకోవడం తీవ్ర దుమారం రేపుతోంది. ఈక్రమంలోనే గ్రేస్ మార్కులు పొందిన అభ్యర్థులకు సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు వాటిని రద్దు చేసి ఇటీవల మళ్లీ పరీక్ష నిర్వహించారు. వారి ఫలితాలను జాతీయ టెస్టింగ్ ఏజెన్సీ సోమవారం విడుదల చేసింది. దీంతోపాటు నీట్ యూజీ 2024 అభ్యర్థులందరి ర్యాంకులను సవరించినట్లు వెల్లడించింది. మొత్తం 1,563 మందికి మళ్లీ పరీక్ష నిర్వహించగా.. 813 మంది మాత్రమే హాజరయ్యారు. 750 మంది గైర్హాజరైనట్లు ఎన్‌టీఏ (ఔం) అధికారులు వెల్లడించారు. ఆ రీ-ఎగ్జామ్ ఫలితాలను తాజాగా విడుదల చేశారు. ఈ పరీక్ష ఫైనల్ ఆన్సర్ కీని నీట్ అధికారిక వెబ్‌సైట్‌లో ప్రచురించారు. ఈ ఫలితాల తర్వాత నీట్ యూజీ పరీక్ష రాసిన అందరి ర్యాంకులు మారినట్లు ఎన్‌టీఏ వెల్లడించింది. సవరించిన స్కోర్ కార్డులను వెబ్‌సైట్‌లో చూసుకోవచ్చు. త్వరలోనే నీట్ కౌన్సెలింగ్ జరగనుంది. నీట్-యూజీ 2024 పరీక్షా ఫలితాల్లో ఏకంగా 67 మందికి జాతీయస్థాయిలో మొదటి ర్యాంకు రావడంపై అనుమానాలు వ్యక్తమైన విషయం తెలిసిందే. దీంతో కొందరు అభ్యర్థులు, పలు సంస్థలు కోర్టును ఆశ్రయించడంతో ఈ వివాదం దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. పరీక్ష రోజున కొన్ని కేంద్రాల్లో సమయం కోల్పోయిన అభ్యర్థులకు గ్రేస్ మార్కులు కలపడం కూడా వివాదాస్పదమైంది. దీనిపై సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలవ్వగా.. గ్రేస్ మార్కులు కలిపిన అభ్యర్థులకు మళ్లీ పరీక్ష నిర్వహించాలని న్యాయస్థానం ఆదేశించింది.

తెలంగాణ ప్రభుత్వము
జిల్లా పంచాయతీ రాజ్ ఇంజినీర్ కార్యాలయము
పీఐయూ, సిద్ధిపేట
చిట్ టెండరు నోటీస్
చిట్ టెండరు నోటీసు నం.01-08/2024-25.తేది: 01.07.2024.సిద్దిపేట డీపీఆర్ఈ(పీఐయూ)లో 8సివిల్ పనులకు దిగువ సంతకందారు టెండర్లు ఆహ్వానిస్తున్నారు. మొత్తం ఈసీవీ రూ.69 లక్షలు.చివరితేది: 06.07.2024.టెండర్లు జారీ చేయు తేది:08.7.2024 సా॥ 5 గం॥ల వరకు.టెండర్లు స్వీకరించు తేది:09.07.2024 సా॥ 3గం॥ల వరకు. తెరచు తేది: 09 07.2024 సా॥ 4గం॥ల వరకు.
సం/- డిస్ట్రిక్ట్ పంచాయతీ రాజ్ ఇంజినీర్
DIPR No.206-DP/CL/ADVT/1/2024-25

# చూసేయ్ జాగా.. వేసేయ్ పాగా..!

- ప్రభుత్వ భూమికే ఎసరు
- ఏకంగా 50కోట్ల భూమిపై కబ్జాదారుల కన్ను
- అక్రమ డాక్యుమెంట్ సృష్టీకరణ
- యథేచ్ఛగా భూ ఆక్రమణలు
- కాపాడాలంటూ కలెక్టర్ వినతి
- మండిపడుతున్న బీరంగూడ గ్రామస్తులు




**సంగారెడ్డిప్రతినిధి, జులై 1(జనంసాక్షి) :** ప్రభుత్వ, అసైన్డ్ భూముల కబ్జాలు జిల్లాలో యథేచ్ఛగా కొనసాగుతున్నాయి. అధికారులు ప్రభుత్వ భూములుగా పేర్కొంటూ బోర్డులు ఏర్పాటు చేస్తున్నా పట్టించుకోవడం లేదు. కొన్ని చోట్ల బోర్డులను తొలగించి కబ్జాలకు పాల్పడుతున్నారు. బోర్డులు పాతి చేతులు దులుపుకుంటున్న అధికారులు అటు వైపు చూడకపోవడం, విషయం సద్దుమణగగానే తిరిగి భూముల్లో పాగా వేస్తున్నారు. ఈలోగా తమ పలుకుబడిని ఉపయోగిస్తూ అధికారులను మచ్చిక చేసుకుంటున్న కబ్జాదారులు భూముల్లో పాతుకుపోతున్నారు. సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గంలోని అమీన్ పూర్ మున్సిపల్ బీరంగూడ లో 993 సర్వే నెంబర్ ప్రభుత్వ భూమిలో అక్రమ దస్తావేజు లతో 842, 844 సర్వే నెంబర్ వేసుకొని తప్పుడు దస్తావేజు లతో 5వేల గజాలు సుమారు 50 కోట్లు విలువ చేసే ప్రభుత్వ భూమిని కబ్జా చేసేందుకు పన్నాగం పన్నారు.

**ఖాళీ కనిపిస్తే కబ్జా**

ప్రభుత్వ స్థలాలను తమ సొంత స్థలాలుగా భావిస్తూ పాగా వేస్తున్న ఆక్రమణదారులు, ప్రైవేట్ వ్యక్తుల భూములను కూడా వదలడం లేదు. ఖాళీ స్థలం కనిపిస్తే అధికారుల అండదండలతో నకిలీ డాక్యుమెంట్లు, రికార్డులు, పత్రాలను సృష్టించి అసలు యజమానినే బెదిరిస్తూ కబ్జా చేస్తున్నారు. సదరు స్థల యజమానులు లక్షల రూపాయల విలువ చేసే స్థలాలను వదులుకోలేక భూమి విలువలో సగం మొత్తం వరకైనా చెల్లించి కబ్జాదారుల నుంచి తమ భూమిని కాపాడుకుంటున్నారు. తాజాగా సంగారెడ్డి జిల్లాలో 50 కోట్లు విలువ చేసే ప్రభుత్వ భూమిని అక్రమ డాక్యూమెంట్ కబ్జాదారుల నుండి కాపాడాలని కలెక్టర్ కార్యాలయం ముందు బీరంగూడ గ్రామ ప్రజలు ధర్నాకు దిగారు.

**యధేచ్ఛగా భూఆక్రమణలు**

జిల్లావ్యాప్తంగా ఇటు వ్యవసాయ అటు నివాస , వాణిజ్య భూముల ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. దీంతో భూబకాసురులు ఖాళీ స్థలాలపై కన్నేస్తున్నారు. జిల్లా కేంద్రంలోని గ్రామాలతోపాటు శివారు ప్రాంతాల్లో ఖాళీగా ప్రభుత్వ, ప్రైవేట్ స్థలాలను ప్రణాళికాబద్ధంగా ఆక్రమిస్తున్నారు. ప్రభుత్వ భూమి కనిపిస్తే కబ్జా కావాల్సిందే. ప్రభుత్వ భూమిని కబ్జా చేసేందుకు కొంతమంది ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రభుత్వ స్థలాలు కబ్జాలకు గురికాకుండా ఎక్కడికక్కడ ఫెన్సింగ్‌లు ఏర్పాటు చేస్తున్నారు అధికారులు. వాటిని సైతం లెక్క చేయకుండా యధేచ్ఛగా కబ్జాలకు పాల్పడుతున్నారు. కొన్ని చోట్ల ఫెన్సింగ్‌లు తొలగించి రూంలు సైతం కట్టారు. ప్రభుత్వ మారగానే కబ్జా కోరులు చాచారు.

**ప్రభుత్వ భూములను కాపాడాలంటూ కలెక్టర్‌కు వినతి**

కబ్జాదారుల నుంచి ప్రభుత్వ భూములను కాపాడాలని బీరంగూడ గ్రామ ప్రజలు కలెక్టర్ ను వేడుకున్నారు. అమీన్ పూర్ మున్సిపల్ బీరంగూడ లో 993 సర్వే నెంబర్ ప్రభుత్వ భూమిలో అక్రమ దస్తావేజు లతో 842,844 సర్వే నెంబర్ వేసుకొని తప్పుడు దస్తావేజు లతో 5000 వేల గజాలు సుమారు 50 కోట్లు విలువ చేసే ప్రభుత్వ భూమిని కాపాడాలని కోరారు. ప్రభుత్వ భూములను కాపాడాలంటూ ధర్నా చేసి నిరసన వ్యక్తం చేసిన అనంతరం గ్రామ ప్రజలు అడెల్లి రవీందర్, కొకలా శ్రీనివాస్, నందరం రమేష్ గౌడ్, ఇంద్రేషం ప్రకాష్, ఏడ్ల మల్లేష్, మకాం మల్లేష్‌ల ఆధ్వర్యంలో కలెక్టర్ కు మెమోరాండం సమర్పించి సమస్యను వివరించారు.

**కోట్లు విలువైన ప్రభుత్వ భూమిపై కన్నేశారు : బిజెపి రాష్ట్ర నాయకులు అడెల్లి రవీందర్**

తప్పుడు డాక్యూమెంట్ల తో కోట్ల రూపాయలు విలువ జేసే ప్రభుత్వ భూములు కబ్జా చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. వారినికఠినంగా శిక్షించాలి. తక్షణమే అక్రమంగా నిర్మించి ప్రహరీ గోడను తొలగించాలి. 842, 844 సర్వే నెంబర్ తో ప్రభుత్వ భూముల్లో రిజిస్టర్ చేస్తున్నారు. వారిపై, సబ్ రిజిస్టర్ పై చర్యలు తీసుకోవాలి. ఈ కార్యక్రమంలో చిన్న వీరేశం, శంకర్, బంటు రమేష్, బంటు ప్రవీణ్, పెద్ద వీరేశం, బంటు, శివ, జ్ఞానేశ్వర్, నవీన్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## బొగ్గు గనుల వేలం పాటను రద్దు చేయాలి



- నేరుగా సింగరేణికి అప్పగించాలి
- జూలై 5న జరిగే నిరసన కార్యక్రమాలను జయప్రదం చేయండి
- రాష్ట్ర వామపక్ష పార్టీల సమావేశం

**హైదరాబాద్, జూలై 1 (జనంసాక్షి) :** బొగ్గు గనుల వేలంపాటను రద్దు చేయాలని వామపక్ష పార్టీలు డిమాండ్ చేశాయి. తెలంగాణ రాష్ట్ర వామపక్ష పార్టీల సమావేశం సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యాలయం ఎంబీ భవన్‌లో సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ రాష్ట్ర నాయకులు కామ్రేడ్ రమ అధ్యక్షతన సోమవారం జరిగింది. ఈ సమావేశం బొగ్గు గనుల వేలం పాటను రద్దు చేయాలని, బొగ్గు బ్లాకులు నేరుగా సింగరేణికి అప్పగించాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఈ సమావేశం డిమాండ్ చేసింది. ఇందుకోసం జూలై 5న అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయాల ముందు హైదరాబాదు (రెడ్‌హిల్స్)లోని సింగరేణి భవన్ వద్ద ధర్నాలు నిర్వహించాలని సమావేశం నిర్ణయించింది. పై కార్యక్రమాలను జయప్రదం చేయాలని ప్రజలకు సమావేశం విజ్ఞప్తి చేస్తున్నది. సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్ వీరయ్య, డీజీ నరసింహారావు, సీపీఐ నుండి ఇ.టి. నరసింహా, సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ నుండి రమ మరియు రామచందర్, సీపీఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ నుండి గోవర్ధన్, సీపీఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ నుండి ఎం శ్రీనివాస్, ఆకుల పాపయ్య, ఎంసీపీఐ నుండి వనం సుధాకర్, ఎస్‌యుసీఐ(యు) నుండి రవితేజ, ఆర్‌ఎస్‌పీ నుండి జానకి రాములు పాల్గొన్నారు.

## భూవివాదం కలకలం

- జనగామ కలెక్టరేట్‌లో ఆత్మహత్యకు యత్నం

**జనగామ, జూలై1 (జనంసాక్షి) :** జనగామ కలెక్టరేట్లో ఓ మహిళా ఆత్మహత్యాయత్నానికి పాల్పడటం స్థానికంగా కలకలం రేపింది. ఇటీవలే భూ వివాదం నేపథ్యంలో ఓ రైతు పురుగుల మందు తాగి కలెక్టరేట్ భవనం పైకెక్కి బలవన్మరణానికి ప్రయత్నించాడు. ఆ సంఘటన మరవక ముందే తాజాగా జనగామ జిల్లా నర్మెట మండలానికి చెందిన దేవరపల్లి జ్యోతి తన వ్యవసాయ భూ సమస్య విషయమై ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించడం అధికార వర్గాల్లో ఆందోళన కలిగించింది. భూ వివాదంలో జ్యోతి గత కొద్ది రోజులుగా అధికారుల చుట్టూ తిరిగినా, పట్టించుకోవడం లేదని మనస్థాపం చెంది సోమవారం కలెక్టరేట్‌లో ఒంటిపై పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించింది. గమనించిన పోలీసులు ఆమెను అడ్డుకున్నారు. అయితే అప్పటికే ఇంటివద్ద నిద్ర మాత్రలు మింగి ఇద్దరు పిల్లలతో కలిసి కలెక్టరేట్‌లో జరిగే ప్రజావాణికి జ్యోతి వచ్చినట్లు సమాచారం.

## బాధితులకు స్వాంతన అందించాలి



- వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

**వరంగల్ ఎంజీఎం జులై 1 (జనంసాక్షి):** లైంగిక దాడులకు గురైన బాధితులకు స్వాంతన అందించాల్సిన బాధ్యత భరోసా కేంద్రం పై ఉందని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. భరోసా కేంద్రం నాల్గవ వార్షికోత్సవ వేడుకల సందర్భంగా పోలీస్ కమిషనర్ రంగంపేట్ లోని భరోసా కేంద్రాన్ని సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ వారోత్సవ వేడుకలకు హాజరయి భరోసా కేంద్రం అధికారులు, సిబ్బందితో కల్సి కేక్ కట్ చేశారు. అనంతరం భరోసా కేంద్రం తీరును తెలుసుకోవడంతో పాటు భరోసా కేంద్రం పరిసరాలను పోలీస్ కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా బాధితులకు సిపి చేతుల మీదుగా ప్రభుత్వం మంజూరు చేసిన నష్ట పరిహారం చెక్కులు, కుట్టు మిషన్లుఅందజేశారు. అనంతరం షీ టీం పోలీస్ స్టేషన్ పోలీస్ కమిషనర్ సందర్శించి ఇక్కడ సిబ్బంది పనితీరు ను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమం భరోసా కేంద్రం ఇన్స్ స్పెక్టర్ సువర్ణ, షీ టీం ఇన్స్ స్పెక్టర్ సుజాత తో పాటు భరోసా, షీ టీం విభాగాలకు చెందిన ఎస్. ఐ లు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## వందేభారత్ మంచిర్యాలలో ఆపండి!



**మంచిర్యాల, జూలై 1 (జనంసాక్షి) :** త్వరలో నూతనంగా ప్రవేశ పెట్టే హైదరాబాద్ నాగపూర్ వందే భారత్ ట్రైన్ మంచిర్యాల రైల్వే స్టేషన్ లో హాల్ట్ ఇవాలని కోరుతూ ఈరోజు న్యూ ఢిల్లీ లో రైల్వే బోర్డ్ చైర్మన్ శ్రీమతి జయ వర్మ సిన్హా ని కలిసిన మాజీ ఎంపీ వెంకటేష్ నేత , బీజేపీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి , సీనియర్ నాయకులు మోటపలుకుల తిరుపతి, జిల్లా మహిళ మూర్ఛ అధ్యక్షురాలు శ్రీదేవి / అదే విధంగా కేరళ, ఏపీ ఎక్స్ప్రెస్ కు మంచిర్యాల రైల్వే స్టేషన్ లో హాల్ట్ ఇవ్వాలని, మంచిర్యాల నుండి తిరుపతికి కొత్త ట్రైన్ ప్రారంభించాలని చైర్మన్ ని కోరారు.

## సెల్ఫీ వీడియోతీసి జిమ్ కోచ్ ఆత్మహత్య

**హైదరాబాద్, జూలై1 (జనంసాక్షి) :** జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సెల్ఫీ వీడియో తీసుకుని.. జిమ్ కోచ్ ఆత్మహత్యకు పాల్పడ్డారు. బాలాజీ నగర్ పరిధిలో ఆనంద్ నగర్ కాలనీకి చెందిన జిమ్ కోచ్ రమేశ్(43) ఏమైందో ఏమో కానీ ఆత్మహత్యకు పాల్పడ్డాడు. 9 ఏళ్ల కిందట తన భార్య స్వాతికి విడాకులు ఇచ్చాడు. అప్పటి నుంచి రమేశ్ తన సోదరుడి కుటుంబం వద్దే ఉంటున్నాడు. కొంతకాలంగా తీవ్ర మనో వేదనతో కాలం గడుపుతున్నాడట. ఈ క్రమం లోనే ఇంట్లో ఎవరూ లేనప్పుడు బెడ్రూమ్‌లో చున్నీతో ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. చనిపోవడానికి ముందు సెల్ఫీ వీడియో కూడా తీసుకున్నాడు. జీవితంపై విరక్తితోనే తను సూసైడ్ చేసుకుం టున్నట్టు సెల్ఫీ వీడియోలో వెల్లడిం చాడు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో జవహర్ నగర్ పోలీసులు కేసు నమోదు చేశారు.

## చిన్నారుల దాహార్తి గోస !



అన్న... కొన్ని నీళ్ళు బాటిల్ లో పట్టుకోవచ్చా..ఎం కాదులే అమ్మ పట్టుకో..కానీ సగమే పట్టుకో..మీ అందరికీ కావాలి కదా అని ఆ చాయ్ హెూటల్ నడిపించే వ్యక్తి మాట తీరు అక్కడ ఉన్నవారందిని ఆలోచించేలా చేసింది.సుమారు 700 పైగా బాలికలు చదువుతున్న జంబి హనుమాన్ ప్రాంగణంలో గల జిల్లా పరిషత్ ( శిశు మందిర్) పాఠశాలలో తాగడానికి గుక్కెడు నీరు లేక అల్లాడుతున్నారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో ఎవరైనా బోరు నీరు తాగే పరిస్థితి లేదు.చిన్నారులు తమ దాహార్తిని తీర్చుకోవడానికి ఆ చుట్టుపక్కల ఉన్న చాయ్ హెూటల్ లో, టిఫిన్ సెంటర్లలో, చిన్న చిన్న షాపులలో తాగడానికి నీరు ఇమ్మని అడగడం చిన్నారుల దాహార్తి గోస వర్ణనాతీతంగా అనిపించింది. పాఠశాలలో కొన్ని అసంపూర్తిగా ఉన్న పనుల కారణంగా డ్రింకింగ్ వాటర్ మిషన్ అందుబాటులోకి రాకపోవడం ప్రధాన కారణమని తెలిసింది.పాఠశాలలో నిధుల కొరతతో ఇబ్బందులు తలెత్తాయా అని తెలియాల్సి ఉంది. స్వచ్ఛంద సంస్థలు,రోటరీ క్లబ్, లయన్స్ క్లబ్ లు మీరైనా వీటిపై స్పందించాల్సిందిగా స్థానికులు కోరుతున్నారు.

**– ఆర్మూర్,జూలై 1 (జనం సాక్షి)**

## 'అల్ఫోర్స్'లో అట్టహాసంగా డాక్టర్స్ డే, చార్టర్డ్ అకౌంటెంట్స్ డే ఉత్సవాలు



**కరీంనగర్ బ్యూరో, జులై 01 (జనం సాక్షి) :** సమాజంలో డాక్టర్లు , ఛార్టెడ్ అకౌంటెంట్ చాలా గొప్పగా వ్యవహరిస్తారని వారు చేసే కృషి సమాజ అభివృద్ధిపై ప్రభావం చూపుతుందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి. నరేందర్ రెడ్డి అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్లో స్ఫూర్తిదాయకంగా, అట్టహాసంగా నిర్వహించినటువంటి అల్ఫోర్స్ డాక్టర్స్ , ఛార్టెడ్ అకౌంటెంట్స్ దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... వైద్యులు, సి.ఎలు చాలా కీలకంగా వ్యవహరిస్తారని దేశాభివృద్ధికై అహర్నిశలు కృషి చేస్తారని తెలిపారు.1991 నుండి వైద్యుల దినోత్సవాన్ని ఐ.యం.ఎ వారు నిర్వహిస్తున్నారని సి.ఎ ల దినోత్సవాన్ని ఐ.సి.ఎ.ఐ వారు నిర్వహిస్తూ వారి సేవలను గుర్తిస్తూ జాతీయ స్థాయిలో సన్మానం చేస్తారని తెలిపారు. వారు చేసే సేవలు చాలా ఆదర్శనీయమైనవని ప్రత్యేకంగా కోవిడ్ -19 సమయంలో వారు పోషించిన పాత్ర చాలా చారిత్రాత్మకమైనదని, ప్రశంసనీయమైనదని వైద్యులు ఎటువంటి విరామం లేకుండా ప్రజల జీవితాలను కాపాడుతూ వారి జీవితాల్లో గొప్పగా ఉంటున్నారని తెలుపుతూ దేశ రాజధాని ఢిల్లీలో ప్రధానమంత్రి చేతుల మీదుగా అత్యుత్తమ వైద్యులకు ఘనసత్కారం ఉంటుందని తెలిపారు.

వారు చేస్తున్న కృషికి, దృడసంకల్పాన్ని సోమవారం రోజు పాఠశాలలో ఆత్మీయ సన్మాన వేడుకల్లో వివిధ విభాగాల వైద్యులకు నిర్వహించడం జరిగిందని వారి వలన ఎన్నో జీవితాలు కాపాడబడ్డాయని అందుకే వారిని ఫ్రంటైన్ వారియర్స్ గా పిలువబడ్డారని తెలిపారు. అదే విధంగా సి.ఎ.ల పాత్ర చాలా విశిష్టమైనదని వారి వలన దేశపురోభివృద్ధిచెందుతున్నదని తెలుపుతూ వారు తెలుపబడిన నియమాల వలన పలు ఆర్థిక సంస్కరణలు చోటు చేసుకుంటున్నాయని ఏమైనప్పటికి సమాజంలో వారు చాలా కీలకంగా వ్యవహరిస్తూ అభురపరుస్తున్నారని తెలిపారు. డాక్టర్లు, సి.ఎ ల గొప్పదనాన్ని వర్ణిస్తు విద్యార్థులు ప్రదర్శించిన నృత్య ప్రదర్శనలు, నాటికలు ఆలోచింపచేసాయన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, వివిధ విభాగాల వైదులు, సి.ఎ.లు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## జెడ్పీ నిధుల్లేకుండా ఐదేండ్లు గడిచే..

- స్థానిక సంస్థలకు నిధులిచ్చి బలోపేతం చేస్తాం
- రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు
- జిల్లా పరిషత్ సర్వ సభ సభ్యుల వీడ్కోలు





**నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో,జులై1(జనంసాక్షి):** ప్రజాస్వామ్యంలో గ్రామపంచాయతీ , మండల, జిల్లా పరిషత్ వ్యవస్థలను పటిష్టం చేసేలా నిధులు ఇచ్చి బలోపేతం చేస్తేనే వాటికి సార్థకత ఉంటుందని రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. నాగర్ కర్నూల్ పట్టణ కేంద్రంలోని డీ.కే.ఆర్ ఫంక్షన్ హాల్లో సోమవారం నిర్వహించిన జిల్లా పరిషత్ సర్వ సభ సభ్యుల వీడ్కోలు సమావేశానికి మంత్రి జూపల్లి కృష్ణారావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గడిచిన ఐదు సంవత్సరాలలో జిల్లా పరిషత్తు నిధులు లేకుండానే కొనసాగిందని, పేద ప్రజలకు సేవ చేయాలన్న తపనతో సభ్యులు ఉన్న నిధులు, అధికారాలు లేకుండానే ఈ ఐదు సంవత్సరాల కాలం ముగిసిపోయిందని మంత్రి అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజలతో ఎన్నుకున్న వ్యవస్థలు కీలకంగా పని చేయాలంటే అందుకు తగ్గట్లేదు అధికారాలు ,నిధులు ఉండాలని , ప్రజా ప్రభుత్వంలో ఇవి ఉండేలా చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు. కేరళ రాష్ట్రంలో గ్రామపంచాయతీ వ్యవస్థ ఎంతో పటిష్టంగా కొనసాగుతుందని, గ్రామంలో పేదలకు ఎవరికైనా ఇల్లు లేకుంటే గ్రామపంచాయతీ ద్వారా ఇల్లు నిర్మించి నెలసరి ఈ యం.ఐ.లను గ్రామపంచాయతీ చెల్లిస్తుందని తెలిపారు. ఈ ప్రభుత్వం ప్రజా పాలన అందించే విధంగా ప్రజలకు సేవలు అందిస్తుందని తెలిపారు. ఈ ప్రభుత్వంలో పారదర్శకత, అవినీతి రహితంగా అందించేందుకు ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని మంత్రి చెప్పారు. ప్రజాస్వామ్యంలో గ్రామపంచాయతీ , మండల, జిల్లా పరిషత్ వ్యవస్థలను పటిష్టం చేసేలా నిధులు ఇచ్చి బలోపేతం చేస్తేనే వాటికి సార్థకత ఉంటుంది. రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు. ప్రజా ప్రభుత్వంలో ప్రజల మధ్య ఉంటూ ప్రజలకు సేవ చేస్తూ సంక్షేమ పథకాలు ప్రజలకు అందేలా చూడాలని తద్వారా తిరిగి ప్రజలకు సేవ చేసే భాగ్యం లభిస్తుందని మంత్రి ఆకాంక్షించారు.

అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో ఎంపీటీసీలు, జడ్పిటిసి లకు అత్యంత గౌరవ మర్యాదలు , ప్రజా ప్రతినిధులకు నిధులు ఇచ్చే విధంగా చూస్తామని, నల్లమల్లను టూరిజం హబ్బుగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికల రూపొందిస్తున్నామని తెలిపారు. ఇందులో ప్రజా ప్రతినిధుల భాగస్వామ్యం ఉండేలా చూస్తామని చెప్పారు.

నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండే ప్రజాప్రతినిధులైన ఎంపీటీసీలు జడ్పిటిసి లకు సముచిత స్థానం, గౌరవ మర్యాదలు ఉండేలా కృషి చేస్తామని తెలిపారు. కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ ప్రజాప్రతినిధులకు గౌరవ మర్యాదలు నిధులు కేటాయించేలా అసెంబ్లీలో చర్చిస్తామని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. జడ్పీ చైర్ పర్సన్ శాంతకుమారి మాట్లాడుతూ చిన్న వయసులోనే జెడ్పీ చైర్పర్సన్ గా సేవ చేసే భాగ్యాన్ని ఇచ్చిన ఊరుకొండ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. పాలన సజావుగా అందించేందుకు సహకరించిన జడ్పిటిసి లకు ధన్యవాదాలు తెలియజేశారు . జడ్పీ వైస్ చైర్మన్ బాలాజీ సింగ్ మాట్లాడుతూ గత ప్రభుత్వం గ్రామ వ్యవస్థల్ని నిర్వీర్యం చేసిందని ప్రజా ప్రభుత్వంలో అలాంటి తప్పు జరగకుండా చూడాలని తెలియజేశారు. ఈ సందర్భంగా జెడ్పిటిసి సభ్యులు తమ పదవీకాలంలోనే నూతన జడ్పీ ఆఫీస్ కి శంకుస్థాపన చేయాలని, జడ్పిటిసి లకు ఎంపీటీసీలకు ప్రత్యేక ఛాంబర్స్ ఏర్పాటు చేయాలని మంత్రిని ,శాసనసభ్యులను కోరారు. అనంతరం జడ్పిటిసి సభ్యులకు ఎంపీపీ సభ్యులకు మంత్రిగారు శాలువాతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్ పర్సన్ శాంతకుమారి జడ్పీ వైస్ చైర్ పర్సన్ బాలాజీ సింగ్, అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ, నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, జడ్పీ సీఈవో గోపాల్ నాయక్, జిల్లాలోని వివిధ మండలాల జడ్పిటిసిలు ఎంపీపీలు ఎంపీటీసీలు ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# వ్యవసాయం లాభసాటయ్యేదెప్పుడు..?



ప్రజల ఆహార అవసరాలు తీరడానికి వ్యవసాయం తప్పనిసరి. మనదేశం ప్రపంచంలోనే రెండవ అతిపెద్ద వ్యవసాయ యోగ్యమైన భూమిని కలిగి ఉంది. దేశ ఆర్థికవ్యవస్థలో వ్యవసాయం కీలక పాత్ర పోషిస్తుంది. ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా జనాభాలో యాభై శాతానికి పైగా జీవనోపాధిని కలిగిస్తుంది. యాభై యెనిమిది శాతానికి పైగా గ్రామీణ కుటుంబాలకు వ్యవసాయమే ఆధారం. దేశ జి.డి.పిలో వ్యవసాయ వాటా సుమారు పద్దెనిమిది శాతం. దేశం శ్రామిక శక్తిలో యాభై యెనిమిది శాతం ఈ రంగంలోనే ఉన్నారు. ఆహార పరిశ్రమలకు కావలసిన ముడి పదార్థాలు వ్యవసాయం నుండే లభిస్తున్నాయి. అధిక జనాభాతో అభివృద్ధి చెందుతున్న మన దేశంలో ప్రజల ఆహార భద్రతను నిర్ధారించడంలోను, పరిశ్రమలు సేవా రంగాల వృద్ధికి వ్యవసాయం ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. కాని ఇప్పుడు దేశంలో వ్యవసాయం పర్యావరణ, ఆర్థిక, సంస్థాగత, సాంకేతికతపరంగా సవాళ్ళను ఎదుర్కొంటుంది.

**సవాళ్లకు కొదువలేదు:** వాతావరణ మార్పులు అస్థిర ఋతుపవనాలకు కారణమవుతున్నాయి. వర్షపాతంలో హెచ్చు తగ్గులు కరువులు లేదా వరదలకు దారితీస్తున్నాయి. ఫలితంగా ఆహార ధాన్యాల ఉత్పత్తి ఏటా అస్థిరత్వానికి గురవుతోంది. యాంత్రీకరణకు, ఆధునిక వ్యవసాయ పద్ధతులు అవలింబించడానికి ఆటంకం కలుగుతుంది. ఇది పంటల ఉత్పాదకతను తగ్గిస్తుంది. భూమి పరిమాణం చాలా తక్కువగా ఉన్నప్పుడు సాగు ఆర్థికంగా ఉండదు. భూ వనరులపై అధిక జనాభా ఒత్తిడి కారణంగా వర్షాధార ప్రాంతాలు, ముఖ్యంగా పొడి భూములు తక్కువ దిగుబడిని ఎదుర్కొంటున్నాయి. వరి, గోధుమలు, పత్తి, నూనె గింజలతో సహా భారతీయ పంటల దిగుబడులు అంతర్జాతీయ ప్రమాణాలతో పోలిస్తే తక్కువగా ఉన్నాయి. హరిత విప్లవం, అస్తవ్యస్త నీటిపారుదల వ్యవసాయ పద్ధతులు భూమి క్షీణతకు దారితీశాయి. మానవ కార్యకలాపాల వల్ల వర్షాధార ప్రాంతాలు కూడా నేల కోతను క్షీణతను ఎదుర్కొంటుంది. ఒకే పంటను పదే పదే సాగుచేయడం వల్ల నేల పోషకాలును కోల్పోయి నిస్సారంగా మారింది. చాలా ప్రాంతాలలో సాగునీరు కోసం భూగర్భజలాలను అధికంగా వాడడం వల్ల తాజా భూగర్భజల స్థాయిలు క్షీణించాయి. ఎరువులు, పురుగుమందులు, విత్తనాల ధరతో పాటుగా లేబర్ ఛార్జీలు కూడా పెరుగుతున్నాయి. పంట పెట్టుబడికి రైతులు అధిక వడ్డీకి రుణాలు వాడుతున్నారు. పంట నష్టపోవడం, పంటలకు గిట్టుబాటుధర లేకపోవడం, అధిక ఖర్చులు వలన సగానికి పైగా వ్యవసాయ కుటుంబాలు అప్పుల పాలవుతున్నారు. చాలా మంది అనధికారిక వనరుల నుండి రుణాలు పొందుతున్నారు. వాణిజ్యపంటలు సాగుచేసే రైతులు ఎక్కువగా నష్టపోతున్నారు. కరువు, పంట నష్టాలు వలన అప్పుల ఊబిలో కూరుకుపోయి ఒక్కోసారి రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. నాణ్యమైన ఎరువులు ఉపయోగించపోవడం వలన నిస్సారమైన నేల పంట ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. దీనివల్ల దిగుబడి తగ్గి వ్యవసాయ ఉత్పాదకత తగ్గుతుంది. అసమర్థమైన వ్యవసాయ మార్కెటింగ్ వ్యవస్థలు ధరల అస్థిరతకు దారితీస్తాయి. సరైన నిల్వ, రవాణా సౌకర్యాలు లేకపోవడం వలన రైతులు వెంటనే తక్కువ ధరకే ఉత్పత్తులను విక్రయిస్తున్నారు. ఇది పంట అనంతర నష్టాలను మరింత పెంచు తుంది. నేరుగా మార్కెటింగ్ విధానం లేకపోవడం వలన వచ్చే ఆదాయంలో కొంత భాగం మధ్యవర్తుల పాలవుతున్నది. ప్రస్తుతం ఉన్న పంటల విధానం కొన్ని ప్రధాన పంటల వైపు మాత్రమే మొగ్గుచూపే విధంగా ఉన్నాయి. పంటలలో వైవిధ్యం లేకపోవడం వల్ల వ్యవసాయ రంగం తెగుళ్లు, వ్యాధులు, మార్కెట్ ఒడిదుడుకుల బారినపడుతుంది. సాగులో ఆధునిక సాంకేతికలు అమలు పరచడం లేదు.

**పరిష్కారాలు:** భారతీయ వ్యవసాయం యొక్క సవాళ్లను పరిష్కరించడానికి బహుముఖ విధానం అవసరం. వ్యవసాయ పనితీరును మెరుగు పరచడం, ఆహార భద్రత, ఆర్థిక స్థిరత్వం, గ్రామీణాభివృద్ధికి భరోసా ఇవ్వడానికి ఈ సవాళ్లను పరిష్కరించడం అత్యవసరం. ఇటు రైతు అటు ప్రభుత్వాలు వ్యవసాయానికి రెండు చక్రాల్లాంటి వారు.

**రైతులు చేయవలసినవి:** నేల క్షీణతను అరికట్టడానికి తగు చర్యలు తీసుకోవాలి. పర్యావరణ అనుకూల పద్ధతులు పాటించాలి. డ్రిప్, స్ప్రింక్లర్ సిస్టంలతో సహా, సమర్థవంతమైన నీటి నిర్వహణ పద్ధతులు అవలంబించాలి. మారుతున్న వాతావరణ విధానాలకు అనుగుణంగా విభిన్న పంటరకాలు, పద్ధతులను అనుసరించాలి. రసాయన ఎరువుల స్థానే సేంద్రీయ ఎరువులు వాడాలి. వ్యవసాయ యంత్రాలను వాడాలి.

**ప్రభుత్వాలు చేయవలసినవి :** సమర్థవంతమైన నీటిపారుదల పద్ధతులు, వర్షపునీటి సంరక్షణను అమలు చేయాలి. తీవ్రమైన వాతావరణ సంఘటనల కోసం ముందస్తు హెచ్చరిక వ్యవస్థలను అందుబాటులోకి తేవాలి. ఆహారోత్పత్తిని పెంచేందుకు ఎప్పటికప్పుడు నిర్ణయించే ఆహార ధాన్యాల ధరలకు తగిన ప్రోత్సాహాన్ని అందించడం ద్వారా వారు సహేతుకమైన ఆదాయాన్ని పొందేలా చూడాలి. పారదర్శక సరసమైన ధరల విధానాలను ఏర్పాటు చేయాలి. మెరుగైన ధరల ఆవిష్కరణ కోసం సమర్థవంతమైన మార్కెట్ మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయాలి. రైతులు ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా నేరుగా విక్రయించే ఏర్పాట్లు చేయాలి. రైతులకు ఆర్థిక సహాయం మరింత చేయాలి. రైతులు అధునాతన వ్యవసాయ సాంకేతికతలు అంది పుచ్చుకోడానికి డిజిటల్ వ్యవసాయ పద్ధతులపై శిక్షణ అందించాలి. భారతీయ వ్యవసాయం ఎదుర్కొంటున్న సవాళ్లను పరిష్కరించడానికి, సుస్థిరతను ప్రోత్సహించడానికి, ఉత్పాదకతను పెంచడానికి, దేశవ్యాప్తంగా రైతుల జీవనోపాధిని మెరుగు పరచడానికి ప్రభుత్వాలు కృషి చేయాలి.



**డీజే మోహన్‌రావు**
అధ్యాపకులు, శ్రీకాకుళం
8247045230

# కూలిపోయే మాటలు ఎందుకు?

*తెలంగాణ లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి ప్రభుత్వం మీద ప్రత్యర్థుల బురద జల్లే పని మాత్రం ఆగడం లేదు!ప్రజల వ్యతిరేకతను తీవ్రంగా ఎదుర్కొని, మూడో సారి ఓటమి పాలు అయిన బిఆర్ఎస్ మాత్రం ఎప్పుడు సీఎం రేవంత్ రెడ్డి నేత్రుత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కూలుతుందో, అంటూ ఎదురు చూసే పరిస్థితి ఉన్నది. పైగా మాజీ సీఎం కేసీఆర్ ఇందుకు సంబంధించి వ్యాఖ్యలు కూడ చేస్తున్నారు. ప్రజల తీర్పు బిఆర్ఎస్ ను ఐదు సంవత్సరాలు విపక్షం లో కూర్చొని ప్రజల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చేసే విధంగా ఒత్తిడి తీసుకుని రమ్మని చెబితే, ఆ పనిని గాలికి వదిలేసి ప్రభుత్వం ఇగ కూలి పోద్ది, అగ కూలుతది అంటూ ప్రిడిక్ట్ చేసుడు ఎంతవరకు కరెక్ట్?*





**ఎండి.మునీర్**
సీనియర్ జర్నలిస్ట్,
విశ్లేషకులు
9951865223

## గౌరవం లభించిందా?

బిఆర్ఎస్ హయాంలో అసలు విపక్షాలకు ఎన్నడైనా, కనీస గౌరవం ఇచ్చారా? ఎన్ని అవమానాలు, వెక్కిరింతలు, మీ బలమెంత? అంటూ మాట్లాడడం తెలంగాణ చూసింది. మునుగోడు ఉప ఎన్నికల్లో వామ పక్షాల ను వాడుకుని,ఆ తర్వాత వారిని వదిలేసిన తీరు, కాంగ్రెస్, టీడీపీ ఎమ్మెల్యే లను బిఆర్ఎస్ లో చేర్చుకున్న తీరు,తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ కి ప్రతిపక్ష హోదా లేకుండా చేసిన వైనం,ఆ అవమానం ను ఎలా మర్చిపొగలం! తెలంగాణ ఉద్యమకారుల పట్ల నిర్లక్ష్యం, తెలంగాణ ఉద్యమ వ్యతిరేకులకు పదవులు అంటగట్టిన తీరు, అసలు జనాన్ని కలువక పోవడం,అధికార అహం తారాస్థాయికి చేరి, ఎవరిని, చివరికి,పార్టీ ఎమ్మెల్యే లను, ఎంపిలను,మెజారిటీ మంత్రులను కేరే చేసుడు లేదు. సీఎం ను కలవడం ఎమ్మెల్యే లకే గగనం అనే పరిస్థితి వచ్చేసిన రోజులు మర్చిపోతే ఎట్లా? ఇవన్నీ కలిసి మోపెడు అయి, నెత్తిన ఎక్కించుకున్న ఓటర్ లే నేలకేసి కొట్టారు. ఇప్పుడు ఆ పర్యావసానాలే, బిఆర్ఎస్ ఎమ్మెల్యే లు ఒకరి వెనుకల మరొకరు, పార్టీ వీడి కాంగ్రెస్ లో చేరే పరిస్థితి వచ్చింది, అంటే అతిషయోక్తి కాదు. అప్పుడు, ఇప్పుడు సేమ్ టూ సేమ్ గా జంప్ జిలానిల వ్యవహారం ఉన్నది. అంత కాంగ్రెస్ లో గందరగోళం ఉన్నది. దూకుడు శృతి మించుతున్నది.

## మంత్రి పదవుల కోసం ఆరాటం!

మిగిలిన ఆరు మంత్రి పదవులకు లొటపెట పెదవులకు నక్క ఆశపడ్డట్టు ఎమ్మెల్యే లు కొందరు, ఢిల్లీ లెవల్ లో తిష్ట వేసి పైరవీలు చేసుకుంటున్నారు. ఆగం ఆగం అవుతున్నారు. ఈ విషయం లోనూ ఏదో ఒకటి వెంటనే చేసేసి ఇష్యూ ను ఖతం చేయకుండా నాన బెట్టుడు ఎందుకో తెలియదు. పీపుల్ కు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన గ్యారంటీ ల అమలు మీద కేంద్రికరణ కనిపిస్తలేదు. అమలు చేస్తున్నవి, లబ్ధి దారులకు చేరుతున్నాయా? లేదా? చూసేవాళ్ళు లేరు! ఏమైనా నామినేటెడ్ పదవులు, మంత్రి పదవులు అంటూ ఇదే యావ, రాష్ట్రమంతా ఇదే పరిస్థితి, కొందరు ఢిల్లీలో, మరికొందరు హైదరాబాద్ లో, ప్రజల దగ్గరకు రండి, కలువండి, ప్రజా దర్బార్ లు మండల, నియోజకవర్గం ల స్థాయిలో పెట్టండి, చేసిన పనులు చెప్పుకోండి, చేసేవి చెప్పండి! ప్రజల సమస్యలు ఓపికగా వినండి! వరిష్కరించండి! అధికార యంత్రాంగం ను మీ చుట్టూ తిప్పుకోవడం మాని, వారి పనిని వారు నీతిగా, న్యాయంగా చేసుకునే విధంగా వాతావరణం కల్పించండి! రాజకీయ జోక్యం ను తగ్గించండి!

## పాలిటిక్స్ ఫర్ ది పీపుల్!

గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం లోని పరిస్థితి వల్ల ఆ పార్టీ కి ఎలాంటి గతి పట్టిందో చూసారు. మళ్ళీ అలాంటి పరిస్థితి వద్దు!గతాన్ని గుణపాఠం గా తీసుకోండి! పాలిటిక్స్ ఫర్ ది పీపుల్( ప్రజల కోసమే రాజకీయాలు )నాట్ ఫర్ పర్సనల్ అని కూడ రాజకీయాల్లోకి వచ్చిన వారు ఉన్నారు. అలాంటి వారిని ముందు పెట్టండి! పదవులు ఉంటేనే ప్రజాసేవ అంటే, అనుకుంటే ఎట్లా? సోకాల్డ్ ప్రోటోకాల్స్ తప్ప అందులో ఏముంటుంది?సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎప్పుడు కూలుతుందా? అని ఎదురు చూసే వారికి చెంప పెట్టు కావాలి, అధికారం కోసం నానా గడ్డి కరిచే వారికి షాక్ కావాలి! జంప్ జిలానిలకు బుద్ధి రావాలి, అయిసా కుచ్ కరో సీఎం రేవంత్ జీ!ప్రజల ఆశలు, ఆకాంక్షల ను నెరవేర్చండి!ఉద్యోగాలు, రైతుల రుణ మాఫీ, విద్యుత్, సింగరేణి కి బొగ్గు బ్లాకుల మీద కేంద్రికరించండి!ప్రభుత్వాలు కూల్చే కలలు కనే వారికన్నా, కాపాడే వారు కాంగ్రెస్ వద్ద నిజాయితీగా నిలబడి ఉన్నారు. వారిని కాపాడుకొండి! ఎవరు ఎన్ని స్కెచ్ లు వేసుకున్నా, అవి వమ్ము అయిపోతాయి!

## రాజీ లేని పోరు

ఆశ అడియాస కాలేదు
నిరాశగా నిప్పులు చెరగలేదు
ఇది నైపుణ్యం సామర్థ్యంతో గెలుపు
అనుభవం అంకితభావంతో గెలుపు
సమిష్టి సమరసంతో గెలుపు
ఆర్భాటాలు కనబడలేదు ఆట తప్ప
ఉద్ఘాటనలు వినబడలేదు వేట తప్ప
అభిమానుల్ని ఊగించి ఆనందడోలికల్లో ఊరేగించి
చెమటోడ్చిన చిత్రం
చండ ప్రచండంగా నిప్పులు చెరిగే బాంబుల్నెదురుకొని
ఆధునిక సమరవ్యూహంలో స్వప్నం సాకారమైన దృశ్యం
కదం తొక్కాల్సిన ఆసన్నసమయంలో నిర్భయ ప్రదర్శనం
ఒడుదొడుకుల్లోంచి ఒడ్డుకు చేర్చాలన్న సంయమన సంకల్పం
జాతి పులకించి పులకరించి కేరింతల గిలిగింతల
ప్రపంచ యవనిక పై ప్రతిబింబం
ఒక్క ఆసక్తి అభిరుచేనా
వీరోచితం క్రీడాభినివేశం వున్నప్పుడేగా
వైఫల్యం ఎదురుపడక
చీకట్లు చుట్టుముట్టక
అనూహ్యనుమానవమాన పరాజయ ఖడ్గం పైబడక
ఆశయం ఉన్నతమైనప్పుడు ప్రయత్నమూ ఉప్పెన కావాలి
ఆశయం విజయ శిఖరాధిరోహణ మైనప్పుడు క్రమశిక్షణలో
కఠోర కార్యదక్షత చూపాలి
రాజీలేని పోరు రాణించిన రోజు
రాటుదేలిన తీరు రవళించిన రోజు

**కోటం చంద్రశేఖర్**
9492043348

## కోపంగా ఉండకు ఒంటరిగా మిగులకు

మన కోపమే
మనకు శత్రువు
మన శాంతమే
మనకు రక్ష
కోపం ఒంటరిగానే
వస్తుంది కానీ
తనతో పాటు
అంతవరకు
కష్టపడి
సంపాదించిన
మంచితనం
సామాజికజి
సంబంధాలు
పేరు ప్రతిష్టలు
బంధువులు
స్నేహితులు
అందరినీ
తీసుకుపోయి
మనల్ని ఒంటరిని
చేస్తుంది.
అందుకే కోపం
రాకుండా
చూసుకోవాలిజి
పనిలో
సంతోషాన్ని
వెతుక్కోవాలి,
సంతృప్తిలో
సౌభాగ్యం
చూసుకోవాలి
కోపం వధులుకో
కలిమిడి తనం
పెంచుకో
కలిమి లేమిలో
కలహాలు వద్దు
కలిసి వుండడమే
జీవన శైలి కావాలి
కోపరహితజి
సమాజ స్థాపనకు
యోగా ధ్యానం
మనోనియంత్రణ
సాధనం కావాలి
శాంతి పథమే
మన మార్గమైతే
సంక్షోభ రహిత
సమాజం
ఆవిర్భవిస్తుంది



**నేదునూరి కనకయ్య**
చైర్మెన్ తెలంగాణ
ఎకనామిక్ ఫోరం
గ్రామం 'కల్లేపల్లి
'మండలం బెజ్జంకి' జిల్లా
సిద్దిపేట
9440245771

# 5న కోల్‌బెల్ట్ బంద్ ఎందుకు?



కేంద్రంలో బిజెపి ప్రభుత్వం 'బొగ్గు గనుల జాతీయాకరణ చట్టం 1973'ను 2018 జనవరి 18 న రద్దు చేసింది.సాక్షాత్తు ప్రధానమంత్రి నరేంద్రమోదీ 2020 జూన్ 18 న ""కమ్మర్షియల్ మైనింగ్ ""ప్రాతిపదికన బొగ్గు గనులను వేలం పాటలో కేటాయించే ప్రక్రియను ప్రారంభించాడు.ఇప్పటివరకు తొమ్మిది సార్లు జరిగిన వేలం పాటలో 107 బొగ్గు బ్లాక్ లను అమ్మివేశారు.2024 జులై 21 న పదవ విడత వేలం పాటను బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి హైదరాబాద్ లో ప్రారంభించాడు.ఇప్పటికే తెలంగాణకు గుండెకాయ లాంటి సింగరేణి బొగ్గు గనులైన సత్తుపల్లి ౹3, కోయగూడెం బొగ్గు బ్లాక్ లను ప్రైవేటు వాళ్లకు వేలం పాటలో అమ్మివేశారు. అందుగురించే తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం తరపున ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వేలం పాటను ప్రారంభించిన జి.కిషన్ రెడ్డి, బొగ్గు గనుల శాఖ మంత్రిని కలిసి ఏడు పేజీల మెమోరాండంను ఇచ్చాడు.అఖిలపక్షంతో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి తో కలిసి ఢిల్లీకి పోయి సింగరేణిని కాపాడాలని ప్రధానమంత్రిని కోరుతామని చెప్పాడు."బొగ్గు గనుల నిబంధన ప్రత్యేక చట్టం 2015" సెక్షన్ 17(ఆ) ప్రకారంగా రిజర్వేషన్ ప్రక్రియ ద్వారా బొగ్గు గనులను సింగరేణి కంపెనీకి కేటాయించాలని కోరారు.భారాస పదేండ్ల పాలనలో సింగరేణి ఆర్థిక విధ్వంసానికి గురై దివాళా తీసే స్థితికి చేరిందని బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి ఆవేదనను వ్యక్తం చేశారు. రాష్ట్ర ఆవిర్భావానికి ముందు సింగరేణి 3,500 కోట్ల రూపాయల డిపాజిట్లు కలిగి ఉన్నదని, కాని నేడు 30 వేల కోట్ల రూపాయల అప్పులపాలు కావడానికి కెసిఆర్ దే బాధ్యత అని విమర్శించారు.గనులు మరియు ఖనిజాల అభివృద్ధి చట్టం 2015,సెక్షన్ 10౹బి,11 ప్రకారం బొగ్గు గనులను వేలం వేసే అధికారం కేంద్ర ప్రభుత్వానికి ఉన్నదని గుర్తుచేశారు.

## 'బొగ్గు గనుల తవ్వకాలను ప్రభుత్వం చేపట్టడానికి గల నేపథ్యం ఏమిటి?

పశ్చిమ బెంగాల్ దామోదర నది పరివాహకంలోని రాణిగంజ్ లో ఇస్టిండియా కంపెనీ అధ్వర్యంలో 1774 లో బొగ్గు తవ్వకాలు ప్రారంభమైనవి. దేశ స్వాతంత్ర్యం అనంతరం పరిశ్రమల విస్తరణతో పాటుగా బొగ్గు/ ఇంధన వినియోగం పెరిగింది. ప్రైవేటు బొగ్గు గనుల యాజమానుల దగ్గర తగిన మూలధన పెట్టుబడులు లేనందున బొగ్గు గనుల విస్తరణతో పాటుగా ఉత్పత్తి కుంటుపడింది.బొగ్గు గనులలో రక్షణ ఏర్పాట్లు కొరవడి జరిగిన ప్రమాదాలతో కార్మికులు భయాందోళనలకు గురయ్యారు. బొగ్గు ఉత్పత్తి క్రమములో పర్యావరణ పరిరక్షణకు తీసుకునే చర్యలు పూర్తిగా సన్నగిల్లినవి. దానితో ప్రభుత్వ పరంగా బొగ్గు ఉత్పత్తిని కొనసాగించవలసిన ఆవశ్యకత ఏర్పడింది. అందుకు మొదటగా అక్టోబర్ 1956 లో 'నేషనల్ కోల్ డెవలప్ మెంట్ కార్పోరేషన్' ఏర్పాటు చేయడం జరిగింది. అటుపిమ్మట' బొగ్గు గనుల జాతీయకరణ చట్టం 1973'ను రూపొందించి మే 1 నుండి అమలులోకి తీసుకువచ్చి బొగ్గు గనుల విస్తరణకు కృషి చేయడం జరిగింది.కేంద్ర ప్రభుత్వ సంస్థగా 1975 నవంబర్ 1న 'కోల్ ఇండియా లిమిటెడ్ (సీఐఎల్)ను స్థాపించడం జరిగింది. ఇప్పుడు కోల్ ఇండియా లిమిటెడ్ 'మహారత్న కంపెనీ'గా వెలుగొందుతు పారిశ్రామిక అభివృద్ధికి తోడ్పడుతుంది. గడచిన 2023 ౹ 2024 ఆర్థిక సంవత్సరంలో 773.64 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తిని సాధించింది.

తెలంగాణలో బొగ్గు ఉత్పత్తికై 1886లో "హైదారాబాద్ స్టేట్ దక్కన్ కంపెనీ లిమిటెడ్' ఏర్పాటు అయింది.1889 నుండి బొగ్గు ఉత్పత్తి ప్రారంభమైంది. హైదరాబాద్ కంపెనీల చట్టం కింద 1920 డిసెంబర్ 23న 'సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్'గా స్థాపించడం జరిగింది.రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణకు అనుగుణంగా 1956 లో 'ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం స్వాధీనం చేసుకున్నది.1974 జూన్ 10 న కేంద్ర ప్రభుత్వం సింగరేణిలో భాగస్వామ్యం అయింది. 5వ,పంచ వర్ష ప్రణాళిక కాలంలో 1977 డిసెంబర్ 13 నుండి కేంద్ర ప్రభుత్వం 49 శాతంగా ,రాష్ట్ర ప్రభుత్వం 51 శాతం భాగస్వామ్యంగా సింగరేణిలో బొగ్గు ఉత్పత్తి కొనసాగుతున్నది.

తెలంగాణ రాష్ట్రం అవిర్భావమైన 2014 ౹ 2015 ఆర్థిక సంవత్సరం నుండి 2022 ౹ 2023 ఆర్థిక సంవత్సరం వరకు అధికారిక లెక్కల ప్రకారంగా రాయల్టీ ఇతరత్రా పన్నుల పేర కేంద్ర ప్రభుత్వానికి రూ.25,949.17 కోట్లు, రాష్ట్ర ప్రభుత్వానికి రూ.23,138.44 కోట్లు సింగరేణి చెల్లించింది. ఇంకా ""కార్పోరేట్ సోషల్ రెస్పాన్స్ బిలిటీ"" (సీఎస్ ఆర్), """డిస్ట్రిక్ట్ మినరల్ ఫండ్ ట్రస్ట్""(డిఎంఎఫ టి) పేర కోల్ బెల్ట్ పరిసర ప్రాంతాల అభివృద్ధికి,ఇతర ప్రాంతాల అభివృద్ధికి 80::20 నిష్పత్తిలో 2018 ౹ 2019 ఆర్థిక సంవత్సరం నుండి 2022 ౹ 2023 ఆర్థిక సంవత్సరం వరకు రూ.2,940.72 కోట్లు ఖర్చు చేసింది.2023 ఏప్రిల్ 19 న వెల్లడించిన లెక్కల ప్రకారంగా బ్యాంక్ లలో,లైఫ్ ఇన్సూరెన్స్ కార్పోరేషన్(ఎల్.ఐ.సి)లో బాండ్లు,టర్మ్ డిపాజిట్ ల రూపంలో సింగరేణికి రూ.11,665 కోట్లు డిపాజిట్లు కలిగి సంవత్సరానికి రూ.2,750 కోట్ల వడ్డీని పొందుచున్నది.బొగ్గు వినియోగదారుల నుండి రూ.2,15,500 కోట్ల రూపాయలను వసూళ్ల రూపకంగా పొందుచున్నది.1200 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం కలిగిన ""సింగరేణి థర్మల్ ఫవర్ ప్రాజెక్ట్"" (ఎస్టీపిపి)నిర్మాణంకై తీసుకున్న అప్పు రూ.15,300 కోట్లలో రూ.2,500 కోట్లు చెల్లించింది.300 మెగావాట్ల సోలార్ విద్యుత్ ప్లాంట్స్ నిర్మాణంకై తీసుకున్న రూ.1,472 కోట్ల రుణాన్ని చెల్లించింది. ఇంకా సింగరేణి కి రూ.22,800 కోట్ల అప్పు ఉంది.అటల్ బిహారీ వాజపేయి ప్రధానమంత్రిగా ప్రభుత్వ పరిశ్రమలను వాటాల పేర విక్రయం చేసే ప్రక్రియను వేగిరం చేశాడు. అందుకు 1999 డిసెంబర్ 10 న దేశంలోనే మొదటి సారిగా ""పెట్టుబడుల ఉపసంహరణ "",మంత్రిగా అరుణ్ శౌరీకి బాధ్యతలను అప్పజెప్పాడు.దాదాపుగా అప్పటి నుండి """ ప్రభుత్వ పరిశ్రమల అభివృద్ధికి,విస్తరణకు ప్రభుత్వం ఇచ్చే వార్షిక బడ్జెట్ ను ఉపసంహరించుకుంది.అందులో సింగరేణి కూడా స్వంత వనరుల సమీకరణతో,స్వయం కృషితో గత పద్నాలుగు ఏండ్లుగా ముందుకుపోతుంది.గడచిన 2023 ౹ 2024 ఆర్థిక సంవత్సరంలో 70.02 మిలియన్ టన్నుల బొగ్గును ఉత్పత్తి చేసి దక్షిణాది రాష్ట్రాల కరంటు వెలుగులకు, పారిశ్రామిక అభివృద్ధికి తోడ్పతుంది.అలాగే కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు సక్రమంగా అన్నీ రకాల పన్నులను సకాలంలో చెల్లిస్తుంది.కోల్ బెల్ట్ జిల్లాల,ఇతర జిల్లాల అభివృద్ధి కార్యక్రమాలకు కూడా డబ్బులను ఇస్తుంది.

బొగ్గు గనుల భూగర్భ పరిశోధనలకు, మౌలిక సౌకర్యాల కల్పనకు వందల కోట్ల రూపాయలను వెచ్చించి బొగ్గు తవ్వకాలకు సిద్ధం చేసుకున్న సింగరేణి బొగ్గు గనులను వేలం పాటలో అమ్మడం వలన సింగరేణి భవిష్యత్తు ప్రశ్నార్థకం అయింది. యావత్తూ కార్మిక వర్గం ఆందోళనలకు గురైచున్నారు.ప్రజలు, ప్రజా సంఘాలు బొగ్గు గనుల వేలం పాటను వ్యతిరేకించుచున్నవి.భారత కమ్యూనిస్టు పార్టీ(సీపీఐ),సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్/ఏఐటీయూసీ సింగరేణి బొగ్గు గనుల వేలం పాటను నిరసిస్తూ 2024 జులై 5 న కోల్ బెల్ట్ బంద్ కు పిలుపునిచ్చారు. ఇంకా 15 రోజుల పాటు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శనలు, నిరాహారదీక్షలు,జిల్లా కలెక్టరేట్ లను ముట్టడి చేస్తామని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనం నేని సాంబశివరావు తెలిపారు. సింగరేణి కార్మిక సంఘాల జెఎసి జులై 3 న రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించబోతుంది.భారాస వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు గోదావరిఖనిలో జులై 9న నిరసన దీక్ష చేస్తున్నానని ప్రకటించారు. భారత కమ్యూనిస్టు మావోయిస్టు పార్టీ సింగరేణి బొగ్గు గనుల వేలానికి వ్యతిరేకంగా పోరాటాలు చేయాలని,అసెంబ్లీలో కూడా తీర్మాణ%శీ% చేసి కేంద్ర ప్రభుత్వానికి నివేదించాలని సూచించారు.

భారత్ జోడో యాత్రలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ పరిశ్రమల పరిరక్షణకు పాటుపడుతుందని రాహుల్ గాంధీ భరోసా ఇచ్చాడు.సింగరేణిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వాటా 51 శాతం ఉన్నది.కాబట్టి ఉపాధి అవకాశాలకు ,సామాజిక అభివృద్ధికి కొంగు బంగారమైన సింగరేణి బొగ్గు గనులను వేలం పాట నుండి మినహాయించడానికి కృషి చేయాలి.రాజకీయ పరంగా కూడా అసిఫాబాద్, బెల్లంపల్లి, మంచిర్యాల,చెన్నూరు, రామగుండం, మంథని, భూపాలపల్లి, పినపాక, కొత్తగూడెం, ఇల్లందు, సత్తుపల్లి శాసనసభ నియోజకవర్గాలలో, అదిలాబాద్, పెద్దపల్లి,వరంగల్, ఖమ్మం లోకసభ నియోజకవర్గాలలో సింగరేణి ప్రభావం ఎక్కువగా ఉంటుంది.ఎమ్మెల్యేలు, ఎంపీలు కూడా చట్ట సభల్లో సింగరేణి పరిరక్షణకు కృషి చేయాలని ప్రజలు కోరుకుంటున్నారు.



**మేరుగు రాజయ్య**
9441440791

## వద్దా? వృద్ధా?

జోడు గుఱ్ఱాలపై స్వారీ
వద్దంటారు మనవాళ్ళు!
ఏడు గుఱ్ఱాలపై స్వారీ
చేస్తున్నాడు సూర్యుడు!!
వద్దనేది ఏది?
వృద్ధి కొరకు అది!!

జగ్గయ్య.జి, 9849525802

**రచనలకు ఆహ్వానం**
సామాజిక, ఆర్థిక, రాజకీయ విశ్లేషణలపై రచనలకు, సాహిత్యం, కవిత్వం, పుస్తక సమీక్షలు రాసే కవులకు జనంసాక్షి ఆహ్వానం పలుకుతోంది. మీ రచనలను hyd-janamsakshi@gmail.com కు పంపగలరు. మీ రచనలు క్లుప్తంగా, సూటిగా పేజీమేకర్ ఫైల్‌లోగానీ, యూనికోడ్ ఫార్మేట్‌లోగానీ పంపించగలరు.

# పరిశ్రమలకు సకాలంలో అనుమతులు అందించాలి

## జిల్లా కలెక్టర్ బి. విజయేందిర బోయి



**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**

జిల్లాలో పరిశ్రమల స్థాపనకు అవసరమైన అనుమతులను ప్రభుత్వ నిబంధనల ప్రకారం నిర్దేశిత సమయంలో సకాలంలో అందజెయాలని జిల్లా కలెక్టర్ బి. విజయేందిర బోయి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్ పారిశ్రామికాభివృద్ధి, పరిశ్రమలకు అందించే ప్రోత్సాహక అంశాలపై జిల్లా పరిశ్రమల ప్రోత్సాహక కమిటీ సమావేశంలో సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో టి.జి.ఐ పాస్ ద్వారా జిల్లాలో ఏర్పాటు చేయనున్న పరిశ్రమలకు కావల్సిన అనుమతులు, పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి సత్వరమే అనుమతులు ఇవ్వాలని ఆదేశించారు. జిల్లాలో కాలుష్య నియంత్రణ మండలి ద్వారా 4 పరిశ్రమలకు, విద్యుత్ శాఖ ద్వారా 1, టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ 1, బాయిలర్స్ శాఖ1, పరిశ్రమలకు అనుమతులు నిర్దేశిత సమయంలోగా మంజూరు చేయాలని ఆమె సూచించారు. జిల్లాలో టి.ప్రైడ్ పథకం కింద ఎస్సీ, ఎస్టీ ఔత్సాహికులు నెలకొల్పిన సేవారంగంలో 15 యూనిట్లకు, 50 లక్షల 81 వేల 178 రూపాయల పెట్టుబడి రాయితిని కలెక్టర్ మంజూరు చేశారు. ఎస్సీలకు రెండు యూనిట్‌లు ఒక ట్రాక్టర్, మినీ గూడ్స్ ట్రాలీ ఒక యూనిట్‌కు 4 లక్షల 4 వేల 500 రూపాయలు ఇద్దరు పురుషులకు, ఎస్టిలకు 7 కార్లకు, ట్రాక్టర్ ట్రాలీ లు రెండు, మినీ క్యారియర్స్ 4 యూనిట్లకు 9 మంది మహిళలకు, 4 గురు పురుషులకు పెట్టుబడి రాయితీ మంజూరు చేశారు. మహిళలకు యూనిట్ కాస్ట్‌లో 45 శాతం, పురుషులకు 35 శాతం పెట్టుబడి రాయితీనీ కమిటీలో మంజూరు చేశారు. అదే విధంగా వన మహోత్సవం కార్యక్రమంలో బాగంగా ఇండస్ట్రియల్ పార్క్‌లలో, పరిశ్రమలలో మొక్కలు నాటాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పోలేపల్లి సెజ్‌లో పరిశ్రమలకు అవసరమైన నీటి వసతి కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. పోలే పల్లి సెజ్ చుట్టూ అసంపూర్తిగా ఉన్న ప్రహరీ గోడ వెంటనే నిర్మాణం చేయాలని ఆదేశించారు. సెజ్ లోని పరిశ్రమల ద్వారా పారిశ్రామిక వ్యర్థాల ను బయటికి రాకుండా శుద్ధి కరణ ప్లాంట్‌కు తరలించాలని ,ఇందుకు గాను తగు చర్యలు తీసుకోవాలని కాలుష్య నియంత్రణ మండలి అధికారులను ఆమె ఆదేశించారు. ఈ సమావేశంలో పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ వి. బాబూ రావు, లీడ్ బ్యాంకు మేనేజర్ కల్వ భాస్కర్, టిఎస్ఐఐసి మేనేజర్ విజయ్ కుమార్, భూగర్భ జల వనరుల శాఖ డిడి. రాజేందర్ కుమార్, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి ఛత్రు నాయక్, జిల్లా అగ్నిమాపక అధికారి కిషోర్, కార్మిక శాఖ సహాయ కమిషనర్ స్వామి, విద్యుత్ శాఖ డి.ఈ. చంద్ర మౌళి, టౌన్ కంట్రీ ప్లానింగ్ అధికారి శేఖర్, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రఘు కుమార్, ఎస్సీ కార్పొరేషన్ ఈడి. హరినాథ్ రెడ్డి, కాలుష్య నియంత్రణ మండలి పర్యావరణ సహాయ ఇంజినీర్ కె.సాయి దివ్య తదితరులు పాల్గొన్నారు.



# అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు

## ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి

**తాండూరు జులై 1(జనంసాక్షి)**

అర్హులైన ప్రతిఒక్కరికి సంక్షేమ పథకాలు అందజేస్తామని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తాండూర్ మండలం మరియు తాండూర్ మున్సిపల్ కు సంబంధించిన 192 మంది లబ్దిదారులకు కోటి 96 లక్షల 22 వేల 736 రూపాయల(1,96,22,736) కళ్యాణ లక్ష్మి షాధీముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి మాట్లాడుతూ కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకంతో రాష్ట్రంలోని ఎంతో మంది పేద కుటుంబాల ఆడపిల్లల పెండ్లి ఖర్చు భారం తగ్గిందని పేర్కొన్నారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలవడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు.ప్రతి పేదింటి ఆడబిడ్డ మేడలో బంగారం ఉండాలనే ఉద్దేశంతో మన ప్రభుత్వం త్వరలో తౌలం బంగారం కూడా ఇస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, లబ్దిదారులు పాల్గొన్నారు.

# ప్రజాక్షేత్రంలో ప్రజాప్రతినిధులు ముందుండాలి



- గ్రామాల అభివృద్ధికి బాటలు వేయాలి
- మాజీ మంత్రి ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి

**తాండూరు జులై 1(జనంసాక్షి)**

ప్రజాక్షేత్రంలో ప్రజాప్రతినిధులు ముందుండాలని ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం తాండూర్ మండల్ ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన సర్వ సభ్య సమావేశంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ గడిచిన ఐదు సంవత్సరాలలో ఎంపీపీలకు ఎంపీటీసీలకు కో ఆప్షన్ సభ్యులకు వారికి కావలసిన నిధులను సమకూర్చడం జరిగిందన్నారు. అదే విధంగా ప్రస్తుతం రాబోయే ఎన్నికల్లో ఎంపీపీలుగా జడ్పిటిసిలుగా ఎంపీటీసీలుగా సర్పంచులుగా అందరూ గెలవాలని ప్రజాక్షేత్రంలో మీరందరూ ముందుండాలని మీమీ గ్రామాలను అభివృద్ధి పదంలో నడపాలని సూచించారు.అనంతరం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి, ఎంపీడీవో, ఎమ్మార్వో, అధికారులు, ఎంపీపీ సంగెం అనిత రవి గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ రవి గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వడ్డే శ్రీనివాస్, సంగెం సర్పంచ్ మేఘ నాథ్ గౌడ్, మండల పరిధిలో ఉన్న గ్రామాల ఎంపీటీసీలు కోఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి సంక్షేమ సంఘాలు అండగా నిలవాలి



## కార్పొరేటర్ కొలుకుల జగన్

**కుత్బుల్లాపూర్ జూలై 1 (జనంసాక్షి)**

కాలనీల అభివృద్ధికి సంక్షేమ సంఘాలు అండగా నిలవాలని జగద్గిరిగుట్ట డివిజన్ కార్పొరేటర్ కొలుకుల జగన్ అన్నారు. సోమవారం జగద్గిరిగుట్ట డివిజన్ శ్రీనివాస్ నగర్ సంక్షేమ సంఘం ఎన్నికలలో అధ్యక్షుడిగా ఎన్నికైన ప్రకాష్ కార్యవర్గ సభ్యులతో కలసి డివిజన్ కార్పొరేటర్ కొలుకుల జగన్, సూరారం డివిజన్ కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా ఎన్నికైన ప్రకాష్‌కు వారు అభినందనలు తెలియజేశారు. అనంతరం కార్పొరేటర్ జగన్ మాట్లాడుతూ సంక్షేమ సంఘాలు కాలనీ అభివృద్ధిలో తమ పాత్ర పోషించాలని సూచించారు. సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో స్థానిక సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరించడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. శ్రీనివాస్ నగర్ సంక్షేమ సంఘానికి ఎల్లవేళలా తన మద్దతు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సంతోష్ కుమార్, ఖలీల్, ఖయ్యూం, గోవర్ధన్ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



# సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన కౌన్సిలర్ శంబిపూర్ కృష్ణ

**కుత్బుల్లాపూర్ జూలై 1 (జనంసాక్షి)**

కుత్బుల్లాపూర్ నియోజక వర్గం దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని మల్లంపేట లో కెవిఆర్ వ్యాలీ కాలనీలో 25 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా చేపట్టిన సిసి రోడ్డు పనులను సోమవారం బిఆర్ఎస్ నాయకుడు, కౌన్సిలర్ శంబిపూర్ కృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన సదుపాయాలను కల్పించేందుకు తాను ఎల్లవేళలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రానున్న వర్షాకాలం దృష్టిలో పెట్టుకొని త్వరితగతిన పనులను పూర్తి చేయాలని కాంట్రాక్టర్ను కోరారు. నాణ్యత ప్రమాణాల విషయంలో రాజీ పడొద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీశైలం, పిఎన్‌బి కాలనీ ప్రెసిడెంట్ లక్ష్మారెడ్డి సభ్యులు సురేష్ ,లక్ష్మీనారాయణ ,సునీల్ కుమార్ ఉదయ్, కృష్ణారావు, మహేష్, వెంకట్, దివాకర్ కిరణ్ రెడ్డి, ప్రభాకర్, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి ఆరు ఫిర్యాదులు

**మల్కాజిగిరి, జూలై 1(జనంసాక్షి)**



మల్కాజిగిరి సర్కిల్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమానికి ఆరు ఫిర్యాదులు వచ్చాయని డిప్యూటీ కమిషనర్ రాజు ఒక ప్రకటనలో తెలిపారు. టౌన్ ప్లానింగ్ సెక్షన్‌కు అక్రమ నిర్మాణాలపై రెండు ఫిర్యాదులు, టాక్స్ సెక్షన్‌కు రెండు,ఇంజనీరింగ్ సెక్షన్‌కు రెండు ఫిర్యాదులు రోడ్లు, డ్రైనేజీ కాల్వపూడికపై ఫిర్యాదులు అందాయని తెలిపారు. ప్రజావాణికి వచ్చిన ఫిర్యాదులను తక్షణమే పరిశీలించి చర్యలు తీసుకోవాలని ఆ శాఖల అధికారులకు ఆదేశాలు ఇచ్చామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్, ఇంజనీరింగ్, శానిటేషన్, టాక్స్ సెక్షన్ అధికారులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

- ప్రజావాణిలో 68 ఆర్జీలు
- జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు



**సంగారెడ్డి జులై 01, (జనం సాక్షి)**

ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతి దరఖాస్తును సత్వరమే పరిష్కారించాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అధికారులకు ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన 68 మంది దరఖాస్తు చేసుకున్నారని కలెక్టర్ తెలిపారు. రెవిన్యూకి సంబంధించినవి 46, డిఆర్‌డిఓ 11, ఇతర శాఖలకు సంబంధించినవి 11 ప్రజావాణి దరఖాస్తులు అందాయని ఆమె తెలిపారు. ప్రజావాణి లో వచ్చిన ప్రతి దరఖాస్తును పరిశీలించి ఆన్లైన్‌లో ఎంట్రీ చేయాలనీ సంబంధిత శాఖల జిల్లా అధికారులను ఆదేశించారు. ప్రజావాణిలో అందిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మాధురి, జిల్లా రెవెన్యూ అధికారి పద్మజా రాణి, డిపిఓ సాయి బాబా, పిడిడి ఆర్‌డిఓ జ్యోతి, సంగారెడ్డి ఆర్‌డిఓ వసంత కుమారి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరం

## తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

**మోమిన్ పేట జూలై 1 (జనంసాక్షి)**

ముఖ్యమంత్రి సహాయనిధి పథకం నిరుపేద ప్రజలకు వైద్య ఖర్చుల నిమిత్తం అందిస్తున్న పథకం పేద ప్రజలకు వరం లాంటిదని తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం నగరంలోని ఆయన నివాసంలో మోమిన్ పేట మండలం టేకులపల్లి గ్రామానికి చెందిన పద్మ భర్త అనంతరామ్ గౌడ్ అనే లబ్ధిదారునికి నిమ్స్ ఆసుపత్రి లో చికిత్స నిమిత్తం 2 ,10,000 రెండు లక్షల పదివేల ఎంఓసి చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క నిరుపేద రోగాలతో ఇబ్బందులు గురకకుండా ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం ద్వారా వారికి ఆర్థిక సాయం అందజేయడం జరుగుతుందన్నారు మారుమూల గ్రామాల్లోని ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ భాస్కర్, మాజీ ఉపసర్పంచ్ పి మల్లారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల కార్యదర్శి మహేందర్ చారి, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు పురుషోత్తం రెడ్డి పాల్గొన్నారు.



# సుపరిపాలన అందించడమే మా లక్ష్యం

## మున్సిపల్ చైర్ పర్సన్ మేకల రమ్య నాగరాజ్

**వీపనగండ్ల, జూలై 01 (జనంసాక్షి)**

తెలంగాణ రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు సహకారంతో కొల్లాపూర్ మునిసిపల్ చైర్ పర్సన్‌గా ఎన్నికైన తర్వాత మున్సిపాలిటీ పరిధిలో ఉన్న అన్ని వార్డులలో ప్రజలకు పాలన అందించడమే లక్ష్యంగా అందరూ కౌన్సిలర్ సహకారంతో ప్రతి వార్డుకు అధికారులను నియమించామని మున్సిపాలిటీ చైర్ పర్సన్ శ్రీమతి మేకల రమ్య నాగరాజ్ తెలియజేశారు. అదేవిధంగా వార్డు అధికారితో పాటు ఒక అసిస్టెంట్ ను ఏర్పాటు చేయడం జరిగిందని వీరు ఇద్దరు అధికారులు ఆ యొక్క వార్డు కౌన్సిలర్‌తో సమన్వయం చేసుకొని వార్డులలో ఉండే సమస్యలు తెలుసుకొని పరిష్కారం చేస్తారు అని తెలిపారు. ప్రతిరోజు వార్డుకు కేటాయించిన అధికారులు వార్డు కౌన్సిలర్ తో సమన్వయం చేసుకొని ప్రజా సమస్యలపై దృష్టి పెడతారని, ఎక్కడైనా సమస్య ఉంటే వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించాలని అధికారులను కోరారు.

# అక్రమ నిర్మాణాలపై కలెక్టర్‌కు ఫిర్యాదు





## కోట్ల రూపాయల విలువచేసే భూముల్లో నిర్మాణాలను కుల్చివేయాలి

**వెల్దుర్తి జూలై 1 (జనం సాక్షి)**

వెల్దుర్తి గ్రామ శివారులో గల సర్వే నంబర్ 2332 కోట్ల రూపాయల విలువ చేసే ప్రభుత్వ ప్రాణాధినిలో గ్రామానికి చెందిన టిఆర్ఎస్ నాయకులు కబ్జా చేసి సుమారు 40 దుకాణ సముదాయాలు నిర్మించచారు. గతంలో ఈ స్థలం గుండా దేవతల చెరువు పంట కాలువ ఉండేదని పంటకాలను పూర్తిగా ధ్వంసం చేసి అక్రమార్కులు స్థలాన్ని ఆక్రమించుకొని నిర్మాణాలు చేపట్టారు. గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం అండదండలు చూసుకొని ఈ నిర్మాణాలను చేపట్టడం జరిగిందని ఇప్పుడు శిఖం భూమిలో ఏదేచ్ఛగా మట్టిని పోసి నూతన నిర్మాణాలు చేపడుతున్నందుకు గత ప్రభుత్వ హాయంలో ఎన్నోమార్లు ఉనతాధికారులకు ఫిర్యాదు చేసిన ఎమ్మెల్యే అండదండలతో నిర్మాణాలు చేపట్టారని అట్టి స్థలాన్ని ప్రభుత్వ స్థలంగా గుర్తించి అటు నిర్మాణాలను గూర్చి గ్రామపంచాయతీకి లేదా ప్రభుత్వం ఆధీనం చేసుకోవాలని మెదక్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమానికి 100 మంది రైతులతో వెళ్లి ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్‌తో పాటు జిల్లా నాయకులు నరేందర్ రెడ్డి, కిష్టా గౌడ్, శివ గౌడ్, హౌస్ల మల్లేశం చారి, వెంకట్ గౌడ్ పాల్గొన్నారు.




# కాంగ్రెస్ ప్రభుత్వంలో విద్యకు అధిక ప్రాధాన్యత

## కార్పొరేటర్ బానోత్ సుజాత నాయక్

**ఎల్బీనగర్, జులై 1 (జనంసాక్షి)**

కాంగ్రెస్ ప్రభుత్వంలో విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు హస్తినాపురం కార్పొరేటర్ బానోత్ సుజాత నాయక్ తెలిపారు. హస్తినాపురం డివిజన్ నందనవనం మూసా నగర్ పాఠశాలలో ఉన్నత పాఠశాలగా మార్పించి 8, 9, తరగతిలను ఎల్బీనగర్ ఎమ్మెల్యేతో కలిసి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి మూసా నగర్ పాఠశాల విషయం తీసుకువెళ్లి ఈ ప్రాంతంలో అధిక భాగం పేద ప్రజలు ఉన్నారని ఉన్నత చదువుల కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లే పరిస్థితి లేదన్న పాఠశాలను ఎనిమిది తొమ్మిది పది తరగతులకు పెంచాలని కోరిన వెంటనే మంజూరు చేయించినట్లు తెలిపారు. పాఠశాలకు అవసరం ఉన్న వసతులను కల్పించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డేరంగుల కృష్ణ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శశిధర్ రెడ్డి, గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, నరసింహ, సతీష్ గౌడ్ ,మమత మల్లేష్ గౌడ్, భాస్కర్ ,మేడి మహేష్ తదితరు పాల్గొన్నారు.



# పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

## మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

**వనపర్తి, జూలై 01 (జనంసాక్షి):**

చెట్లను పెంచడం ద్వారానే వాతావరణ సమతుల్యత సాధ్యం అవుతుందని అందుకే పర్యావరణాన్ని రక్షించుకోవడాన్ని అందరూ బాధ్యతగా తీసుకోవాలని మాజీ వ్యవసాయ శాఖామాత్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పిలుపునిచ్చారు. పర్యావరణ పరిరక్షణ కోసం కొనసాగుతున్న పాదయాత్ర సందర్భంగా కొత్తూరు వద్ద మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి పాల్గొన్నారు. కృష్ణసాగర్ ను సన్మానించి అభినందనలు తెలిపారు. సంఘీభావంగా మొక్కలను నాటారు. వాతావరణ, కాలుష్య నివారణకు సమాజములో ఉన్న రుగ్మతలను, మూడ నమ్మకాలు పారద్రోలాలని, జంతువులను ప్రేమించాలన్నారు.

# మున్నాళ్ళ ముచ్చటగా తారు రోడ్లు..!



**ఝరాసంగం,జులై 1( జనంసాక్షి)**

రోడ్ల మరమ్మతుల కోసం ప్రభుత్వం కోట్లాది రూపాయలు వెచ్చించిన ఇక్కడ ప్రయోజనం లేకుండా పోయింది.నాలుగు కాలాల పాటు మన్నికగా ఉండాల్సిన రోడ్డు మూళ్ళ ముచ్చటగా మారాయి. ఈ రోడ్డుపై బీటీ లేచిపోయి కంకర చిందరవందరగా మారటంతో తరచుగా ప్రమాదాలు సంభవిస్తున్నాయి. ఇక అసలు విషయానికి వస్తే ఝరాసంగం మండలంలోని వనంపల్లి నుండి సిద్ధాపూర్ మీదుగా ఝరాసంగం వరకు 11.40 కిలోమీటర్ల రోడ్డు నిర్మాణానికి పీఎంజీఎస్ వై పథకం కింద రూ.4.85 కోట్లు మంజూరు చేశారు. 24-11-2014 తేదీన చేపట్టి 23-11-2015 పూర్తి చేయడానికి కాంట్రాక్టర్ ప్రభుత్వంతో అగ్రిమెంట్ చేశారు. సమయానికి పని పూర్తి చేసి 22-11-2020 వ తేదీ వరకు ఈ రోడ్డుకు గ్యారెంటీ ఇవ్వడం జరిగింది. కానీ సదరు కాంట్రాక్టర్ సమయానికి పనికి పని చేయకుండా నిర్లక్ష్యం చేసి దాదాపు రెండు సంవత్సరాల తర్వాత రోడ్డు నిర్మాణం పనులు ప్రారంభించారు.వనంపల్లి నుండి సిద్ధాపూర్, ఝరాసంగం, మిర్జాపూర్ వైపు ముందుగా అక్కడక్కడ కల్వర్టులు,సైడ్ వాల్స్ నిర్మించారు. తదుపరి బీటీ రోడ్డు నిర్మాణం పనులు చేపట్టారు. ఈ బీటీని నాసిరకంగా చేపట్టడంతో ఆరు నెలలు తిరగకుండానే రోడ్డు ధ్వంసమై కంకర తేలి ప్రజల కష్టాలు తిరిగి పునరావృతమయ్యాయి. గతంలో ఉన్న బీటీ రోడ్డు కంటే తిరిగి నిర్మించిన బీటీ రోడ్డు అధ్వానంగా మారడంతో రోడ్డుపై గుంతలు ఏర్పడి వనంపల్లి, సిద్ధాపూర్, టేకూర్, మిర్జాపూర్, బొజ్జ నాయక్ తండా పంచాయతీలోని వివిధ గిరిజన తండాల ప్రజలు నానా కష్టాలు పడుతున్నారు. కాగా ధ్వంసమై శిథిలావస్థలో ఉన్న ఈ రోడ్డు రాకపోకలకు అనువుగా లేదని మరమ్మతు చేపట్టాలని ప్రజాప్రతినిధులకు,అధికారులకు కోరిన ప్రయోజనం లేకుండా పోయిందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ రోడ్డుకు ఐదు సంవత్సరాల గ్యారెంటీ ఉన్నప్పటికీ నిర్వాణ నిధులు ఒక్క రూపాయి కూడా వెచ్చించ లేదు. ప్రస్తుతం ఈ రోడ్డు దీనావస్థలో ఉండడంతో ప్రజలు తరచుగా ప్రమాదాలకు లోనవుతున్నారు. గతంలో పలుసార్లు వివిధ గ్రామాలకు చెందిన వాహనదారులు ప్రమాదలకు గురై ఆసుపత్రి పాలయ్యారు.అంతేకాక ఈ రోడ్డు గుండా వెళ్లే వాహనాలు కూడా తరచుగా మరమ్మత్తుకొస్తున్నాయని వాహనదారులు గగ్గోలు పెడుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, సంబంధిత అధికారులు తక్షణ చర్యలు తీసుకొని ఈ రోడ్డు మరమ్మతులకు కావలసిన నిధులు మంజూరు చేయాలని ఆయా గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా



- అందరికీ అందుబాటులో ఉంటా
- జిల్లా కలెక్టర్ సంతోష్

**నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, జులై 1 (జనంసాక్షి):**
అందరికీ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని జిల్లా కలెక్టర్ సంతోష్ వెల్లడించారు. జిల్లాకు కొత్తగా వచ్చిన సందర్భంగా నాగర్ కర్నూల్ ప్రెస్ క్లబ్(నాగర్ కర్నూల్ జర్నలిస్టు సంఘం) ఆధ్వర్యంలో జర్నలిస్టులు జిల్లా కలెక్టరుకు పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఏ సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని, తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ప్రతి ఏడాదిలాగే ఈ ఏడాది కూడా జర్నలిస్టు పిల్లలకు ప్రైవేటు పాఠశాలల్లో ఉచిత విద్య అందించే అంశంలో సర్క్యులర్ జారీ చేయాలని జర్నలిస్టులు కలెక్టర్‌ను కోరగా అందుకు సానుకూలంగా స్పందించారు. డీఈఓతో మాట్లాడి సర్క్యులర్ జారీ చేయిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు పుట్టపాగ వెంకటస్వామి, ప్రధాన కార్యదర్శి కందికొండ మోహన్, సహాయ కార్యదర్శి తిప్పర్తి విజయ్, సీనియర్ జర్నలిస్టులు కిషోర్, మహమ్మద్ దర్వేష్, కొండకింది మాధవ రెడ్డి, ఎం.డి.నజీర్ అహ్మద్, ఎండి దస్తగిరి, రాంబాబు, ఎస్ఎస్ బాబు, శివ, శ్యామ్, దశరథం, భరత్, విజయభాస్కర్, సహదేవుడు, వెంకట్ రెడ్డి, ప్రసాద్, నేతాజి గౌడ్, కేశవ్, జయన్న, సైదులు, సురేష్ వివిధ పత్రికల జర్నలిస్టులు పాల్గొన్నారు.

# ఫిర్యాదులను పరిష్కరించటంలో నిర్లక్ష్యం చేయొద్దు

- సత్వరమే పరిష్కరించి ఆన్లైన్లో అప్లోడ్ చేయాలి
- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**వనపర్తి బ్యూరో జులై 01 (జనంసాక్షి)**
ప్రజావాణి ఫిర్యాదులను పరిష్కరించటంలో అధికారులు నిర్లక్ష్యం చేయొద్దని సత్వరమే పరిష్కరించి ఆన్లైన్లో అప్లోడ్ చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం ప్రజావాణి హాల్లో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎం నగేష్‌తో కలిసి ప్రజావాణి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గత వారంలో వచ్చిన 107 ఫిర్యాదులలో పరిష్కారం కానీ ఫిర్యాదులపై శాఖల వారీగా వివరణ అడిగారు. వచ్చిన ఫిర్యాదులకు రెండు రోజుల్లో పరిష్కరించి ఆన్లైన్లో నమోదు చేయాలని పరిష్కారం కాని వాటికి ఉన్నతాధికారులకు లేదా సంబంధిత వ్యక్తికి సమాచారం ఇవ్వాలని ఆదేశించారు. ఈ రోజు ప్రజావాణిలో మొత్తం 74 ఫిర్యాదులు వచ్చాయి.

**సీజనల్ వ్యాధులపై అప్రమత్తత**

వర్షాకాలం ప్రారంభం అయినందున జిల్లాలో డయేరియా, డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు వ్యాప్తి చెందకుండా లైన్ డిపార్ట్మెంట్‌లు కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. మున్సిపాలిటీ, పంచాయతీరాజ్, మిషన్ భగీరథ, సంక్షేమ శాఖ, విద్యా, వైద్య శాఖలు తమ బాధ్యతలను పకడ్బందీగా నిర్వర్తిస్తే జిల్లాలో అంటూ వ్యాధులు రాకుండా చేసుకోవచ్చన్నారు. పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలని పరిసరాల పరిశుభ్రత, పకడ్బందీగా చెత్త సేకరణ, డ్రెయిన్‌లు క్రమం తప్పకుండా శుభ్రం చేయించడం, నీటి నిలువ ఉండకుండా అవగాహన కల్పించడం జరగాలన్నారు. ప్రతి నెల 1, 11, 21వ తేదీలలో మంచినీటి ఓవర్ హెడ్ ట్యాంక్‌లను శుభ్రపరచడం, క్లోరినేషన్ చేయడం, ఎక్కడ నీటి కలుషితం కాకుండా పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అంగన్వాడీ, పాఠశాలల్లో పిల్లలు సరిగ్గా చేతులు కడుక్కొని భుజించే విధంగా అవగాహన కల్పించాలన్నారు. ఆశా వర్కర్లు ఇంటింటికి తిరిగి ఎక్కడైనా అనారోగ్య సమస్యలు ఉన్నాయా అని తెలుసుకొని ప్రాథమిక వైద్యం అందించటంతో పాటు వాటి వివరాలుపై అధికారులకు పంపించాలని సూచించారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీ సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ యం .నగేష్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి జయచంద్ర మోహన్, మున్సిపల్ అధికారులు, పంచాయతీరాజ్ అధికారులు, విద్య సంక్షేమ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మన చరిత్ర తెలుసుకోవడం ముఖ్యం



**గ్రంథావిష్కరణ సభలో జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్**

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**
మన చరిత్రను తెలుసుకోవడం ఎంతో ముఖ్యమని నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. తెలంగాణ 33 జిల్లాల చరిత్ర, సంస్కృతి, కళలు, భాష, సాహిత్యం మొదలైన అంశాలపై తెలంగాణ సారస్వత పరిషత్తు వెలువరిస్తున్న గ్రంథాల పరంపరలో సోమవారం నారాయణపేట జిల్లా సమగ్ర స్వరూప గ్రంథం ఆవిష్కృతమైంది. సివిఆర్ స్మారక ప్రభుత్వ డిగ్రీ కళాశాల సమావేశ మందిరంలో జరిగిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ముఖ్య అతిథిగా విచ్చేసి గ్రంథాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రసంగిస్తూ నారాయణపేట జిల్లా తెలంగాణలో చరిత్ర, సంస్కృతి పరంగా విలక్షణమైందని, దీన్ని విద్యార్థుల నుంచి పెద్దల వరకు అందరూ తప్పక అధ్యయనం చేయాలని సూచించారు. నారాయణపేట జిల్లాలో భాష, సాహిత్యం, కళా రంగాలకు తగిన ప్రోత్సాహం అందిస్తామని హామీ ఇచ్చారు. పరిషత్తు ప్రధాన కార్యదర్శి డాక్టర్ జె. చెన్నయ్య స్వాగతోపన్యాసం చేస్తూ సురవరం ప్రతాపరెడ్డి, మాడపాటి హనుమంతరావు మొదలైన పెద్దలు1943 సంవత్సరంలో నెలకొల్పిన సారస్వత పరిషత్తు 80 ఏళ్ళుగా తన కృషిని కొనసాగిస్తున్నదని తెలిపారు. తెలంగాణ 33 జిల్లాలు ఏర్పాటైన తర్వాత ప్రతి జిల్లాకు ఆ జిల్లా సమగ్ర సంపుటాలను అందించేందుకు ప్రణాళిక ప్రారంభించామని, ఇప్పటికీ 19 జిల్లాల సమగ్ర సంపుటాలు ఆవిష్కృతమయ్యాయని వివరించారు. సాహితీవేత్త డాక్టర్ ప్రొద్దుటూరి ఎల్లారెడ్డి పాలమూరు జిల్లా సంస్థానాల సాహిత్య పోషణ గురించి సోదాహరణంగా వివరించారు. సివిఆర్ ద్వారక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రధాన ఆచార్యులునారాయణ గౌడ్ విశిష్ట అతిథిగా పాల్గొన్నారు. ఈ గ్రంథానికి వ్యాసాలు సమకూర్చడంలో విశేషంగా కృషిచేసి ఇటీవల దివంగతుడైన తాటి నర్సప్పకు సభ శ్రద్ధాంజలి ఘటించింది. నారాయణపేట జిల్లా సమగ్ర స్వరూప గ్రంథం కోర్ కమిటీ సభ్యులు తాటి కృష్ణ సభను నిర్వహించగా కోర్ కమిటీ సభ్యులు రామ్మోహన్రావు, జి.కురుమన్న యాదవ్‌లతోపాటు వ్యాసాలు అందించిన 40 మంది రచయితలను ఈ సందర్భంగా పరిషత్తు తరపున ప్రధాన కార్యదర్శి చెన్నయ్య జ్ఞాపిక, పుస్తక ప్రతితో సత్కరించారు.



# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి**

**మాగనూర్ జూలై 01 (జనంసాక్షి):**
ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం అని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. సోమవారం మాగనూరు మండల కేంద్రంలో 48 మందికి కళ్యాణ లక్ష్మి ,షాది ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వం ప్రజల సమస్యలు విస్మరించినందుకే ఆపార్టీని ఓడించారని కాంగ్రెస్‌పై విశ్వాసంతో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తీసుకువచ్చారని అన్నారు. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రజలకు అనుగుణంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలన సాగిస్తున్నారని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అన్నింటినీ పూర్తి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ శ్యామలమ్మ, జెడ్పిటిసి వెంకటయ్య, వైస్ ఎంపీపీ తిప్పయ్య, తహసిల్దార్ సతీష్ కుమార్ శెట్టి, నాయబ్ తాహసిల్దార్ సురేష్, గిర్దావరి శ్రీశైలం, రికార్డు అసిస్టెంట్ ఫరుద్దీన్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఆనంద్ గౌడ్, నాయకులు ముష్టి లక్ష్మణ, ఉదయ్ కుమార్, శివరాం రెడ్డి, రవీందర్, ఉజ్జల్లి కృష్ణయ్య, వాకిటి శ్రీనివాస్, రాఘవరెడ్డి, నరసింహారెడ్డి, యువ మోర్చా అధ్యక్షులు దండు ఆనంద్, యువనాయకులు వేణుగోపాల్, గడ్డం నరేష్ పాల్గొన్నారు.

# పెండింగ్లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులపై దృష్టి సారించాలి

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



**మెదక్ బ్యూరో జులై 1 (జనంసాక్షి)**
పెండింగ్లో ఉన్న ప్రజావాణి సమస్యలపై దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ వెంకటేశ్వర్లుతో కలిసి ప్రజావాణిలో వివిధ సమస్యలపై ప్రజలు అందిన దరఖాస్తులు స్వీకరించి పెండింగ్లో ఉన్న ప్రజావాణి సమస్యలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా పాలనలో ప్రజల సమస్యలను పరిష్కరించడం ప్రధాన ధ్యేయమని తమ పరిధిలో ఉన్న సమస్యలను ప్రభుత్వ నియమ నిబంధనల మేరకు పరిశీలించడం జరుగుతుందని లేనిపక్షంలో పరిష్కారం కాని సమస్యపై లబ్ధిదారులకు అర్థమయ్యే రీతిలో అవగాహన చేయాలని అన్నారు. సోమవారం ప్రజావాణిలో భూ సంబంధిత సమస్యలు-53, 2బీహెచ్‌కే-17, పింఛన్లు 36,ఉపాధి ఉద్యోగ అవకాశాలు-05 ఇతర సమస్యలు-96 మొత్తం- 197 దరఖాస్తులు స్వీకరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు



# రైతులకు సాగునీరు అందిస్తాం

**రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు**

వీపనగండ్ల, జులై 2 (జనం సాక్షి.
పెద్దకార్పాముల గ్రామంలో అన్నా చెరువుకు నీళ్లు రాకపోవడంతో రైతులకు పూర్తిగా అన్యాయం జరిగిందని అలాగే మహాత్మా గాంధీ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు మొదలై కూడా ఇప్పటికే 20 సంవత్సరాలు పూర్తి కావస్తున్న ఇప్పటివరకు ఒక్క నీటి చుక్క కూడా గ్రామం ప్రజల రైతులకు అందకపోవడం చాలా దురదృష్టకరమని రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. అలాగే పెద్దకార్పాముల గ్రామంలో చెరువు ద్వారా చిన కార్పాముల చిన్న కొత్తపల్లి సాగునీరు అందుతుందని ఈ గ్రామాలను చేరే విధంగా ప్రభుత్వం కృషి చేస్తుందని భరోసా కల్పించారు. ఎవరైనా కెఎల్ఐ కాలువను కబ్జా చేసిన వారిని అసంపూర్తిగా ఇప్పటివరకు కాల్వ పనులను పూర్తి చేయని గత బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ప్రజలు క్షమించరన్నారు. ఆ తర్వాత గ్రామంలో ఏర్పాటు చేసినటువంటి రైతు వేదిక సభలో పెద్దకొత్తపల్లి మండలం ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ మాట్లాడుతూ... గత పది సంవత్సరాలుగా బిఆర్ఎస్ ప్రభుత్వం హాయంలో రైతులకు చాలావరకు కష్టాలు, కన్నీళ్లు మిగిలాయి తప్ప రైతులకు సంక్షేమం కోసం సాగునీరు అందించకపోవడం చాలా బాధాకరం అని అన్నారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ఆకాంక్షల మేరకు పనిచేస్తుందని అలాగే పెద్ద కార్పాముల గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్న మంత్రి జూపల్లి కృష్ణారావు దృష్టికి తీసుకువచ్చి వారిని పరిష్కారం అయ్యే విధంగా పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దకొత్తపల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తగిలి కృష్ణయ్య కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నరసింహ మాజీ ఎంపీపీ వరద రాజులు, వెంకటేశ్వరరావు, ఎంపీటీసీ సింగిల్ విండో వైస్ చైర్మన్ మెరుగు రాజు తదితరులు పాల్గొన్నారు.

# వృక్ష సంపద అంతరిస్తే జీవ మనుగడకే ముప్పు

**ఎమ్మెల్యే సునితా లక్ష్మారెడ్డి**



**హత్నూర జులై 01 (జనంసాక్షి)**
వృక్ష సంపద అంతరిస్తే జీవ మనుగడకు ముప్పు వాటిల్లె ప్రమాదముందని ఎమ్మెల్యే సునితా లక్ష్మారెడ్డి అన్నారు. హరితహారం కార్యక్రమంలో భాగంగా సోమవారం మండల కేంద్రమైన హత్నూర జూనియర్ కళాశాల ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఇప్పటికే అడవుల్లోని వృక్ష సంపద దెబ్బతినడం వల్ల వన్యప్రాణుల మనుగడ ప్రశ్నార్థకంగా మారిందన్నారు. అడవిలో స్వేచ్ఛగా విహరించాల్సిన ప్రానులు ఆహారం కోసం మానవ నివాస ప్రాంతాలకు వస్తున్నాయని ఆమె చెప్పారు. వృక్ష సంపదను పెంచే బాధ్యత అందరిపై ఉందన్నారు. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా మొక్కలు నాటి వాటిని సంరక్షించడం బాధ్యతగా తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేశారు. కళాశాకు ప్రహరీ గోడ నిర్మించాలంటూ విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ వావిలాల నర్సింలు, శివశంకర్ రావు, ఎంపీటీసీ కుంటమీది వీరేశం, నాయకులు పండుగ రవి కుమార్, కొన్యాల రాంచంద్రారెడ్డి, మాజీ జెడ్పిటిసి మైసగళ్ళ ఆశయ్య,బిఆర్ఎస్ దౌల్తాబాద్ గ్రామ అద్యక్షుడు అజ్మత్, కిషోర్, రవిందర్ గౌడ్, శ్రీకాంత్, వీరెందర్, మధు తదితరులు పాల్గొన్నారు.

# ఇళ్ల స్థలాలకై మంత్రిని కలిసిన జర్నలిస్టులు



**జోగిపేట జులై 1(జనంసాక్షి)**
ఆందోల్ నియోజకవర్గం పరిధిలోని జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇప్పించాలని సోమవారం నాడు రాష్ట్ర వైద్యా, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ,రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర టీయూడబ్ల్యుజే అధ్యక్షులు విరాహత్ అలీ,లకు ఆందోల్ ప్రెస్ క్లబ్, ఆధ్వర్యంలో వేరువేరుగా వినతి పత్రాలు సమర్పించారు. గత 30 సంవత్సరాలుగా జర్నలిస్టులుగా పనిచేస్తున్నప్పటికీ ఇప్పటివరకు ఇళ్ల స్థలాలు పొందలేక పోయామని ఆవేదన వ్యక్తం చేశారు, అర్హులైన జర్నలిస్టుల అందరికీ ఇళ్ల స్థలాలు ఇప్పించాలని కోరగా మంత్రి దామోదర్ రాజ నరసింహ ఇండ్ల స్థలాలు ఇప్పించేందుకు కృషి చేస్తానని సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు ఆందోల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు భూమయ్య, యాదగిరి, వెంకటరెడ్డి, ఆనంద్, సత్యంలు పాల్గొన్నారు.

# నిబంధనలు తప్పకుండా పాటించాలి

**వనపర్తి బ్యూరో జూలై 01 (జనంసాక్షి)**
లే అవుట్ ప్లాట్ల అనుమతి విషయంలో ప్రభుత్వ నిబంధనలు తూ చ తప్పకుండా పాటించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం మధ్యాహ్నం కలెక్టరేట్ సమావేశ మందిరంలో లే అవుట్ కమిటీ సమావేశమై కమిటీ ముందుకు వచ్చిన లేఔట్లపై చర్చించారు. లే అవుట్ అనుమతి కొరకు వచ్చిన దరఖాస్తులను గరిష్ఠంగా 21 రోజుల్లో పరిష్కరించాల్సి ఉంటుందని అందువల్ల కమిటీ లో ఉన్న మున్సిపల్ శాఖతో పాటు, రోడ్లు భవనాలు, పంచాయతీ రాజ్, ఇరిగేషన్, టౌన్ ప్లానింగ్ శాఖలు క్షేత్రస్థాయిలో సైట్‌ను పరిశీలించి నిబంధనలకు లోబడి ఉన్నట్లయితే ఆన్లైన్ ద్వారా ఆమోదాన్ని తెలపాల్సి ఉంటుందన్నారు. అప్రోచ్ రోడ్ 60 ఫీట్లు ఉండాలని, రోడ్లు, 10 శాతం ఖాళీ స్థలం ప్రభుత్వం పేరున గిఫ్ట్ డీడ్ చేసి సంభంధించిన పత్రాలు సమర్పించాల్సి ఉంటుందన్నారు. ఈ రోజు కమిటీ ముందుకు నాలుగు లేఅవుట్‌ల దరఖాస్తులు పరిశీలనకు రాగా సరైన దస్త్రాలు లేని కారణంగా తదుపరి సమావేశంలో చర్చించనున్నట్లు తెలిపారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ యం నగేష్, పంచాయతీ రాజ్ కార్యనిర్వహక ఇంజనీరు మల్లయ్య, ఆర్ అండ్ బి కార్యనిర్వహక ఇంజనీరు దేశ్య నాయక్, ఇరిగేషన్ అధికారి, లే అవుట్ డెవలపర్లు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్లు ప్రత్యక్ష దైవాలు

**మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి**

**వనపర్తి, జూలై 01 (జనంసాక్షి):**
ప్రజల ప్రాణాలను కాపాడడమే ధ్యేయంగా పని చేస్తున్న డాక్టర్లు ప్రత్యక్ష దైవాలని మాజీ వ్యవసాయ శాఖా మాత్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అభివర్ణించారు. నేషనల్ డాక్టర్స్ డేను పురస్కరించుకొని సోమవారం జిల్లా కేంద్రంలో పలువురు డాక్టర్లను ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజా వైద్యశాల అధినేతలు డాక్టర్ మురళీధర్, డాక్టర్ శారదతో పాటు పలువురిని సన్మానం చేశారు .అనంతరం వైద్యులు దివంగత డాక్టర్ బాలక్రిష్ణయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు .ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ ప్రజలకు సేవలు అందించడంలో ముందుంటారని రోగులకు ఆత్మవిశ్వాసం నింపి వారి ఆరోగ్యాన్నీ బాగుచేసి సమాజ సేవకు అంకితం అవుతారని అటువంటి డాక్టర్స్ కు సమాజంలో ప్రత్యేక స్థానం ఉంది అని కొనియాడారు. వైద్యసేవలు అందుబాటులో లేని కాలములో ప్రజా డాక్టర్ గా నియోజకవర్గంలో విశేష సేవలు అందించిన డాక్టర్.బాలకష్టయ్య చిరస్మరణీయులని అన్నారు. ఆయా కార్యక్రమాల్లో బీఆరఎస్ జిల్లా అధ్యక్షులు గట్టుయాదవ్, ఆధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, మీడియా సెల్ కన్వీనర్ నందిమల్ల అశోక్, నాయకులు నాగన్న యాదవ్, జాత్రా నాయక్, తిరుమల్, ప్రేమ్ నాథ్ రెడ్డి, సయ్యద్ జమీల్ ,ఫజల్, నందిమల్ల రమేష్, నీలస్వామి, మురళీ సాగర్, మహేశ్వర్ రెడ్డి, ప్రేమ్ కుమార్, ప్రభాకర్, చిట్యాల రాము, తోట శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# బదీలి బారం..బావి పౌరుల కన్నీటి పర్వం

**విద్యార్థులను హత్తుకుని భావోద్వేగానికి గురైన ఉపాధ్యాయులు**

**సార్ ఎక్కడికీ పోవద్దంటూ వెక్కి వెక్కి ఏడ్చిన పిల్లలు**





**చేర్యాల జులై 01 (జనంసాక్షి) :**
ప్రభుత్వ ఉపాధ్యాయులు బడిలో పనిచేసి బదిలీపై వెళ్తే వారికి సన్మానం చేయడం, ఆరోజు వరకు తమ బాధను వెళ్లగక్కడం సహజంగా చూస్తుంటాం. అయితే ఉపాధ్యాయుల కోసం విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కన్నీళ్లు పెట్టుకో వడం వారి మధ్య ఉన్న అనుబంధం గొప్పత నాన్ని గుర్తుచేసింది. సార్ మీరు ఎక్కడికీ పోవద్దు మాతోనే ఉండాలి.. మీరే మాకు పాఠాలు చెప్పా లి.. మీరులేని ఈ బడికి మేము రాం అంటూ బదిలీపై వెళ్తున్న టీచర్‌లను పట్టుకుని విద్యార్థు లు, వారి తల్లిదండ్రులు కన్నీటి పర్యంతమయ్యా రు. ఈ సంఘటన సిద్దిపేట జిల్లా చేర్యాల మండలం ఆకునూరు గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో సోమవారం జరిగింది. ఈ పాఠ శాలలో 123 మంది విద్యార్థులు చదువుతున్నా రు. ఇంచార్జి హెచ్ఎం సందిటి సులోచన, ఉపాధ్యాయులు తాటికొండ యాదయ్య, గొంటి బుచ్చయ్య, అక్కెనపల్లి ఇంద్రసేన రెడ్డి, ఉప్పల భాస్కర్, కామిడి రత్నమాల పనిచేస్తున్నారు. వీరిలో ఒక్క టీచర్ మెడిచెల్మి అయోధ్యకు ప్రమోషన్ రావడంతో అదే పాఠశాలలో హెచ్ఎంగా బాధ్యతలు చేపట్టారు. మిగతా అందరూ ఎనిమిది సంవత్సరాల కాలపరిమితి దాటడంతో ఇక్కడ పనిచేస్తున్న టీచర్లు ప్రభుత్వ నిబంధనల ప్రకారం బదిలీపై వెళ్లాల్సి ఉంది. గత ప్రభుత్వం ప్రమో షన్లు, బదిలీలు చేపట్టకపోవడంతో ఆగిపోయింది. నేటి ప్రభుత్వం ప్రమోషన్లు, బదిలీల ప్రక్రియ ప్రారంభించడంతో ఎనిమిదేళ్లకు పైగా పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు బదిలీలు అయ్యారు. ఇన్నేళ్లుగా పిల్లలు, వారి తల్లిదండ్రులతో ఆప్యాయంగా మెదులుతూ పిల్లలు బడికి రాకుండా మానేస్తుంటే వారి ఇళ్లకు వెళ్లి నచ్చచెప్పి తీసుకువచ్చేది. బడిలో విద్యాబుద్ధులు నేర్పుతూ, మధ్యాహ్న భోజనం విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపిండంతోపాటు విద్యార్థులకు క్రీడలు, పాటలు, కోలాటం, సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు నవోదయ, మోడల్ స్కూల్ పరీక్షలు రాయించడం, పాఠశాల విద్యా కమిటీ సమావేశంలో ప్రత్యేక శ్రద్ధ వహించి సుమారు 50 మంది పేరెంట్స్‌ను హాజరు పర్చడం గొప్ప విషయంగా భావించవచ్చు. పాఠశాల సమయానికి మించి అదనంగా పాఠాలు బోదిస్తూ గ్రామంలో విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులతో మమేకమై పాఠశాలను అభివృద్ధి చేయడంతో కీలక పాత్ర పోషించారు. అదేవిధంగా విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పెన్నులను కొనిస్తుండేవారు. ఈ క్రమంలో టీచర్లు బదిలీ అవుతున్నారనే విషయాన్ని తెలుసుకున్న పాఠశాల విద్యార్థులంతా వారి దగ్గరకు వెళ్లి సార్ మీరు పోవద్దూ, మీరు వెళ్తే మేము బడికి రాలేమంటూ దుఃఖసాగరంలో మునిగిపోయారు. పిల్లలు తనపై పెంచుకున్న ప్రేమకు ఉపాధ్యాయులు కన్నీళ్లు పెట్టుకున్నారు. విషయం తల్లిదండ్రులకు తెలియడంతో వారంతా బడికి చేరుకున్నారు. పిల్లలు టీచర్ల ను తలుచుకుంటూ రోదిస్తున్న తీరు చూసి తల్లిదండ్రులు సైతం కన్నీళు పెట్టుకున్నారు. ఉపాధ్యాయులు పాఠశాలకు విద్యార్థులకు చేసిన సేవలను గుర్తు చేస్తూ బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులను సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు అందే అశోక్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ తోళ్ల రాజేశ్వరి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి వారి సేవలను అభినందించారు.

# ఆడపిల్ల జీవితం ఇంతేనా

సోమవారం తరువాయి

కడుపు మొత్తం నీటితో ఉబ్బిపోయి, నీరు కృత్రిమ పద్ధతిలో తీయవలసి వచ్చేది. ఆ ప్రక్రియ చాలా బాధాకరంగా ఉంటుంది.
'ఇక ఈ వ్యాధిని భరించే శక్తి, ఆ నొప్పి తట్టుకునే శక్తి నాకు లేదు' అంటూ 'నాకు మెర్సీకిల్లింగ్ కావాలి' అని ప్రాధేయపడేవాడు.
కానీ చూస్తూ చూస్తూ అలా ఎవరూ ఒప్పుకోలేదు.
తండ్రికి బాగోలేదు అని చూడడానికి వెళ్లిన సుజాత, ఆమె భర్త ఇంటికి వెళ్లేసరికి ఇంటి తలుపులు దగ్గరగా వేసి ఉన్నాయి.
లోపలికివెళ్లి చూసేసరికి రక్తపు మడుగులో పడి ఉన్నాడు సుజాత తండ్రి.
పీక కోసుకున్నట్టు స్పష్టంగా తెలుస్తోంది. ప్రథమచికిత్స అందిస్తూనే అంబులెన్సు కి కాల్ చేసాడు విజయ్.
పది నిముషాలకి వచ్చిన అంబులెన్సు లో హాస్పెటల్ కి తీసుకువెళ్తుండగా, కూరల బ్యాగ్ తో ఇంటికి వచ్చిన సుజాత తల్లి వనజతో కలిసి , అన్నీ అక్కడే పడేసి హాస్పిటల్ కి ఆఘ మేఘాల పై చేరుకున్నారు.
ఇది అసలు ఎవరూ ఊహించని ఘటన కావడంతో ఎవరికీ గుండె దడ తగ్గలేదు.
డాక్టర్ కుట్లువేసి, మెడిసిన్ ఇచ్చి, నయం చేసినా..
అలా కోసుకోవడం చట్టరీత్యా నేరం కాబట్టి పోలీస్ లు ఇంటికి రావడం, విజయ్ ని స్టేషన్ కి రమ్మనడం లాంటివి జరగడం... విజయ్ మనసులో బాధతో నిండిన కోపానికి తెర లేపింది.
ఆనాటి నుండీ విజయ్ ప్రవర్తనలో మార్పు వచ్చింది.
"ఇంత మంది బంధువులు, అయిన వాళ్లు, నేను, అందరం ఆర్థికంగా ఆదుకుంటున్నా కూడా... ఇలాంటి పిరికి పనీ ఏమిటి?
ఆయన వల్ల ఎప్పుడూలేనిది నేను పోలీస్ స్టేషన్ కి వెళ్లాల్సి వచ్చింది.! "
అంటూ సుజాత మొహమ్మీదే చాలా సార్లు అనేస్తున్నాడు.
అదే సుజాత మనసుని క్షోభ కు గురించేస్తోంది.!
ఇప్పుడు కూడా తమ్ముడి ఉపనయనం ఉంది కాబట్టి ఊరు పంపిస్తున్నాడే కానీ, తన తండ్రికి చివరి రోజులు అని కాదు. ఒక పూట అయినా వెళ్ళడానికి, తల్లి దగ్గర ఉండడానికి ఒప్పుకున్నాడు అదే చాలు అనుకుంటూ ఉండిపోయింది సుజాత.
అలా సాయంత్రం అయింది. విజయ్ వచ్చి, ఊరు వెళ్ళడానికి బస్సు ఎక్కించాడు. మనసంతా బాధతో మెలిపెట్టేస్తోంది సుజాతకి.
" నాకు చాలా కష్టంగా ఉంది. నా పుట్టింటికి నేను వెళ్ళడానికి స్వేచ్ఛలేదు. ఒక్క పూట మాత్రమే, అది కూడా రాత్రిళ్ళు ఉండడానికి మాత్రమే ఒప్పుకుంటారా?
ఇదే సమస్య అతని తండ్రికి వస్తే...!" అని మనసులోనే బాధపడుతూ...తన తలరాత ఇంతే అని సర్దిచెప్పుకుంటూ... ఎప్పటికో నిద్రలోకి జారుకుంది సుజాత.
కదిలే బస్సు.. కాలానికి మల్లె ఆగకుండా.. ఆమెతో పాటే ఆమె బాధను కూడా మోస్తూ... ముందుకు సాగిపోయింది.
తెలవారుతూనే అత్తవారి ఊరు చేరుకుంది సుజాత. ఆమె మరిది వచ్చి ఆమెను ఇంటికి తీసుకువెళ్ళాడు.

ఎప్పటిలాగే ఆమెకు ఈపూటా ఏ ఆదరణ లేదు.
ఇంటికి రాగానే అత్త, మామల కాళ్ళకి దండం పెట్టి, అత్తగారు చెప్పిన పనులన్నీ చేస్తూ పగలు వెళ్ళబుచ్చింది.
రాత్రి భోజనాలు కూడా సిద్ధం చేసి పెట్టి , పుట్టింటికి బయలుదేరింది.
అరగంట ప్రయాణం తరువాత పుట్టి పెరిగిన ఇంటికి చేరింది.
ఆఖరి రోజులలో తండ్రి పడుతున్న దీనావస్థ, తల్లి చేస్తున్న సపర్యలు చూస్తూ.. మౌనంగా రోదించింది సుజాత.
ఆ పూట అంత ఆ తల్లి కూతుర్లు.. ఆ పెద్దాయన మంచం దగ్గరే కూర్చుని, వారి పేదరికపు,దీన స్థితి కి తోడైనా అనారోగ్యం గురించి బాధపడుతూ...
వారి కష్టాన్ని కన్నీటి రూపంలో కరిగించుకుంటూ.. ఆ రాత్రిని కరింగించారు.
వారి బాధ నేను చూడలేనంటూ...
చంద్రుడు బాధాతప్త హృదయుడై..
మబ్బులను కౌగాలించుకుని ఏడుస్తూ...
సూర్యుడ్ని ముందుకు తోసాడు.
తెలవారంగానే.. మళ్ళీ అత్తింటికి వెళ్ళిపోవాలి కదా...
తన కోడలి బాధ్యత నెరవేర్చందుకు వెళ్ళిపోయింది.
అలా పగలు అత్తింట్లో చాకిరీ చేసి, రాత్రి పూట పుట్టింట్లో సాయంగా, తల్లికి ధైర్యంగా .. తండ్రి చివరి రోజులని గడిపింది సుజాత.
విజయ్ శెలవు పెట్టుకుని ఊరు వచ్చాడు.
ఈ నాలుగు రోజులుగా... సుజాత పడుతున్న మానసిక వేదన, అతని మనసు కూడా కరిగిందేమో...
సుజాతను పుట్టింట్లో వదిలిపెడితూ....
" నువ్వు మీ నాన్నగారి దగ్గరే ఉండు. ఇక్కడి పనులు నేను చూసుకుంటాను ఈ రెండురోజులు.
అవతల ఎల్లుండి పెళ్ళికొడుకుని చేసే టైం కి అక్కడికి వద్దువుగాని.!" అని చెప్పేసరికి ఆ తల్లి కూతుర్ల మొహంలో సంతృప్తి కనిపించింది విజయ్ కి.
ఆ రెండు రోజులు తండ్రికి సపర్యలు చేసుకుంటూ.. తల్లికి సాయంచేస్తూ గడిపింది సుజాత.
ఇక ఆ రోజూ రానే వచ్చేసింది.
తల్లితండ్రుల వంక బాధగా చూసి, తండ్రి పక్కనే కూర్చుని,
" నేను మళ్ళీ వస్తా...నువ్వు జాగ్రత్త నాన్న.!' అంటూ ఉంటే...
అప్పటికే మాటలు కోల్పోయిన ఆ తండ్రి కంట కన్నీటి రూపంలో సమాధానం వచ్చింది. అయినా గుండె రాయి చేసుకుని, పెద్ద కోడలిగా తన బాధ్యత నెరవేర్చందుకు, మరిదిని ఒడుగు పెళ్ళికొడుకుని చేసేందుకు అత్తారింటికి వెళ్ళింది సుజాత.



విజయ్ తప్ప.. మిగతా అందరూ ఆమెను ఒక దోషిగా చూసారు." మరిది ఒడుగు పెట్టుకుని పుట్టింట్లో కూర్చుంది పెద్ద కోడలు మళ్లీను...!" అంటూ దెప్పిపొడుపు మాటలు మాట్లాడుతూనే ఉన్నారు.
" నువ్వు వాళ్లెవరిని పట్టించుకోకుండా ధైర్యంగా ఉండు సుజాత.! నీ భర్త ని నేనే చెప్పాను. నిన్ను అక్కడే ఉండమని. ఈ ఒడుగు అయిపోయాక నీకు కావాల్సినన్ని రోజులు మీ నాన్న గారికి సపర్యలు చేసుకుందువుగాని. నీ భర్తని నేనే చెప్తున్నా.. అడ్డమైనవాళ్ల మాటలు నువ్వు పట్టించుకోకు. మామయ్య గారంటే నాకు కూడా ఇప్పుడు కోపం లేదు.! నీతో కఠినంగా ప్రవర్తించిందుకు క్షమించు.!" అంటూ ధైర్యం చెప్పాడు విజయ్.
అలా ఆరోజు విజయ్ తమ్ముడిని ఒడుగు పెళ్ళికొడుకుని చేసింది సుజాత.
పేరంటం అంతా చాలా చక్కగా జరిపించింది ఆ ఇల్లాలు. మధ్యాహ్నం అందరి భోజనాలు అయ్యాక, సుజాత మనసు ఏదో కీడుని సంకించడం మొదలుపెట్టింది. ఏదో తెలియని బాధ, దిగులు ఆమెను చుట్టు ముట్టింది.
విజయ్ ఆమె పరిస్థితి అర్థం చేసుకుని ఆమెను ఓదార్చసాగాడు. ఇంతలో ఆమె ఫోన్ మ్రోగింది. ఆ రింగ్ ఆమె గుండె వేగం పెంచేసింది. డిస్ప్లే లో ఉన్న పేరు చూసి,
" అమ్మ.. ఫోన్ చేస్తోంది. మా నాన్న కి ఏమి కాలేదు కదా..!" అంటోంది.
కానీ కాల్ లిఫ్ట్ చేయలేకపోతోంది.
ఆమె చేతులు వణికి పోతున్నాయి.
సుజాత చేతిలో నుండీ,విజయ్ ఫోన్ తీసుకుని ఆన్ చేయగానే.. అతని కన్నుల వెంబడి నీరు... సుజాత గుండెను ముక్కలు చేసేస్తోంది.!
అతను ఫోన్ కట్ చేసి...
సుజాతను దగ్గరకు తీసుకుని.. "మీ నాన్నగారు... ఇకలేరు.!" అని చెప్పాడు.
ఆ క్షణం సుజాత కుప్పకూలిపోయింది. ఆమెకు అంతా శున్యం లా కనిపించింది. శోకంతో గుండె బ్రద్దలైపోతోంది.



"ఈ కష్టం నేను భరించలేను..! నాన్న లేరు అంటే నాకు చాలా కష్టంగా ఉంది.!" అంటూ గుండెలవిసేలా ఏడుస్తోంది.
" అయ్యో.. అయ్యో.. నిండు ఇంట్లో ఇలా ఏడవకూడదు అమ్మాయ్.! బుజ్జి గాడిని ఒడుగు పెళ్ళికొడుకుని చేసాం కదా..! మీకు పక్షిణి. ఇక నువ్వు, నీ మొగుడు ఇక్కడ ఉండకూడదు. నీ పుట్టింటికి వెళ్ళు. ఒడుగు సంగతేదో మేమే అఘోరిస్తాం..!" అంటూ నిష్ఠురంగా మాట్లాడింది ఒక పెద్దావిడ ( వయసులో మాత్రమే )
అసలే తండ్రిని కోల్పోయిన బాధలో ఆ మాటలు సుజాత మనసుని ఛిద్రం చేసాయి.
బాధగా భార్యని పుట్టింటికి తీసుకువెళ్ళాడు విజయ్.
గుమ్మంలో కాలు పెట్టగానే....
"నీ తండ్రి చచ్చిపోతాడు అని తెలిసినా.. అత్తింటి వైభవం మరిగి... పండగ చేసుకునేందుకు పోయావా..?" అన్నారు పుట్టింటి బంధు గణం.!
తన తప్పులేకుండా... రెండు కుటుంబాల ముందూ అపరాధిలా నిలబడింది సుజాత..
""""ఆడపిల్ల జీవితం ఇంతేనా...!? ఈ కష్టం పగ వాడికి కూడా రాకూడదు.!"""" అంటూ..తండ్రీ శవంపై పడి ఏడుస్తూ...

**రమ్య నముడూరి. నేనొక గృహిణిని**
**మాది తూర్పు గోదావరి జిల్లా, ముక్కామల గ్రామం.**

# వైద్య వృత్తి పవిత్రం... వైద్యులు ప్రాణదాతలు



వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకుని వైద్య శాస్త్రానికి వందనం
డాక్టర్స్ డే అనేది సమాజానికి వైద్యులు చేస్తున్న అమూల్యమైన సేవలను గుర్తించడానికి ప్రత్యేకమైన రోజు. ఈ రోజు ప్రాణాలను కాపాడటానికి మరియు ప్రజారోగ్యాన్ని మెరుగుపరచడానికి అవిశ్రాంతంగా,అంకితభావంతో పనిచేసే వైద్య నిపుణులు, ఫార్మాసిస్టుల నైపుణ్యాన్ని, వారి ఓపికను గౌరవించే రోజు. ఇది మన ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో దాన్నిమెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తున్న వారికి కృతజ్ఞతలు తెలియజేయాల్సిన సమయం. మొట్టమొదటిగా డాక్టర్స్ డే ని మార్చి 30, 1933 న యునైటెడ్ స్టేట్స్‌లో జరుపుకున్నారు. డాక్టర్ క్రాఫోర్డ్W. లాంగ్ సర్జరీలో జనరల్ అనస్థీషియాను మొదటిసారిగా ఉపయోగించిన వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని డాక్టర్స్ డే ని ఎంచుకున్నారు. తరువాత ఈ ముఖ్యమైన రోజును జరుపుకోవడానికి వివిధ దేశాలు తమ స్వంత తేదీలను పాటిస్తున్నాయి. భారతదేశంలో మాత్రం ప్రతి సంవత్సరం జూలై 1న డాక్టర్స్ డేగా జరుపుకుంటారు. ప్రఖ్యాత వైద్యుడు, ఫ్రీడమ్ ఫైటర్ మరియు పశ్చిమ బెంగాల్ రెండవ ముఖ్యమంత్రి అయిన డాక్టర్ బిధాన్ చంద్ర రాయ్ జన్మదిన మరియు వర్ధంతిని పురస్కరించుకుని ఈ తేదీని ఎంచుకున్నారు. వైద్య రంగానికి డా. రాయ్ చేసిన సేవలు మరియు సమాజానికి ఆయన చేసిన ఆదర్శప్రాయమైన సేవ భారతీయ ఆరోగ్య సంరక్షణపై చెరగని ముద్ర వేసింది. ఆయన వారసత్వం దేశవ్యాప్తంగా ఉన్న వైద్య నిపుణులకు స్ఫూర్తిదాయకం.



సమాజ శ్రేయస్సుకు వైద్యులు ఎంతో అవసరం వారి పాత్ర వ్యాధులను నిర్ధారించటమే కాదు, చికిత్స చేయటమే కాదు అంతకు మించి ఉన్నాయి. ఈ సమాజంలోని ప్రజలకు చిన్న చిన్న జబ్బుల నుండి ప్రాణాంతక వ్యాధుల వరకు అనేక రకాల అనారోగ్య పరిస్తుతులను గుర్తించి చికిత్స చేస్తారు. అంతేకాకుండా రోగులకు ఆరోగ్యకరమైన జీవనశైలి యొక్క ప్రాముఖ్యతను వైద్యులు అవగాహన కల్పిస్తారు. అంతేకాకుండా వారు తదుపరి తరం వైద్య నిపుణులు అయిన జూనియర్ డాక్టర్లకు కూడా శిక్షణ ఇస్తారు. చాలా మంది వైద్యులు వైద్య పరిశోధనలలో కూడా నిమగ్నమై, వైద్య శాస్త్రం పురోగతికి దోహదపడుతున్నారు. ఈ ప్రయోగాల వలన కొత్త రకం వైద్య చికిత్సలు, మెరుగైన వ్యాధి నిర్ధారణ జరిగి వాటి గురించి మంచి అవగాహనకు దారితీస్తుంది.
ఈ సందర్భంగా వైద్యులు ఎదుర్కుంటున్న సవాళ్లు కూడా మనం చర్చించాలి, తెలుసుకోవాలి. ముఖ్యంగా పనిభారం మరియు ఒత్తిడి, సీసనల్ వ్యాధులు ప్రబలే సమయంలో రోగుల ఒత్తిడి ఎక్కువగా ఉండటం వలన ఎక్కువ గంటలు పని చేయటం వలన వారికి అధిక స్థాయి ఒత్తిడికి దారితీస్తుంది. అంతేకాకుండా రోగి ఆరోగ్యం తాలూకు కీలకమైన నిర్ణయాలు తీసుకునే బాధ్యత వలన వత్తిడి ఎక్కువగా ఎదుర్కొనవలసి వస్తుంది. మరీ ముఖ్యంగా వైద్యులు అంటు వ్యాధులతో పోరాడడంలో ముందు వరుసలో వుంటారు. కోవిడ్ -19 మహమ్మారిని ఎదుర్కోవటానికి వైద్యులు మరియు ఆరోగ్య సిబ్బంది చేసిన అవిశ్రాంత పోరాటం, ప్రమాదం అని తెలిసినా వారు చూపించిన తెగువ రోగిని వ్యాధి నుండి బయట పడేయటంలో వారు చూపిన కృషిని ఎవరూ మర్చిపోలేరు. ఈ సందర్భముగా మన దేశ ప్రముఖ వైద్యులను మనం స్ఫురణకు తీసుకుంటే డా.దేవి ప్రసాద్ శెట్టి నారాయణ హాస్పిటల్, డా.ప్రతాప్ సి.రెడ్డి అపోలో హాస్పిటల్, డా.నరేష్ ట్రెహాన్ మేదాంత మెడిసిటీ హాస్పిటల్, డా. బి. సోమ రాజు, డా. సి.వి.ఆర్. ప్రసాద్, డా. కాకర్ల సుబ్బా రావు ల కృషి వైద్య రంగం లో కీలకం. ఈ వైద్యులు వారి సంబంధిత రంగాలలో రాణించడమే కాకుండా ఆరోగ్య సేవలను మెరుగుపరచడంలో, వైద్య విద్యను అభివృద్ధి చేయడంలో మరియు పరిశోధన చేయడంలో కీలక పాత్రలు పోషించారు. వారి అంకితభావం, విజయాలు వైద్య సమాజానికి ప్రేరణగా నిలుస్తాయి.

వైద్య శాస్త్రం లో ఇటీవలి పరిణామాలు:
ఇలాంటి వైద్యుల కృషి వలన ప్రపంచ వ్యాప్తంగా ఆరోగ్య సంరక్షణలో ఇటీవలి పరిణామాలు మనం గమనించినట్లయితే ఎన్నో కీలక మార్పులు ఈ సందర్భంగా తెలుసుకోవాలి. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా ముందస్తు వ్యాధిని గుర్తించడం, ఖచ్చితమైన రోగనిర్ధారణలను ప్రారంభించడం ద్వారా ఆరోగ్య సంరక్షణలో విప్లవాత్మక మార్పులు తెచ్చింది. రొమ్ము క్యాన్సర్ గుర్తింపు, ఊపిరితిత్తుల క్యాన్సర్ నిర్ధారణ, వైద్యపరమైన లోపాలను తగ్గించే ఆటోమేటెడ్ పేషెంట్ మానిటరింగ్ సిస్టమ్‌ల కోసం మామోగ్రామ్‌లలో కూడా టెక్నాలజీలు ఉపయోగించబడుతున్నాయి. 3డి ప్రింటింగ్ అనే సాంకేతికం ద్వారా దంత ఇంప్లాంట్లు, ప్రోస్తేటిక్స్, చర్మ కణజాలం మరియు అవయవాలను రూపొందించడానికి ఎక్కువగా ఉపయోగించబడుతుంది. 3డి ప్రింటింగ్ వలన రోగి ఖర్చులను గణనీయంగా తగ్గిస్తాయి. జీన్ ఎడిటింగ్ అనే టెక్నాలజీ వలన మన డీఎన్ఏ కు ఖచ్చితమైన మార్పులను అనుమతించడం ద్వారా జన్యుపరమైన రుగ్మతలు మరియు క్యాన్సర్ మరియు హెచ్ఐవి వంటి వ్యాధుల చికిత్సలో ఈ సాంకేతికత తోడ్పడుతుంది. ఇంటర్నెట్ ఆఫ్ మెడికల్ థింగ్స్ అనే నూతన సాంకేతిక ద్వారా రియల్ టైమ్ పేషెంట్ మానిటరింగ్ మరియు స్మార్ట్ డయాగ్నస్టిక్స్‌ను సులభతరం చేసే కనెక్ట్ చేయబడిన వైద్య పరికరాలను ఇది అనుసంధానిస్తుంది. టెలిమెడిసిన్ ద్వారా కోవిడ్-19 మహమ్మారి పై వైద్యాన్ని వేగవంతం చేసింది. ఈ ఆవిష్కరణలు గ్లోబల్ హెల్త్‌కేర్ యొక్క దిశను మర్చి తక్కువ ఖర్చులో రోగి ఆరోగ్య ఫలితాలను మెరుగుపరచడానికి గణనీయంగా ఉపయోగపడుతున్నాయి అనటంలో ఎటువంటి సందేహం లేదు. 2023 సంవత్సరం డాక్టర్ కటాలిన్ కారికో మరియు డ్రూ వైస్‌మాన్ లకు న్యూక్లియోసైడ్ బేస్ సవరణలకు సంబంధించిన వారి ఆవిష్కరణలు %ఎ=చీూ% వ్యాక్సిన్‌ల అభివృద్ధిలో కీలకమైనవి, ముఖ్యంగా కోవిడ్ -19ని ఎదుర్కోవడానికి ఈ మహమ్మారిని నియంత్రించడంలో ఈ వ్యాక్సిన్‌లు కీలక పాత్ర పోషించాయి.
ప్రపంచవ్యాప్తంగా వైద్యుల యొక్క అంకితభావం, నైపుణ్యాన్ని గౌరవించడానికి వైద్యుల దినోత్సవం ఒక ముఖ్యమైన సందర్భం. ప్రజారోగ్యం వీరి చేతిలో ఉండటం వలన వీరి ప్రాముఖ్యతని మనం ఈ రోజును గుర్తుంచుకొని, అవిశ్రాంతంగా కృషి చేస్తున్న ఈ హీరోలకు మన కృతజ్ఞతలను తెలియజేయాలి. అందుకే "వైద్యో నారాయణో హరి" అనే పదబంధం అక్షర సత్యం అనిపిస్తుంది. ఇక నా విషయానికి వస్తే ఒక రచయితగా నావంతు సమాజ బాధ్యతని గుర్తెరిగి మా ఊరిలో పలుసార్లు ఆరోగ్య శిబిరాలు నిర్వహించి పేదలకు ఉచిత వైద్యం, ఆరోగ్య పరీక్ష ల ద్వారా రోగులకు ఉచితంగా మందులు అందించటం జరిగింది.



**ఇట్లు**
**ఇమ్మడి సంధ్య సతీష్**
**కోదాడ**

# కరుణించే ప్రత్యక్ష దైవం

సృష్టించడం బ్రహ్మకు సాధ్యం. ప్రతి సృష్టి చేయడం మనిషి పని. ప్రకృతి ప్రసాదించిన వరం జీవితం. జీవితం సాఫీగా ఉండాలంటే ఆరోగ్యం సహకరించాలి. వాత కఫ, పిత్త, సమతుల్యత ఉన్నంతవరకు అందరూ ఆరోగ్యవంతులే. నేటి కాలంలో మారుతున్న జీవన విధానాలు, తీసుకునే ఆహారం నీరు కాలుష్యం, ద్వారా అనేక రకరకాల వ్యాధులు వ్యాపిస్తున్నాయి. మనసుకు శరీరానికి వచ్చే అనేక రకాల రోగాల నుండి ఇంట్లో వాళ్ళు చీదరించుకున్న, మనిషికి మనిషి ద్వారా అంటూ వ్యాధులతో వచ్చే వాటికి, అందరూ భయపడుతున్న తరుణంలో, రోగుల మానసిక శారీరక ఆరోగ్యాన్ని కలిగించడానికి ,సాహసం చేసిన వైద్య నారాయణ లకు లోకం ఎప్పుడూ నీరాజనాలు అందిస్తూనే ఉంటుంది.
అటువంటివారిని ఎప్పుడూ గుర్తిన్ చుకునేలా వారికోసం ఒక ప్రత్యేక రోజును జరుపుకుంటుంది. "డాక్టర్ "అనే పదం లాటిన్ మూల పదం "డో సరే" నుండి వచ్చింది. దీని అర్థం బోధించడం. 1933లో జార్జియాలోని విండర్లో మొదటిసారిగా వైద్యుల దినోత్సవాన్ని జరుపుకున్నారు. అధికారిక నేషనల్ డాక్టర్స్ డే యు డోరా బ్రౌన్ ఆల్మండ్ వైద్యులకు గ్రీటింగ్ కార్డులను పంపడం ద్వారా మరియు గడిచిన వైద్యుల సమాధులపై పువ్వులు వేయడం ద్వారా ఈ సంప్రదాయాన్ని ప్రారంభించింది. ఐఎంఏ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సిఫారస్ మేరకు 1991లో తొలిసారిగా భారతదేశంలో జాతీయ వైద్యుల దినోత్సవం జరుపుకున్నారు. వైద్యుడు మరియు రాజనీతిజ్ఞుడు అయినా డాక్టర్ బిధాన్ చంద్ర రాయ్ చేసిన సేవలను స్మరించుకునే మార్గంగా ఈరోజు స్థాపించబడింది. యాదృచ్ఛికంగా డాక్టర్ బిధాన్చంద్ర రాయ్, జన్మదినం జూలై 1 1882, మరణం జూలై 1 ,1962. సమాజం పట్ల వైద్య నిపుణులు చేస్తున్న, సేవలను గుర్తించడానికి, మరియు వారి అంకిత భావాన్ని ప్రశంసలను తెలియజేయానికి ఈరోజు ఒక ప్రత్యేక అవకాశం. ఢిల్లీలో ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఏఐ ఎమ్మెస్‌ను) స్థాపించడానికి కూడా అతను బాధ్యత వహించాడు.




**జాతీయ వైద్యుల దినోత్సవం థీమ్ 2024:** హీలింగ్ హాండ్స్, కేరింగ్ హాట్స్'కరుణానిబద్ధతను పెంచుతుంది. ఇది వైద్యుల ద్వంద్వ పాత్రల ను, లైఫ్ సేవర్లుగా మరియు ఆశలు ఇచ్చే వారిగా జరుపుకుంటుంది. శారీరక గాయాలను నయం చేసే ఆత్మను ఉద్ధరించే వైద్య నిపుణుల కరుణ మరియు అవిశ్రాంత ప్రయత్నాలను ఇది ఎత్తిచూపుతుంది." వారు చీకటి సమయంలో వారి రోగులకు మరియు కుటుంబాలకు ఆశా మరియు ధైర్యాన్ని ఇస్తారు.
జాతీయ వైద్యుల దినోత్సవం 2024 స్టెతస్కోప్ కు మించిన పని మరియు నిబద్ధతతో పాటు వైద్యశాస్త్రం యొక్క కళ. రెండింటిని ప్రతిబింబించే రెండింటినీ ప్రతిబింబించే, ఈ అంకిత భావం గల వ్యక్తులను గౌరవిద్దాం. వైద్యుల సాటిలేని సహకారాన్ని గౌరవించేమే కాకుండా వారు పోరాడే అన్ని అద్భుతమైన యుద్ధాలు వారు నిర్వహించే ప్రమాదకర ఆపరేషన్లు, మరణశయ్య పై ఉన్న రోగులను నయం చేయడం వంటివి వాటికి సంబంధించిన వేడుక కూడా.

**వైద్య సంఘంపై ప్రభావం:**
ఇది వైద్యుల సంఘంపై అపార ప్రభావం ఉంటుంది. వారిలో ధైర్యాన్ని పెంచుతుంది. ప్రజల పట్ల అవగాహన పెంచుతుంది. వృత్తిపరమైన గుర్తింపు వైద్యులను రాణించేలా ప్రేరేపిస్తుంది. ఆరోగ్య సంరక్షణ వ్యవస్థలకు మరియు సమాజానికి ప్రయోజనం చేకూరుస్తుంది.

**వైద్యుల దినోత్సవ కోట్స్:**
కొన్నిసార్లు నయం చేయడానికి, తరచుగా ఉపశమనం పొందడానికి, ఎల్లప్పుడూ ఓదార్చడానికి,"బిహిపో్ప క్రేట్స్. వైద్యం యొక్క కళ, ప్రకృతి నుండి వచ్చింది. వైద్యుడు నుండి కాదు. అందువల్ల వైద్యుడు ప్రకృతి నుండి ఓపెన్ మైండ్ తో ప్రారంభించాలి.
పారాసెల్సస్ : మెడిసిన్ ఒక కళ. ఎక్కడ ప్రేమించబడుతుందో అక్కడ మానవత్వం పై ప్రేమ కూడా ఉంటుంది. మంచి వైద్యుడు వ్యాధికి చికిత్స చేస్తాడు. గొప్ప వైద్యుడు వ్యాధి ఉన్న రోగికి చికిత్స చేస్తాడు.బివిలియం వొస్లర్ "మనల్ని ఆరోగ్యంగా మరియు సురక్షితంగా ఉంచడానికి కష్టపడి పని చేస్తున్నా వైద్యులందరికీ వైద్య దినోత్సవ శుభాకాంక్షలు". మానసిక ఆరోగ్య సమస్యలను పరిష్కరించడం రోగనిర్ధారణ చేయడం చికిత్స చేయడంమరియు నిరోధించడం కోసం, వైద్యులు తమ జీవితాలను అంకితం చేస్తారు, ఒక వ్యక్తి చిన్న చిన్న వైద్య సమస్యలతో కూడా బాధపడుతున్నప్పుడు వారి మొదటి సంప్రదింపు తరచుగా వైద్యునితో ఉంటుంది. భారతదేశ ఆరోగ్య సంరక్షణ వ్యవస్థను గణనీయంగా రూపొందించిన దురదృష్ట గల నాయకుడు.
ఆరోగ్యం ద్వారా జాతీయ స్వేచ్ఛ కోసం దృష్టి. "స్వరాజ్"లేదా వలస రాజ్యాల నుండి స్వాతంత్రం సాధించడం సాధ్యం కాదని ,డాక్టర్ రాయి ధృఢంగా విశ్వసించారు. అందువల్ల అతను ఆరోగ్యకరమైన మనసు, మరియు శరీరాన్ని పొందాలని, భారతీయులను ప్రోత్సహించాడు. ముఖ్యమైన వైద్య సంస్థలను స్థాపించడంలో సహాయం. డాక్టర్ రాయ్ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ మరియు మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా వంటి గౌరవనీయమైన వైద్య సంస్థలను స్థాపించడంలో కీలక పాత్ర పోషించారు. అదే సమయంలో 1939 నుండి 1945 వరకు అధ్యక్షుడిగా కూడా పనిచేశారు. కోల్కతాలో చిత్తరంజన్ సేవా సదన్ ఔ దాపూర్ టీబీ హాస్పిటల్ ,విక్టోరియా ఇన్స్టిట్యూషన్స్ ,కమల నెహ్రూ హాస్పిటల్ తో సహా అనేక సౌకర్యాలను నెలకొల్పడంలో, కీలక పాత్ర పోషించారు. 1926లో పిల్లల కోసం సేవాసదన్ ఏర్పాటు చేశారు.

**డాక్టర్స్ డే కార్యక్రమం:**
500-300 BC గ్రీకు దేవతలకు వారి వైద్య విధానం నైతిక సూత్రాలను సమర్థిస్తుందని తొలి వైద్యులు వాగ్దానం చేశారు.
1400BC: దిశార్టర్ ఆక్స్ఫర్డ్ ఇంగ్లీష్ డిక్షనరీ మూడవ ఎడిషన్ "వైద్యుడు" అనే పదాన్ని జోడించింది". 1982 మొదటి (విజయవంతమైన కృత్రిమ గుండె చికిత్స). డాక్టర్ విలియం డ్రైవిస్ 7 చికిత్స తర్వాత మానవ శరీరంలోకి కృత్రిమ గుండెను విజయవంతంగా చేశారు. 1849 మొదటి మహిళా డాక్టర్ ఎలిజబెత్ బ్లాక్ వెల్ జెనీవా మెడికల్ కాలేజీ నుంచి డిగ్రీ పట్టా పొందారు.

**ఆరోగ్యంగా ఉండడానికి:**
వైద్యులు రోగనిర్ధారణ చేయడం, మరియు రోగులకు మెరుగైన అనుభూతిని అందించడం ఇష్టపడినప్పటికీ, పుష్కలంగా నీరు తాగండి, వ్యాయామం చేయండి, సమ తుల్య భోజనం చేయండి.
మనకు నిత్య జీవితంలో, నేటి కాలంలో, ఒక కుటుంబ సభ్యులుగా, వైద్య సేవలు అందించిన వైద్య నారాయణులందరికీ ప్రత్యేక శు భాకాంక్షలు అందించండి. వారి సేవలను తరించండి.



**ఉషారాణి, ఇబ్రహీంపట్నం.**

జనంసాక్షి
www.janamsakshi.org
మంగళవారం 02 జులై 2024 తెలంగాణ



# పోలీస్ గ్రీవేన్స్ డే లో ఫిర్యాదులను పరిశీలన

## జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్

**నల్గొండటౌన్, జులై 01(జనంసాక్షి)**
ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 35 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించి తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ రోజు వచ్చిన పిర్యాదులు భూ సమస్యలు,వృద్దులు, భార్య భర్తల మధ్య విభేదాలు, ఫైనాన్స్ సమస్యల పైన పిర్యాదులు రావడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజావాణి లో ప్రజా సమస్యల పట్ల అధిక ప్రాధాన్యత ఇస్తూ బాదితుల ప్రతి సమస్య కు స్పందిస్తూ పరిస్కరించే విదంగా కృషి చేయాలని, ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో ఫ్రెండ్లీ పోలీసింగ్ విదానాన్ని అమలు పరుస్తూ వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని, ఫిర్యాదుదారునికి భరోసా,నమ్మకం కలిగించాలని అన్నారు. ఎవరైనా చట్టవ్యతిరకమైన చర్యలు చేస్తూ శాంతి భద్రతలకు భంగం కలిగించే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని అన్నారు. బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తూ తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

# అంబేద్కర్ రాజ్యాంగంతోనే ప్రత్యేక తెలంగాణ ఏర్పడింది

**మామిళ్ళగూడెంలో అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరణలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి**



**నల్గొండరూరల్, జులై 01(జనంసాక్షి):**
భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగంతోనే ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సాధ్య పడిందని రాష్ట్ర రోడ్లు,భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు.నల్గొండ పట్టణ పరిధిలోని మామిళ్లగూడెం ఎస్సీ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని మిర్యాలగూడ ఎమ్మెల్యే భత్తుల లక్ష్మారెడ్డి, నల్గొండ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాసరెడ్డి,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్,జడ్పిటిసి వంగూరి లక్ష్మయ్యతో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పదేళ్ల తెలంగాణ ప్రభుత్వ హాయంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని విమర్శించారు. కెసిఆర్ ప్రభుత్వం మాటలతో ప్రజలను మోసగించిందని ధ్వజమెత్తారు.కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే ఇందిరమ్మ ఇల్లు కట్టుకోవడం జరిగిందని తెలిపారు.మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని, మామిళ్ళ గూడెంను అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు.ఇల్లు లేని వారందరికీ ఇల్లు, నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తానని, కాలనికి సీసీ రోడ్డు వేయిస్తానని మంత్రి స్పష్టం చేశారు.ఈ సందర్భంగా రామగిరి అనిత ఇద్దరి పిల్లల చదువుల కోసం మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి రూ50,000 ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలోవార్డ్ కౌన్సిలర్ కంకణాల లక్ష్మమ్మ, వార్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దండంపల్లి వెంకన్న , మాజీ సర్పంచ గుజ్జుల జనార్దన్ రెడ్డి, దాసరి శంకర్, విగ్రహ నిర్మాణ కమిటీ అధ్యక్షుడు దాసరి విజయ్, ఉపాధ్యక్షులు మర్రి పరమేష్, ప్రధాన కార్యదర్శి దాసరి శ్రీకాంత్, ఉప కార్యదర్శి మేకల పరశురాం, కోశాధికారి యానక రమేష్, ఎగ్జిక్యూటివ్ మెంబర్లు మేకల మురళి, నల్లమల్ల మహేష్, సభ్యులు దాసరి ప్రశాంత్, దాసరి యశ్వంత్, మెట్టు వినయ్, దాసరి శ్రవణ్, నీరుడు వైష్ణవ్ తోపాటు దండంపల్లి పరశు రాం, కాంపల్లి కృష్ణ , ఉగ్గం నరసింహ, జానీ సయ్యద్, చిత్రం కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా అర్జీలపై సత్వరమే స్పందించాలి

**రెవెన్యూ డివిజన్ మండల కార్యాలయాల్లో ప్రజావాణి నిర్వహించాలి**

**నిరంతరం పారిశుద్ధ్య పనులు చేపట్టాలి - జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్**



**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** ప్రజావాణిలో ప్రజలు అందజేసిన అర్జీలను తక్షణమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన ప్రజా వాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బిఎస్.లతతో పాల్గొని అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజావాణిలో డివిజన్, మండల స్థాయిలో ప్రజలు వివిధ సమస్యలపై చేసుకున్న దరఖాస్తులలో పరిష్కారం కాని దరఖాస్తుదారునికి ఎందుకు చేయలేకపోయామో వివరాలు తెలుపాలని పేర్కొన్నారు.వ్యవసాయ సీజన్ మొదలైనందున రైతులకు వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులు నిరంతరం రైతులకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. చివ్వెంల మండలం మున్యానాయక్ తండాకు చెందిన దివ్యాంగురాలు ధరావత్ పద్మ రెండు పడకల ఇల్లుకై దరఖాస్తు పట్టుకొని ఉండగా స్వయంగా ఆమె దగ్గరకు వెళ్లి దరఖాస్తును స్వీకరించారు. ప్రజావాణిలో రెవెన్యూ శాఖకు 67 దరఖాస్తులు, డిపిఓకు 6, ఇరిగేషన్ 5, డిఆర్డీఓకు 4, మెడికల్ 4, ఇతర శాఖల దరఖాస్తులు 21, మొత్తం 107 దరఖాస్తులు అందాయని పేర్కొన్నారు. ప్రజావాణి కార్యక్రమం చాలా ముఖ్యమైనదని, అధికారులు అశ్రద్ధ వహించకుండా సమస్యలను వెంటనే పరిష్కరించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో డిఎఫ్ఓ సతీష్ కూమార్, జడ్పి సిఈ.ఓ అప్పారావు, డిఆర్డీఓ పిడి మధుసూదన్ రాజు, డిపిఓ సురేష్ కుమార్, సిపిఓ కిషన్, డిఎంహెచ్వో డాక్టర్ కోటా చలం, డిటిడిఓ శంకర్, డిఈఓ అశోక్,వివిధ శాఖల అధికారులు, అర్జీదారులు తదితరులు పాల్గొన్నారు.

# త్వరలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరు

**ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**



**పినపాక, జూలై 01(జనం సాక్షి):**
జర్నలిస్టులకు ఇంటి స్థలాలు ఇవ్వాలని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును పినపాక జర్నలిస్టులు కోరారు. సోమవారం పినపాక పర్యటనకు వచ్చిన ఆయనకు జర్నలిస్టుల సంఘం ఆధ్వర్యంలో సీనియర్ జర్నలిస్టులు వినతిపత్రం అందించారు. ఎమ్మెల్యే పాయం సానుకూలంగా స్పందించి త్వరలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.

# మనిషిని మనిషి దోపిడీ చేసే వ్యవస్థ పోవాలి, సమ సమాజం స్థాపించాలి

**నల్గొండ, జులై 01(జనంసాక్షి)**
తరతరాలుగా సమాజంలో అసమానతలు సృష్టిస్తూ మనిషిని మనిషే దోపిడి చేసే వ్యవస్థ పోవాలి సమ సమాజ స్థాపన జరగాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి అన్నారు.నల్లగొండ నియోజక వర్గ స్థాయి రాజకీయ శిక్షణ తరగతులు నల్లగొండ ఎఫ్ సి ఐ ఫంక్షన్ హాల్ లో జరిగినవి. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి,సిపిఎం రాష్ట్ర నాయకులు మిరియం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ దేశంలో నేటికీ కూడు, గూడు, నీడ, లేని ప్రజలు ఉన్నారని ప్రజలందరికీ సమాన అవకాశాలు కల్పించి భూమిలో వాటా పనికి తగ్గ వేతనంకై పోరాడుతామని తెలిపారు. నేడు కేంద్రంలోని బిజెపి పాలకులు దోపిడీదారులకు పెట్టుబడిదారులకు ఈ దేశ సంపదను కారుచౌకగా కట్టబెట్టి మానవ శ్రమను దోపిడీ చేయుటకు అవకాశం కల్పిస్తుందని అన్నారు. కులం పేరా మతం పేరా మనుషుల మధ్య చీలికలు సృష్టిస్తూ యదేచ్ఛగా తమ స్వార్థ రాజకీయాలు నడుపుతుందని విమర్శించారు. ప్రజలు చైతన్యవంతమై పోరాడి ఈ విధానాలను మార్చాల్సిన అవసరం ఉందని ఏకైక మార్గం మార్క్సిస్ట్ సిద్ధాంతమే పరిష్కార మార్గమని అన్నారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని కార్మికులకు శ్రమకు తగ్గ వేతనం వ్యవసాయ కార్మికులకు సరియగు వేతనాలు అందించాలని అన్నారు. ప్రజలు పెద్ద ఎత్తున పోరాటంలోకి రావాలని తెలియజేశారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయకుంటే పెద్ద ఎత్తున ఉద్యమాలు ప్రజా పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. ఉదయం పూట రాజకీయ శిక్షణ మిరియం వెంకటేశ్వర్లు కమ్యూనిస్టు ఉద్యమ చరిత్ర బోధించారు. మధ్యాహ్నం సిపిఎం రాష్ట్ర నాయకులు సోమయ్య పార్టీ ప్రజాసంఘాల నిర్మాణం బోధించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున, సయ్యద్ హాశం, పాలడుగు ప్రభావతి, జిల్లా కమిటీ సభ్యులు ఎండి సలీం, దండెంపల్లి సత్తయ్య నన్నూరి వెంకట రమణారెడ్డి, తుమ్మల పద్మ, కొండ అనురాధ, మండల కార్యదర్శి మన్నెం బిక్షం, కందుల సైదులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లందు ఏరియా బొగ్గు ఉత్పత్తి వివరాలు..

**వెల్లడించిన జిఎం జాన్ ఆనంద్..**



**ఇల్లందు, జూన్ 1 (జనంసాక్షి):**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు ఏరియా జిఎం కార్యాలయంలో ఈ సోమవారం రోజు ఏర్పాటుచేసిన సమీక్షా సమావేశంలో జూన్ నెల బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత వివరాలను ఏరియా జి.యం జాన్ ఆనంద్ తెలిపారు. జూన్-2024 నెలకు నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి 2.77 లక్షల టన్నులకు గాను 3.30 లక్షల టన్నుల బొగ్గు తీసి మొత్తం 119 శాతం ఉత్పత్తి చేయడం జరిగిందన్నారు. అలాగే 0.15 లక్షల టన్నుల బొగ్గు రైల్వే మార్గం ద్వారా, 0.54 లక్షల టన్నులు రోడ్డు మార్గం ద్వారా మరియు ఆర్.సి.హెచ్.పి ద్వారా 2.40 లక్షల టన్నులు మొత్తం 3.09 లక్షల టన్నుల బొగ్గు బట్వాడా చేయడం జరిగింది. జూన్ నెలలో 03 రేకుల ద్వారా బొగ్గు రవాణా చేసామని తెలిపారు. అదేవిధంగా ఇల్లందు ఏరియా కు కేట0చిన వార్షిక బొగ్గు లక్ష్యం 9.21 లక్షల టన్నులకు గాను 10.06 లక్షల టన్నులు బొగ్గు ఉత్పత్తి చేసి 109 శాతంతో నిలిచింది. రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తికి కృషి చేసిన సంబంధిత అధికారులు, సూపర్వైజర్స్, యూనియన్ నాయకులకు మరియు ఉద్యోగులకు జి.యం ప్రత్యేకం అభినందనలు తెలిపారు.

# తెలంగాణకు 'డెంగీ' ముప్పు

- ప్రపంచ ఆరోగ్యసంస్థ హెచ్చరిక
- ఒకేసారి 4 వేరియంట్ల దాడి
- పట్టణీకరణ, వాతావరణ మార్పులతో దోమల విజృంభణ
- ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచన



**హుజూర్ నగర్, జులై 1 (జనంసాక్షి):**
ఈసీజన్‌లో తెలంగాణకు 'డెంగీ' ముప్పు పొంచి ఉందని ప్రపంచ ఆరోగ్యసంస్థ హెచ్చరించింది. కేసుల తీవ్రత ఈసారి ఎక్కువగా ఉంటుందని తెలిపింది. దేశంలో డెంగీ ఎక్కువగా ఉన్న రాష్ట్రాల జాబితాలో తెలంగాణ ఉన్నట్టు పేర్కొంది. ఈ మేరకు డెంగీ తీవ్రతపై ప్రపంచ ఆరోగ్యసంస్థ ఒక నివేదిక విడుదల చేసింది. డెంగీలోని నాలుగు ప్రధాన వేరియంట్లు తెలంగాణలోనే కనిపిస్తున్నాయని వెల్లడించింది.
డీఈఎన్‌వీ1, డీఈఎన్‌వీ2, డీఈఎన్‌వీ3, డీఈఎన్‌వీ4 ప్రభావం ఎక్కువగా ఉంటున్నట్టు డబ్ల్యూహెచ్‌ఓ పేర్కొంది. కొన్నిసార్లు రెండు, మూడు వేరియంట్లు కూడా ఒకేసారి దాడి చేసే ప్రమాదం పొంచి ఉందని హెచ్చరించింది. ఫలితంగా డెంగీ బాధితులు తీవ్రమైన ఇబ్బందులు పడతారని తెలిపింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, ఆస్పత్రుల్లో అవసరమైన కిట్లు, మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించింది. ఈ ఏడాది ఇప్పటివరకు 500కు పైగా డెంగీ కేసులు వెలుగు చూడడం గమనార్హం.

**వైద్య పరీక్షలే కీలకం**
డెంగీ నిర్ధారణలో వైద్య పరీక్షలే కీలకం. కేవలం ప్లేట్‌లెట్ కౌంట్, డెంగీ స్ట్రిప్ టెస్ట్, సీరమ్ టెస్ట్ వంటి వాటితో దీనిని నిర్ధారించడం శాస్త్రీయం కాదని వైద్య,ఆరోగ్యశాఖ చెబుతోంది. విధిగా అందుబాటులో ఉండే ఐజీఎం పరీక్ష చేయించాలి. ప్లేట్‌లెట్లు 20 వేలలోపు పడిపోతే అది ప్రమాదకరంగా భావిస్తారు. 15 వేల కన్నా తగ్గితే డెంగీ షాక్, డెంగీ మరణాలు సంభవిస్తాయి. డెంగీ జ్వరం వస్తే తీవ్రతను తగ్గించేందుకు చల్లని నీటిలో స్పాంజీని ముంచి శరీరాన్ని తుడవాలి. ఎలక్ట్రాల్ పౌడర్, పండ్ల రసాలు రోగికి ఇవ్వాలి. దీనివల్ల జ్వర తీవ్రత తగ్గి ప్లేట్‌లెట్లు అదుపులోకి వస్తాయి. ఇంకా తగ్గకుంటే వైద్యుని వద్దకు తీసుకెళ్లాలని వైద్య,ఆరోగ్యశాఖ సూచించింది. వైరల్ ఫీవర్ నుంచి దూరంగా ఉండాలంటే ఫ్రైడే ను డ్రై డేగా పాటించాలి. దోమలు కుట్టకుండా జాగ్రత్త తీసుకోవాలి. రాత్రి మాత్రమే కాకుండా పగటిపూట కూడా దోమల మందులు వాడాలి. స్కూల్ పిల్లలకు దోమలు కుట్టకుండా పాఠశాల పరిసరాలు శుభ్రంగా ఉంచాలి. కాచి వడగాచిన నీటిని తాగాలి. వైరల్ ఫీవర్ వస్తే విపరీతంగా మంచినీరు తాగాలి. పండ్ల రసాలు తీసుకోవాలి. దీనివల్ల ప్లేట్‌లెట్లు పడిపోకుండా ఉంటుంది.

లిడెంగీ లక్షణాలులి
డెంగీతో ఉన్నట్టుండి తీవ్రజ్వరం, భరించలేని తలనొప్పి వస్తుంది. కళ్లు తెరవడం కూడా కష్టంగా ఉంటుంది. కదిపితే నొప్పి వస్తుంది. చర్మంపై దద్దుర్లు అయినట్టు కనిపించడం, కండరాలు, కీళ్ల నొప్పులు ఉంటాయి. అధిక దాహం, రక్తపోటు పడిపోవడం ఉంటుంది.

**ముందుగా గుర్తిస్తే ప్రమాదమేమీ ఉండదు**
ఇక డెంగీని ముందుగా గుర్తిస్తే 80 శాతం వరకు ఎటువంటి ప్రమాదం లేకుండా వైద్యుల చికిత్స పొందవచ్చని డాక్టర్లు అంటున్నారు. కానీ కొందరికి తీవ్రమైన రక్తస్రావం అవుతుంది. ముక్కు నుంచి కానీ, మలం ద్వారాగానీ, బ్రష్ చేసేటప్పుడు పళ్ల మధ్య నుంచి రక్తస్రావం అవుతుంది. ఇలా అధికంగా రక్తస్రావం అయితేనే ప్రమాదకరమని చెబుతున్నారు. మహిళలకు పీరియడ్స్ సమయంలో సాధారణ రక్తస్రావం కంటే అధికంగా అయ్యే అవకాశం ఉంటుందని వైద్యులు చెబుతున్నారు. దాన్ని వారు గుర్తించాలని సూచిస్తున్నారు.

**ప్రైవేట్ ఆస్పత్రుల్లో డెంగీ దోపిడీ..**
ఏటా డెంగీ జ్వరాలతో బాధపడేవారిని ప్రైవేట్ ఆస్పత్రులు దోపిడీ చేస్తున్నాయన్న ఆరోపణలు ఉన్నాయి. డెంగీ విషయంలో సాధారణంగా ఎలాంటి అనారోగ్య సమస్యలు లేకపోతే 20 వేల వరకు ప్లేట్‌లెట్ల సంఖ్య తగ్గినా నష్టంలేదని, అనారోగ్య సమస్యలు ఉన్నప్పుడు 50 వేల వరకు ప్లేట్‌లెట్లు తగ్గినా ఇబ్బంది లేదని వైద్య నిపుణులు అంటున్నారు. చాలా కేసుల్లో సాధారణ జ్వరానికి చేసే వైద్యమే సరిపోతుందని అంటున్నారు. కానీ అనేక ప్రైవేటు ఆస్పత్రులు 50 వేలకు పైగా ప్లేట్‌లెట్లు ఉన్నా ఐసీయూలో ఉంచి అదనంగా ప్లేట్‌లెట్లు ఎక్కిస్తున్నాయన్న ఆరోపణలు వస్తున్నాయి. నాలుగైదు రోజులు ఉంచుకొని రూ.50 వేల నుంచి రూ.2 లక్షల వరకు కూడా ఫీజులు వసూలు చేసిన సంఘటనలు ఉన్నాయి. సాధారణ విష జ్వరాలకు కూడా నాలుగైదు రోజులు ఆస్పత్రుల్లో ఉంచుకొని రూ.30 వేల నుంచి రూ.50 వేల వరకు ఫీజులు వసూలు చేస్తున్నారు. డెంగీ ఉన్నా లేకపోయినా కొన్ని ప్రైవేటు ఆస్పత్రులు, డయాగ్నస్టిక్ సెంటర్లు తప్పుడు రిపోర్టులు ఇస్తున్నాయని, ప్లేట్‌లెట్లు ఎక్కువున్నా తక్కువ చూపిస్తున్నాయన్న ఫిర్యాదులు సర్కారుకు చేరాయి.

# ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణానికి రూ.450.00కోట్లు

- కొత్తగూడెం నియోజకవర్గ అభివృద్ధికి మరో రూ.72.86కోట్లు మంజూరు
- నగరాలకు ధీటుగా అభివృద్ధి చేసి చూపెడతా
- నియోజకవర్గ అభివృద్ధికి అన్నివిధాలా సహకరిస్తున్న మంత్రివర్గం
- మీడియా సమావేశంలో ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు



**కొత్తగూడెం,జులై 1(జనంసాక్షి ):**
కొత్తగూడెం పట్టణంలో త్రాగునీటి సమస్య పరిస్కారంకోసం రూ.128.48కోట్లు, విద్యానగర్ కాలనీలో డ్రైన్ల నిర్మాణానికి రూ.4కోట్ల నిధులతో చేపట్టనున్న అభివృద్ధి పనులను రాష్ట్ర మంత్రులతో శంకుస్థాపన చేసుకున్న అనతికాలంలో ఔటర్ రింగు రోడ్డు నిర్మాణానికి రూ.450కోట్ల నిధులు మంజూరయ్యాయని, ఇతర అభివృద్ధి పనులకు మరో రూ.72.86కోట్ల మంజూరు లభించిందని ఇది కొత్తగూడెం నియోజకవర్గ చరిత్రలోనే సువర్ణ అధ్యాయమని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు వెల్లడించారు. సిపిఐ జిల్లా కార్యాలయం 'శేషగిరిభవన్'లో సోమావారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఇందుకు సంబందించిన వివరాలు వెల్లడించారు. కొత్తగూడెం, పాల్వంచ పట్టణాలకు అనిశెట్టిపల్లి జాతీయ రహదారి 930పి నుంచి పాల్వంచ వరకు సర్వారం సర్వారం, రామవరం, జగన్నాధపురం మీదుగా 30వ జాతీయ రహదారిని కలుపుతూ 25కిలోమీటర్ల ఔటర్ రింగు రోడ్డు రహదారి నిర్మాణానికి రూ.450కోట్లు మంజూరయ్యాయని, ఈ రహదారి నిర్మాణంతో జంట పట్టణాలకు ట్రాఫిక్ సమస్య పూర్తిగా తీరనుందని అన్నారు. భద్రాచలం పట్టణం వద్ద విజయవాడ-జగ్దల్పూర్ 30వ జాతీయ రహదారిని సుమారు 7కిలోమీటర్ల మేర అభివృద్ధి చేసేందుకు రూ.50కోట్లు మంజూరయ్యాయని తెలిపారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం, సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం ఎదురుగా పాదచారులు దాటుటకు ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి రూ.2.64కోట్ల మంజూరు లభించిందని, అదేవిధంగా విజయవాడ-జగ్దల్పూర్ 30వ జాతీయ రహదారిలో కిన్నెరసాని నదిపై వంతెన నిర్మాణానికి రూ.20.22 కోట్లకు మంజూరు లభించిందని తెలిపారు. మంజూరైన పనులు పూర్తయితే కొత్తగూడెం, పాల్వంచ పట్టణాలు నగరాలకు ధీటుగా అభివృద్ధి సాదిస్తుందని తెలిపారు. గడిచిన ఏడునెలల్లోనే కొత్తగూడెం నియోజకవర్గానికి వివిధ పథకాల రూపంలో కోట్లాది రూపాయల నిధుల వర్షం కురిసింది, ఇదే స్ఫూర్తితో కొత్తగూడెం నియోజకవర్గ ప్రజలు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యకు శాశ్వత పరిస్కారం లబించేవిదంగా శక్తివంచన లేకుండా కృషిచేస్తానని స్పష్టం చేశారు. నియోజకవర్గ అభివృద్ధి విషయంలో మంత్రివర్గం సంపూర్ణ సహాయ, సహకారాలు అందిస్తోందని తెలిపారు. విలేకర్ల సమావేశంలో సిపిఐ, సీపీఎం జిల్లా కార్యదర్శులు ఎస్ కే సాబీర్ పాషా, అన్నవరపు కనకయ్య, కాంగ్రెస్ నాయకులు ఆళ్ల మురళి, కొండా వెంకన్న, టిడిపి జిల్లా నాయకులు నల్లమల వేణు, శరత్, డిసిసిబి చైర్మన్ కొత్వాల శ్రీనివాస్, సిపిఐ జిల్లా నాయకులు చంద్రగిరి శ్రీనివాసరావు, సలిగంటి శ్రీనివాస్, వాసిరెడ్డి మురళి, వి.పూర్ణచందర్ రావు, కంచర్ల జమలయ్య, భూక్యా శ్రీనివాస్, జక్కుల రాములు, నూనావత్ గోవిందు, యూసుఫ్, నేరెళ్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పనులు పారదర్శకంగా చేపట్టాలి..

- మున్సిపల్ కమీషనర్లు, ఇంజనీర్లతో అభివృద్ధి పనులపై సమీక్ష
- జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్



**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**
కోదాడ, హుజూర్ నగర్ నియోజకవర్గాలలోని మున్సిపల్ పరిధిలో చేపట్టే పనులలో ఎక్కడ కూడా రాజీ పడకుండా నాణ్యతపరంగా పనులను చేపట్టాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ సంబంధిత మున్సిపల్, కమీషనర్లు, ఇంజనీర్లను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మున్సిపల్ కమీషనర్లు, ఇంజనీర్లతో చేపట్టబోయే అభివృద్ధి పనులపై సమీక్షించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 3న రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి త్వరలో శంకుస్థాపనలు చేపట్టనునందున అధికారులు అన్ని ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు.కోదాడకు రూ.20 కోట్లు, హుజూర్ నగర్ కి రూ.10 కోట్లు, నేరేడుచర్లకు రూ.5 కోట్లు కేటాయించినట్లు తెలిపారు.కోదాడ మున్సిపాలిటీ మీటింగ్ హాల్ లో కోదాడ మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న పనులపై సమీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు.చేపట్టబోయే అన్ని పనులకు డిపిఆర్ తయారు చేసి పనులు చేపట్టేందుకు సిద్ధంగా ఉంచాలని సూచించారు.కోదాడలో రూ.8 కోట్లతో మిని ట్యాంక్ బండ్ నిర్మాణం, రూ.6కోట్లతో కోదాడ టౌన్ హాల్ నిర్మాణం, రూ.50 లక్షలతో ఖమ్మం క్రాస్ రోడ్ జంక్షన్ అభివృద్ధి, రూ.1.1 కోట్లతో ముఖద్వారాలు, రూ.4.4 కోట్లతో చెరువు కట్ట బజార్ నుండి అనంతగిరి రోడ్డు వరకు మేజర్ ఔట్ పాల్ డ్రెయిన్ నిర్మాణాల పనులలో ఎక్కడ కూడా రాజీ పడకుండా పనులను నాణ్యతాపరంగా చేపట్టాలని సూచించారు. హుజూర్ నగర్ లో మినీ స్టేడియం స్థల పరిశీలన, హుజూర్ నగర్ మున్సిపాలిటీలో టీయుఎఫ్ఐడిసి పనులపై సమీక్ష,నేరేడుచర్ల మున్సిపాలిటీలో పనులపై తదుపరి సమీక్ష నిర్వహిస్తారని తెలిపారు. అధికారులు పూర్తి నివేదికలతో సిద్దంగా ఉండాలని అన్నారు.ఈ సమావేశంలో కోదాడ, హుజూర్ నగర్,నేరుడచర్ల మున్సిపల్ కమీషనర్లు రమాదేవి, శ్రీనివాస్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, ఈఈ జికెడి ప్రసాద్,ఈఈ పబ్లిక్ హెల్త్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# విపణి



## కొత్త గరిష్ఠాల వద్ద ముగిసిన స్టాక్ మార్కెట్ సూచీలు

ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలుమరోసారి లాభాల్లో ముగిశాయి. ఐటీ, మెటల్, ఫైనాన్షియల్ షేర్ల మద్దతుతో దూసుకెళ్లాయి.ఉదయం ఫ్లాట్‌గా ప్రారంభమైన సూచీలు.. కొనుగోళ్ల మద్దతుతో రాణించాయి. ఈ క్రమంలోనే సూచీలు సరికొత్త గరిష్ఠాల వద్ద ముగిశాయి.ఉదయం సెన్సెక్స్ 79,043.35 పాయింట్ల వద్ద ఫ్లాట్‌గా ప్రారంభమైంది. తర్వాత ఆద్యంతం లాభాల్లోనే కొనసాగింది. ఇంట్రాడేలో 79,561 వద్ద గరిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 443.46 పాయింట్ల లాభంతో సరికొత్త జీవనకాల గరిష్ఠమైన 79,476.19 పాయింట్ల వద్ద స్థిరపడింది. నిఫ్టీ సైతం 131.35 పాయింట్ల లాభంతో 24,141.95 వద్ద కొత్త గరిష్ఠాల్లో ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 83.45గా ఉంది.సెన్సెక్స్‌లో టెక్ మహీంద్రా, బజాజ్ ఫైనాన్స్, అల్ట్రాటెక్ సిమెంట్, టీసీఎస్, ఇన్ఫోసిస్ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. ఎన్టీపీసీ, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎల్అండ్‌టీ, ఇండస్ ఇండ్ బ్యాంక్, బజాజ్ ఫిన్‌సర్వ్ షేర్లు నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 85.25 డాలర్లు, బంగారం ఔన్సు 2,338 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

## సమాచారం కావాలంటే..

# ఇక వాట్సప్‌లో సెర్చ్ చేయొచ్చు!

ఫ్రెండ్స్‌తో పిచ్చాపాటిగా మాట్లాడుతుంటాం.. ఇంతలో తెలీని ఏదో అంశం గురించి చర్చ. వెంటనే దానికోసం వాట్సప్ ఓపెన్ చేస్తే చాలు.
క్షణాల్లో ఆ సమాచారం మీ ముందుంటుంది. కుటుంబసభ్యులతో చాట్ చేస్తున్నాం. ఇంతలో 'నా పరిస్థితి ఇదీ' అని తెలియజేయడానికి ఒక ఇమేజ్ పంపించాలి. అందుకు ఇకపై పెద్దగా కష్టపడాల్సిన అవసరం లేదు. జస్ట్ వాట్సప్ ఓపెన్ చేస్తే చాలు. అంతేకాదు.. ఏదైనా లెటర్ రాయాలన్నా, రెజ్యూమె ప్రిపరేషన్‌లో టిప్స్ కావాలన్నా ఇకపై వాట్సప్‌ని అడిగితే చాలు.. సమస్త సమాచారం మీ ముందు ఉంచుతుంది. ఇందుకోసం వాట్సప్ మాతృసంస్థ మెటా.. మెటా ఏఐని (%వీమ్ఖ ాా×%) తీసుకొచ్చింది. ఇంతకీ ఏమిటీ మెటా ఏఐ. దీంతో ఏమేం చేయొచ్చు..?
వాట్సప్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్‌లలో మెటా సంస్థ ఈ ఏఐని తీసుకొచ్చింది. ఇందులోభాగంగా వాట్సప్‌లో ఇప్పటికే చాలామందికి ఈ ఫీచర్ అందుబాటులోకి వచ్చింది. ఆండ్రాయిడ్ యూజర్లకు కుడివైపు కింది భాగంలో ఒక రింగ్ లాంటి సింబల్ దర్శనమిస్తుంది. ఐఫోన్ యూజర్లకు అయితే డిస్‌ప్లే పైభాగంలో కెమెరా ఐకాన్ పక్కన ఈ ఆప్షన్ కనిపిస్తుంది. వెబ్ వాట్సప్‌లోనూ ఈ సదుపాయాన్ని వినియోగించుకోవచ్చు. మీ ప్రొఫైల్ పిక్ పక్కనే కనిపిస్తుంది.

వాట్సప్‌లో కొత్తగా అందుబాటులోకి వచ్చిన ఈ ఏఐ సదుపాయంతో మనకు కావాల్సిన సమాచారం క్షణాల్లో తెలుసుకోవచ్చు. అందుకోసం రింగులాంటి సింబల్‌పై క్లిక్ చేస్తే చాలు ఒక చాట్ స్క్రీన్ ఓపెన్ అవుతుంది. దాంట్లోకి వెళ్లి మీకు కావాల్సిన అంశాన్ని వెతకొచ్చు. ఉదాహరణకు ప్రభాస్ కొత్త చిత్రం 'కల్కి' కలెక్షన్ల గురించి తెలుసుకోవాలనుకుంటే చాలు.. ఆ అంశాన్ని సెర్చ్ చేస్తే చాలు. ఆ వివరాలను మీ ముందుంచుతుంది. ఆన్‌లైన్ దానికి సంబంధించిన పూర్తి సమాచారం కావాలంటే రిఫరెన్సు లింకులను కూడా ఇస్తుంది.




రోహిత్‌శర్మ టీ20 వరల్డ్‌కప్ అని కీవర్డ్స్ ఎంటర్ చేయగానే.. టీ20 ప్రపంచకప్ ఫైనల్ మ్యాచ్ గురించిన సమాచారాన్ని సంక్షిప్త రూపంలో మెటా ఏఐ మన ముందుంచుతుంది. ఆ మ్యాచ్‌లో ఎన్ని పరుగులతో టీమిండియా గెలిచింది.. ఆ మ్యాచ్‌లో రోహిత్‌శర్మ ఎన్ని పరుగులు చేసిందీ వంటి వివరాలను చూపించింది.

ఆంధ్రప్రదేశ్ రాజధాని ఏది అని అడిగిన ప్రశ్నకు.. అమరావతి అంటూ ఠక్కున సమాధానం ఇచ్చింది. అంతేకాదు విశాఖపట్టణాన్ని ఆంధ్రప్రదేశ్‌లో అతిపెద్ద నగరమని పేర్కొంది. పూర్తి సమాచారం కోసం వికీపీడియా లింకును కూడా అందిస్తోంది.
మెటా ఏఐ జనరేట్ చేసిన ఏఐ చిత్రం

టీ20 మ్యాచ్ వీక్షిస్తున్న భారతీయుల చిత్రం కావాలని అడిగినప్పుడు ఈ చిత్రాన్ని క్షణాల్లో జనరేట్ చేసి ఇచ్చింది. అదే సమయంలో ప్రధాని, రాష్ట్రపతి, ముఖ్యమంత్రి, ప్రముఖుల ఫొటోలను ఇచ్చేందుకు నిరాకరించింది. సున్నితమైన అంశాల విషయంలో గోప్యతను పాటిస్తోంది.
తెలుగు విషయంలో మడత..!
తెలుగు విషయంలో మెటా ఏఐ పూర్తిస్థాయిలో సిద్ధమైనట్లు లేదని తెలుస్తోంది. సమాధానం ఇచ్చే విషయంలో కొంత తడబడుతోంది. ముందు తెలుగు అర్థమవుతుందా? అని తెలుగులోనే ప్రశ్న అడిగినప్పుడు దానికి అర్థమవుతుందంటూ ఇంగ్లిష్‌లోనూ, తెలుగులోనూ సమాధానం ఇచ్చింది. తర్వాత తెలుగులో వేమన పద్యాన్ని పూరించు అని అడిగినప్పుడు కొంతసేపు ప్రయత్నించి.. 'తెలుగు అర్థం చేసుకోలేకపోతున్నా' అంటూ బదులిచ్చింది. ప్రస్తుతం నేర్చుకునేందుకు ప్రయత్నిస్తున్నా అంటూ చెప్పుకొచ్చింది.

## గుడ్ల ధరలు

హైదరాబాద్ ₹5.25
వరంగల్ ₹5.27

## బంగారం ధరలు (10 గ్రాములు)

హైదరాబాద్
₹66,250 (22 క్యారెట్లు)
₹72,280 (24 క్యారెట్లు)

చెన్నై
₹66,850 (22 క్యారెట్లు)
₹72,930 (24 క్యారెట్లు)

## వెండి ధరలు (కేజీ)

హైదరాబాద్
₹ 94,700

## ఈ అయిదు ప్రశ్నలు వేసుకోకుండా 'షేర్' చేయొద్దు ఐక్యరాజ్య సమితి



న్యూయార్క్: ఏటా జూన్ 30న సామాజిక మాధ్యమాల దినోత్సవం నిర్వహించు కుంటున్నాం. సోషల్ మీడియా ప్రభావం, వాటి సద్వినియోగంపై అవగాహన కల్పిం చడమే దీని ఉద్దేశం. ఆన్‌లైన్లో తప్పుడు సమాచార వ్యాప్తి ద్వారా విద్వేషాలు, ఆందోళనలు చెలరేగే ముప్పు ఉంది. కాబట్టి సామాజిక మాధ్యమాల్లో ఏదైనా సమాచారాన్ని పంచుకొనేముందు ఈ అయిదు ప్రశ్నలు వేసుకోండి:
1.ఆ సమాచారాన్ని ఎవరు రూపొందించారు?
2.దానికి మూలం ఏంటి?
3.దాన్ని మీతో ఎవరు పంచుకున్నారు?
4.మీరు ఎందుకు ఇతరులతో పంచుకోవాలను కుంటున్నారు? 5.అది తాజా సమాచారమేనా?
ఈ విషయాలను నిర్ధారించుకొంటే తప్పుడు సమాచారాన్ని నిరోధించొచ్చు.

## యాపిల్ కీలక ప్రకటన.. ఐఫోన్ 16లో గూగుల్ జెమినీ!

యాపిల్ కంపెనీ తన ఐఫోన్‌లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఫీచర్లను మెరుగుపరచడానికి కొత్త భాగస్వామ్యాన్ని ప్రకటించనుంది. గూగుల్ జెమినీ ఏఐని ఐఫోన్, ఐప్యాడ్, మ్యాక్ లైనప్‌తో సహా దాని తర్వాతి తరం ప్లాట్‌ఫారమ్‌లలోకి అనుసంధానం చేయడం కోసం యూఎస్ బేస్డ్ టెక్ దిగ్గజం గూగుల్‌తో ఒక ఒప్పందాన్ని ఖరారు చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది. గతంలో ఏఐ కోసం యాపిల్ కంపెనీ మెటాతో చర్చలు జరిపింది. ఈ చర్చలు విఫలం కావడంతో.. సంస్థ గూగుల్ జెమిని కోసం ప్రయత్నాలు మొదలు పెట్టింది. అనుకున్నవన్నీ సవ్యంగా జరిగితే.. ఐఫోన్ 16లో గూగుల్ జెమినీ అందుబాటులో రానుంది. ఆ తరువాత యాపిల్ ఫోన్‌లు అన్నీ కూడా గూగుల్ జెమినీ ఏఐ పొందే అవకాశం ఉందని సమాచారం.యాపిల్ గూగుల్ జెమినినీ ఆన్‌బోర్డ్ చేసినట్లయితే.. ఐఓఎస్, మ్యాక్‌ఓఎస్ వినియోగదారులు ఇద్దరూ కూడా ఈ మూడు చాట్‌బాట్‌లను ఉపయోగించుకోవచ్చు. అయితే యాపిల్ యూజర్ ఏది ఉపయోగించుకోవాలో అనే విషయాన్ని ముందుగానే నిర్ధారించుకోవచ్చు. కాబట్టి యూజర్ ఇష్టానుసారంగానే ఏ ఇంటెలిజెన్స్ అయినా ఉపయోగించుకోవచ్చు. జూన్‌లో యాపిల్ యాన్యువల్ డెవలపర్ ఫోకస్డ్ ఈవెంట్.. వరల్డ్‌వైడ్ డెవలపర్స్ కాన్ఫరెన్స్ లో తన సొంత ఏఐ ఫీచర్ల సూట్‌ను ఆవిష్కరించింది. దీనిని సమిష్టిగా యాపిల్ ఇంటెలిజెన్స్ అని పిలుస్తారు. ఇది ప్రస్తుతానికి ఐఫోన్ 15 ప్రో, ప్రో మ్యాక్స్ కోసం మాత్రమే అందుబాటులో ఉంది.




# ప్రజల జీవితాల్లో వెలుగులు నింపడమే లక్ష్యం

### కొత్త ప్రభుత్వంలో పెన్షన్లతో కార్యక్రమాలకు శ్రీకారం

### ఎన్టీఆర్ స్ఫూర్తితోనే పనిచేస్తున్నాం

### పెనుమాకలో పెన్షన్ల పంపిణీ చేపట్టిన సిఎం చంద్రబాబు

**అమరావతి,.జూలై1 (జనంసాక్షి):**
ప్రజల జీవితాల్లో వెలుగులు నింపడమే నిజమైన సంక్షేమమని ఎపి సిఎం చంద్రబాబు అన్నారు. వారి జీవన ప్రమాణాల పెంపునకు మొదటి అడుగుపడిందని చెప్పారు. మంగళగిరి నియోజకవర్గం పెనుమాకలో పింఛన్ల పంపిణీని ప్రారంభించారు. సోమవారం ఉదయమే ఆన నేరుగా పెన్షన్ల పంపిణీని ప్రారంభించారు. అనంతరం మసీదు సెంటర్‌లో నిర్వహించిన ప్రజావేదిక కార్యక్రమంలో గ్రామస్థులు, లబ్ధిదారులతో ఆయన మాట్లాడారు. కొత్త ప్రభుత్వంలో మొదటగా పింఛన్ల పంపిణీకి శ్రీకారం చుట్టామని తెలిపారు. అందరి ఆశీస్సులతో నాలుగోసారి సిఎంగా ప్రమాణం చేశానన్నారు. ప్రజల జీవితాల్లో వెలుగులు నింపడమే నిజమైన సంక్షేమమన్నారు. వారి జీవన ప్రమాణాల పెంపులో మొదటి అడుగు పడిందన్నారు. సమాజమే దేవాలయం అని ప్రజలే దేవుళ్లు అని ఎన్టీఆర్ చెప్పారనీ, ఆయన స్ఫూర్తితో తమ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. పేదలపై శ్రద్ధ పెడతామన్నారు. అనునిత్యం వినూత్నంగా ఆలోచిస్తామన్నారు. ఆర్థిక అసమానతలు లేని సమాజం చూడాలన్నదే తన ఆలోచన అన్నారు. దివ్యాంగులకు పింఛను రూ.6వేలు చేశామని, వారికి చేయూతనివ్వడం సమాజం బాధ్యత. నిత్యావసర వస్తువుల ధరలకు కళ్లెం వేయాల్సి ఉందని చంద్రబాబు తెలిపారు. గత పాలకులు, అధికారులు సచివాలయ సిబ్బందితో పింఛన్ల పింపిణీ తమ వల్ల కాదన్నారు. పంపిణీ చేతకాకపోతే ఇంటికి వెళ్లాలని వారికి ఆనాడే చెప్పానన్నారు. నేడు 1.25 లక్షల మంది సచివాలయ సిబ్బందితో పంపిణీ జరుగుతోందన్నారు. దీనికి వాలంటీర్ల



సహాయం కూడా తీసుకోవాలని చెప్పామన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఒకే రోజు ఐదు సంతకాలు పెట్టానన్నారు. మొదటిది మెగా డీఎస్సీ.. వీలైనంత త్వరగా టీచర్ల నియామకం చేపట్టే బాధ్యత తీసుకుంటానన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దుపై రెండో సంతకం చేశానన్నారు. అన్న క్యాంటీన్ల పునరుద్ధరణపై మూడోది పెట్టానన్నారు. రూ.5 కే భోజనం చేయొచ్చునన్నారు. త్వరలోనే 183 క్యాంటీన్లను ప్రారంభిస్తామన్నారు. యువతకు ఉద్యోగాల కల్పన కోసం నైపుణ్య శిక్షణ ఇస్తామన్నారు. ప్రభుత్వానికి శక్తి వస్తే ప్రజలకు మరింత తిరిగి ఇచ్చేందుకు అవకాశం ఉంటుందన్నారు. తమది ప్రజా ప్రభుత్వం.. నిరంతరం వారికోసం పనిచేస్తాం అని అన్నారు. ప్రజలు నిండు మనసుతో ఆశీర్వదించి ప్రభుత్వానికి సహకరించాలని చంద్రబాబు కోరారు. తవ్వుతున్న కొద్దీ గత ప్రభుత్వ తప్పులు, అప్పులే కనబడుతున్నాయి. గతంలో ప్రజల బతుకులను రివర్స్ చేశారు.. కోలుకుని మళ్లీ ముందుకు వెళ్లాలి. అందరం సమష్టిగా కలిసి పనిచేద్దాం. సంపద సృష్టించి ఆదాయం పెంచుతాం.. పెంచిన దాన్ని పంచుతాం. మీ అందరి అభిమానం చూరగొని లోకేశ్ ఇక్కడి నుంచి పోటీ చేశారు. మంగళగిరిలో 90 వేలకు పైగా మెజారిటీతో ఆయన్ను గెలిపించారు. వైసిపి నేతలు ఐదేళ్ల పాటు ప్రజలను అణగదొక్కారు. పెట్టుబడులు పెట్టేందుకు భయపడే పరిస్థితి కల్పించారని చంద్రబాబు అన్నారు. రాష్ట్రంలో పెన్షన్ల కోసం ఇప్పటివరకూ రూ. 1,939 కోట్లు ఖర్చు చేసేవారని.. ఇప్పుడు అదనంగా మరో రూ.819 కోట్లు ఖర్చు చేస్తున్నామన్నారు. పెనుమాక గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రజా దర్బార్ వేదికపై సీఎం చంద్రబాబు కొన్ని కీలక అంశాలను ప్రస్తావించారు. ఎస్టీ వాడల్లో పర్యటించానని బనావత్ రాములుకు వృద్ధాప్య పెన్షన్, అయన కుమార్తె సాయికు వితంతు ఫించన్ రూ.7 వేలు అందించానని చెప్పారు. అలాగే ఇల్లు కట్టుకునేందుకు లక్షా 80 వేలు ఆర్థిక సాయం ఇస్తానని.. వెంటనే ఇల్లు కట్టిస్తామని హామీ ఇచ్చానన్నారు. ప్రతి ఏడాదికి రూ. 33,100 కోట్లు పేదవారి పెన్షన్ కోసం ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. ఐదేళ్లలో లక్షా 65 వేల కోట్లు పెన్షన్ల కోసం కేటాయిస్తామని తెలిపారు. పెంచిన పెన్షన్లు ఇస్తామని చెప్పిన హామీని 24 రోజుల్లోనే పూర్తి చేయడం తమ కమిట్మెంట్ అని చెప్పారు. ఎన్టీఆర్ హయాంలో రూ. 35తో ప్రారంభమైన పెన్షన్ ఇప్పుడు రూ. 4వేలకు చేరిందన్నారు. తన ప్రభుత్వ హయాంలోనే రూ. 2,840 పెరిగిందని వెల్లడించారు. గత ఐదేళ్ల పాలన ఒక పీడకల అని విమర్శించారు. ఇలా ఆనందంగా మాట్లాడుకున్న రోజులు గతంలో లేవన్నారు. గతంలో ఏపీ బ్రాండ్ దెబ్బతినిందని చెప్పారు. ప్రభుత్వం దివాలా తీసింది.. అప్పు ఎంతుందో తనకు, తనతోపాటు ఆఫీసర్లకు కూడా తెలియడం లేదన్నారు. పోలవరం పూర్తై ఉంటే ప్రతి ఎకరాకు నీరు ఇచ్చేవాళ్ళమన్నారు. ఎలాంటి వారు సీఎంగా ఉండాలో నిరూపించాల్సిన బాధ్యత తనపై ఉందన్నారు. అబద్దాలకోరును శాశ్వతంగా రాజీయాల నుంచి భూసమాధి చేస్తామన్నారు. ప్రజలకు సేవకులుగా ఉంటాం తప్ప పెత్తందారులుగా కాదని తెలిపారు సీఎం చంద్రబాబు. ప్రతి ఒక్క పేదవాడి ఆదాయం పెంచి పేదరికం లేని సమాజం చూడాలన్నదే తన ఆశయం అని స్పష్టం చేశారు.

## జనంసాక్షి జాతీయం అంతర్జాతీయం

### పరువు నష్టం కేసులో ఎదురు దెబ్బ..

#### ఎంపీకి 50లక్షల జరిమానా




**ఢిల్లీ జూలై1(జనంసాక్షి):** పరువు నష్టం కేసులో తృణమూల్ కాంగ్రెస్ రాజ్యసభ ఎంపీ సాకేత్ గోఖలేకు ఎదురు దెబ్బ తగిలింది. ఈ కేసులో మాజీ దౌత్యవేత్తకు రూ.50లక్షలు నష్టపరిహారంగా చెల్లించాలని ఢిల్లీ హైకోర్టు ఆదేశించింది.ఆమెకు బహిరంగ క్షమాపణలు చెప్పాలని పేర్కొంది.గతంలో దౌత్యవేత్తగా విధులు నిర్వహించిన లక్ష్మి పూరి స్విట్జర్లాండ్‌లో ఆదాయానికి మించిన ఆస్తులు కొనుగోలు చేశారని 2021 జూన్‌లో సాకేత్ గోఖలే సోషల్ మీడియాలో పలుమార్లు ట్వీట్లు పెట్టారు. ఆమె భర్త మంత్రి హర్దీప్ సింగ్ పూరీపై సైతం ఆరోపణలు చేశారు. దీంతో లక్ష్మిపూరి టీఎంసీ ఎంపీపై పరువు నష్టం కేసు వేశారు. తన ఆదాయం గురించి సాకేత్ చేస్తున్న ఆరోపణలు నిరాధారమైనవని పేర్కొన్నారు. దీనిపై విచారణ అనంతరం తాజాగా తీర్పు వెలువరించిన ఢిల్లీ హైకోర్టు మాజీ దౌత్యవేత్తకు రూ.50లక్షలు నష్టపరిహారంగా చెల్లించాలని సాకేత్ గోఖలేను ఆదేశించింది. ప్రముఖ జాతీయ వార్తా పత్రికలో బహిరంగ క్షమాపణ కోరుతూ ప్రకటన విడుదల చేయాలని పేర్కొంది.

# వలంటీర్లు లేకుంటే పెన్షన్లు రావని దుష్ప్రచారం

### అవినీతి లేకుండా పెంచిన పెన్షన్లు ఇస్తున్నాం

### మనకోసం కాకుండా...భవిష్యత్ తరాల కోసం పనిచేస్తా

### నిధులు లేకపోవడంతో జీతం తీసుకోవద్దనుకుంటున్నా

### గొల్లప్రోలులో పెన్షన్ల పంపిణీ చేపట్టిన డిప్యూటి సిఎం పవన్

**పిఠాపురం,జూలై1(జనంసాక్షి):**
వలంటీర్లు లేకుంటే పెన్షన్లు రావని ప్రచారం చేశారని, కానీ అది అబద్ధమని ఇప్పుడు తాము రుజువు చేశామని డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ అన్నారు. గతంలో పెన్షన్లలో కొంత లంచానికి పోయేదని ఇప్పుడా బాధ లేదన్నారు. ప్రభుత్వ యంత్రాంగం అంతా సిఎవ చంద్రబాబు ఆదేశాలతో రంగంలోకి దిగి, పెన్షన్ల పంపిణీ చేపట్టారని అన్నారు. తాను పూర్తి జీతం తీసుకుని పని చేద్దామనుకున్నానని.. కానీ పంచాయతీ రాజ్ శాఖలో నిధుల్లేవు. ఎన్ని రూ.వేల కోట్ల అప్పులు ఉన్నాయో తెలియడం లేదని అందుకే జీతం వదిలేస్తున్నానని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు. కాకినాడ జిల్లా గొల్లప్రోలులో సోమవారం నిర్వహించిన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. 'ఒక్కో విభాగం తవ్వే కొద్దీ లోపలికి వెళ్తూనే ఉంది. ఇవన్నీ సరిచేయాలి. శాఖ అప్పుల్లో ఉన్నప్పుడు నాలాంటివాడు జీతం తీసుకోవడం చాలా తప్పు అనిపించింది. అందుకే జీతం వదిలేస్తున్నాను అని చెప్పా. దేశం కోసం నేల కోసం పని చేస్తా అని స్పష్టం చేశారు. మన పిల్లల భవిష్యత్ కోసం పని చేద్దామని, తను నిజాయితీగా పని చేస్తాని హామీ ఇచ్చారు. ఇకపోతే వ్యాప్తంగా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం ప్రారంభమైంది. ఈ క్రమంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సోమవారం పిఠాపురం నియోజకవర్గం గొల్లప్రోలులో పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. లబ్దిదారులకు పెన్షన్లు అందజేసారు. పవన్ హైదరాబాద్ నుంచి ప్రత్యేక విమానంలో రాజమండ్రి ఎయిర్ పోర్టుకు చేరుకుని.. అక్కడి నుంచి గొల్లప్రోలుకు బయలుదేరి వచ్చారు.



భారీ మెజారిటీతో గెలిపించిన పిఠాపురం ప్రజలకు రుణపడి ఉంటానని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తెలిపారు. శాఖలపై అధ్యయనానికి కొంత సమయం తీసుకున్నా. తక్కువ చెప్పి ఎక్కువ పని చేయాలనుకుంటున్నా. అధికారంలోకి వచ్చాక పింఛన్లు పెంచి ఇచ్చామే తప్ప తగ్గించలేదు. రాష్ట్రానికి సంక్షేమంతో పాటు అభివృద్ధి కావాలి.గత ప్రభుత్వంలో పంచాయతీ నిధులు ఎటు వెళ్లాయో తెలియట్లేదు. వందలకోట్ల రూపాయలతో రుషికొండలో ప్యాలెస్ కట్టుకున్నారు. అవే నిధులు ఉపయోగిస్తే కొంత అభివృద్ధి జరిగేది. నా వైపు నుంచి ఎలాంటి అవినీతి ఉండదు. పర్యావరణ శాఖను బలోపేతం చేస్తాం. గోదావరి పారుతున్నా తాగునీటికి ఇబ్బందులున్నాయి. గతంలో జల్‌జీవన్ మిషన్ నిధులున్నా ఉపయోగించలేదు. కనీసం మ్యాచింగ్ గ్రాంట్లు కూడా ఇవ్వలేదు. క్యాంపు ఆఫీస్‌లో మరమ్మతుల గురించి అధికారులు అడిగితే ప్రస్తుతానికి ఏమీ చేయొద్దని చెప్పా. అవసరమైతే కొత్త ఫర్నిచర్ నేనే తెచ్చుకుంటానని తెలిపాను. సచివాలయం నుంచి సిబ్బంది వచ్చి వేతనాలకు సంబంధించిన పత్రాలపై సంతకాలు పెట్టమంటే నాకు మనస్కరించలేదు. జీతం తీసుకుని పనిచేద్దామనుకున్నా.. కానీ పంచాయతీ రాజ్ శాఖలో నిధుల్లేవు. ఎన్ని వేలకోట్ల రూపాయల అప్పులు ఉన్నాయో తెలియడం లేదు. ఒక్కో విభాగం తవ్వే కొద్దీ లోపలికి వెళ్తూనే ఉంది. ఇవన్నీ సరిచేయాలి.



శాఖ అప్పుల్లో ఉన్నప్పుడు నాలాంటివాడు జీతం తీసుకోవడం చాలా తప్పు అనిపించింది. అందుకే జీతం వదిలేస్తున్నాను అని చెప్పా. దేశం కోసం, నేల కోసం పనిచేస్తున్నానని తెలిపాను. నైపుణ్య శిక్షణ కేంద్రాల ద్వారా యువతలో ప్రతిభను వెలికితీయాలి. రాష్ట్ర అభివృద్ధి, ప్రజాసంక్షేమం కోసమే నేనున్నా. విజయయాత్రలు మాత్రమే చేయడానికి నేను సిద్ధంగా లేను. గెలిచినందుకు ఆనందం లేదు.. పనిచేసి మన్ననలు పొందితేనే ఆనందం. పిఠాపురాన్ని దేశంలో మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దాలనేది నా ఆకాంక్ష. కాలుష్యం లేని పరిశ్రమలు ఇక్కడికి రావాలి. విదేశాలకు వెళ్లే వారికి శిక్షణ ఇప్పించి పంపాలి. డబ్బులు వెనకేసుకోవాలనో, కొత్తగా పేరు రావాలనో నాకు లేదు. ప్రజల్లో నాకు సుస్థిర స్థానం కావాలి. అన్ని పనులూ చిటికెలో కావు.. కానీ అయ్యేలా పని చేస్తాం. పార్టీకి ఓటు వేయకపోయినా అర్హత ఉంటే పింఛన్లు వస్తాయి. అద్భుతాలు చేస్తామని చెప్పట్లేదు.. ప్రభుత్వం జవాబుదారీగా ఉంటుందని పవన్ అన్నారు. ఒక తరం కాదు..రెండు తరాల కోసం పనిచేయాలి. వారికి మంచి భవిష్యత్ ఇవ్వాలని అన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
మంగళవారం
02.07.2024



## అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చెయ్యండి

**డిప్యూటీ సీఎం భట్టిని కోరిన జగిత్యాల ఎమ్మెల్యే**

**జగిత్యాల బ్యూరో(జనంసాక్షి):**అర్ అంబేద్కర్ సచివాలయంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కలిసి జగిత్యాల పట్టణ నూకపల్లి లో డబల్ బెడ్ రూం ఇండ్ల విద్యుత్ శక్తి పనుల కోసం నిదులు మంజూరు కు వినతి పత్రాన్ని అందజేశారు.ప్రజలకు లబ్దిదారులకు సౌకర్యం కల్పించుటకు నిధుల మంజూరీ అవసరము అని ,ప్రజలు నివాసము వుండుటకు అవసరమగు విధ్యుత్ శక్తి లైన్ లు, విధ్యుత్ పానెల్ బోర్డు ల కోసం జగిత్యాల డబుల్ బెడ్ రూములు నూకపల్లి లబ్దిదారులకు పూర్తి విద్యుత్ సౌకర్యములు కల్పించుటకు , నిధులు మంజూరీ చేయగలరని వినతి పత్రం అందజేశారుఉప ముఖ్యమంత్రి నిధుల మంజూరుకు సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే తెలిపారు.

## బస్సు సౌకర్యం కల్పించండి

**ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన కౌన్సిలర్**



**జగిత్యాల క్రైమ్ (జనంసాక్షి) :** జగిత్యాల జిల్లాలోని సమీకృత కలెక్టరేట్ భవనంలో ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా రాయికల్ పట్టణ కౌన్సిలర్ త్వరగా శ్రీధర్ రెడ్డి కళాశాల విద్యార్థులకు బస్సు సౌకర్యంపై వినీత్ పత్రాన్ని అందజేశారు. రైకల్ మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివే విద్యార్థుల సౌకర్యార్థమై కళాశాల వేళలలో విద్యార్థుల కొరకై బస్సు సౌకర్యాన్ని ఏర్పాటు చేయాలని, సమయానుకూలంగా ఉదయం తొమ్మిది గంటల 30 నిమిషాల నుండి సాయంత్రం నాలుగు 30 నిమిషాల వరకు కళాశాల వేళలు ఆలూరు ,వీరాపూర్ధర్మాజీపేట,తట్లవాయి,లద్నాపూర్, దావనపల్లి, బస్తాపూర్, వడ్డే లింగాపూర్ ,కొత్తపేట ,మోటపల్లి, ఇటిక్యాల మీదుగా రింగ్ ఏర్పాటు చేయాలని కలెక్టర్‌ను కోరారు. నాలుగో వార్డ్ కౌన్సిలర్ తురుగా శ్రీధర్ రెడ్డి మల్లేష్ యాదవ్ పాల్గొన్నారు.

## సర్వసభ్య సమావేశం



**జమ్మికుంట (జనంసాక్షి):** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశానుసారం పిఏసిఎస్ చైర్మన్ పొనగంటి సంపత్ ఆధ్వర్యంలో సోమవారం ఆబాది జమ్మికుంటలో గల రైతు వేదికలో సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో పొనగంటి సంపత్ మాట్లాడుతూ ఈ సమావేశం ముఖ్య ఉద్దేశం రైతుబంధు, రైతు భరోసా, రైతుల ఆలోచన విధివిధానాల గురించి చర్చించడం అలాగే రైతుల సలహాలు సూచనలు తీసుకోవడం అని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వరరావు, జిల్లా అధికారులు మనోజ్ కుమార్, శ్రీనివాస్, వైస్ చైర్మన్ తిరుపతి రెడ్డి, దయ్యాల శ్రీనివాస్, పిఏసిఎస్ డైరెక్టర్లు, సంఘ సభ్యులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన పోలీస్ యాక్ట్ అమలు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి (జనంసాక్షి):** జిల్లాలో 30, 30 ఎ పోలీసు యాక్ట్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్.పి.సిహెచ్. సింధుశర్మతెలిపారు.జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో వుంచు కొని జులై నుండి 07 వరకు జిల్లా వ్యాప్తంగా 30,30 ఎ పోలీసు యాక్ట్ 1861 అమ లులో ఉంటుందని తెలిపారు. దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా జిల్లా ప్రజలు ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలిలు, పబ్లిక్ సమావేశాలు, సభలు, నిర్వహించరాదని తెలిపారు. అలాగే ప్రజా ధనాన్ని నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేయరాదని ఎస్.పి. హెచ్చరించారు.జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు సహకరించాలని తెలిపారు.



# రాజన్న కోడెల ఉచిత పంపిణీ

**నిబంధనల మేరకు అర్హులను ఎంపిక చేయాలి: రాజన్నసిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ..**



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి (జనంసాక్షి):** వేములవాడ రాజరాజేశ్వర స్వామి వారికి భక్తులు సమర్పించే నిజ కోడెలను ఆలయ ఆధ్వర్యంలోని గోశాలలో సంరక్షిస్తుంటారు. ఈ క్రమంలో గోశాలలో కోడెల సంఖ్య పెరిగిపోవడంతో కోడెలు,ఆవులను ఉచిత పంపిణీకి అర్హులైన వారి నుంచి దరఖాస్తుల తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు.గురువారం జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్లో వేములవాడ ఆలయ గోవుల ఉచిత పంపిణీ పై తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ భక్తులు తమ మొక్కుబడి కింద సమర్పించబడిన కోడెలు, ఆవులు అధికంగా ఉండడంతో ఆసక్తి గల అర్హులైన రైతులు,ఆలయ గోశాలలు, ప్రైవేట్ గోశాలలు,హిందూ మతాల వారికి అదనపు కోడలు ఆవులను ఉచితంగా పంపిణీ చేయుటకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామన్నారు. అర్హులైన రైతులు ఆలయ గోశాలలనిర్వహించువారు ప్రైవేట్ గోశాలలు నిర్వహించేవారు హిందూ మతాలకు సంబంధించిన వారి నుంచి దరఖాస్తులు రాకపోయినచో, రైతు సంఘాలు లేదా సొసైటీలకు అవకాశం ఇవ్వబడుతుందని, కోడెలు గోవులు కావలసిన వారు దేవస్థానం ఈవో కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలన్నారు.గోవుల పంపిణీకి దరఖాస్తులు నిర్దిష్ట గడువులోపు వచ్చిన దంఖాస్తులను క్షేత్రస్థాయిలో ప్రభుత్వంచే నిర్మించబడిన ఐదుగురు కమిటీ పరిశీలించి, అర్హులైన లబ్ధిదారులను నిబంధనల ప్రకారం పకడ్బందీగా ఎంపిక చేయాలన్నారు.తిప్పాపురం. లోని గోశాలలో అదనపు షేడ్ల నిర్మాణం,సీసీ ఫ్లోరింగ్, డ్రైనేజ్ నిర్మాణం కొరకు దేవాదాయ శాఖ కమిషనర్ కోటి రూపాయల నిధులు మంజూరు చేశారని, ఆ పనులు త్వరితగతిన పూర్తి చేయుటకు షాట్ టెండర్ ప్రక్రియ ముగిసిందని, పనులు వెంటనే ప్రారంభించి పూర్తి చేయాలని కలెక్టర్ ఆలయ అధికారులకు సూచించారు. ఉచిత గోవులకు సంబంధించి దరఖాస్తుల ఆహ్వానము సమాచారం ఆన్ లైన్, గూగుల్ లింక్, దేవస్థానం వెబ్ సైట్, ఆఫ్ లైన్ నందు అందుబాటులో ఉంచాలన్నారు.ప్రతి ఒక అర్హులకు కోడెలు ఆవులు జియో ట్యాగింగ్ చెసి ఏ విధంగా పంపిణీ చేయాలో ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. గోశాల నుంచి కోడెలు, ఆవులు పంపిణీ చేసిన తర్వాత వాటి నిర్వహణ పకడ్బందీగా ఉండాలని, జిల్లాలోని అధికారులు ఆకస్మికంగా తనిఖీ చేయడం జరుగుతుందన్నారు.గోశాల నుంచి పంపిణీ చేసే ప్రతి కోడె,ఆవులకు వైద్య పరీక్షలు నిర్వహించి వాటి ఆరోగ్య రిపోర్ట్ 3 కాపీలు సిద్దం చేయాలని, ఒక కాపీ లబ్ధిదారుడికి, రెండవ కాపీ వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి, మూడవ కాపీ సిరిసిల్ల జిల్లా పశు సంవర్ధక శాఖ వద్ద ఉండాలన్నారు.పంపిణీ చేసిన వాటిని సైతం కొన్ని రోజులు పశుసంవర్ధక శాఖ నుంచి వైద్యులు వెళ్లి పరిశీలించడం జరుగుతుందన్నారు .దేవస్థానం పంపిణీ చేసిన కోడెలు, ఆవుల పట్ల హింసకు పాల్పడినా, నిర్లక్ష్యం వహించిన చట్ట ప్రకారం అత్యంత కఠిన చర్యలు ఉంటాయన్నారు.అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, ఆర్డిఓ రాజేశ్వర్, ఆలయ ఈఓ వినోద్ రెడ్డి,జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డా. కొమరయ్య, ఎన్జీవో మోటూరి మధు ఈఈ రాజేష్, ఏఈఓ శ్రీనివాస్, సంబంధిత ఆలయ అధికారులు పాల్గొన్నారు.

# పదవి లేకపోయినా ప్రజాసేవలో ఉండాలి

- పార్టీలకు అతీతంగా పనిచేస్తా
- ప్రజా ప్రతినిధుల బిల్లులు నిలిపి వేయవద్దు
- కరెంటు సమస్య పునరావృతం కావద్దు
- పెండింగ్ పనులపై దృష్టి సారిస్తా
- ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు



**సుల్తానాబాద్,జూలై 01(జనంసాక్షి) :** ప్రజాప్రతినిధులు పదవి ఉన్నా లేకపోయినా నిరంతరం ప్రజాసేవలో ఉండాలని ఎమ్మెల్యే విజయ రమణారావు సూచించారు. మంగళవారం స్థానిక మండల ప్రజా పరిషత్ చివరి సర్వసభ్య సమావేశం ఎంపీపీ బాలాజీ రావు అధ్యక్షతన జరగగా ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన ముందుగా అన్ని శాఖల అధికారులతో రివ్యూ మీటింగ్ నిర్వహించారు. గర్రెపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఐదు బెడ్లకే పరిమితం అయ్యిందని తద్వారా ప్రజలకు ఇబ్బందులు ఎదురవుతున్న దృష్ట్యా నాలుగు రోజుల తర్వాత జిల్లా వైద్యాధికారి తో పాటు వైద్య సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేసి ప్రజలకు మెరుగైన వైద్యం కోసం కృషి చేస్తానన్నారు. అంతేకాకుండా ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు అనుదీప్ మండలంలోని అన్ని సబ్ సెంటర్ల పనితీరుపై పర్యవేక్షించాలని సూచించారు.అన్ని మండలాలలో కరెంట్ పరిస్థితి బాగున్న సుల్తానాబాద్ మండలంలో మాత్రం కోతలు ఎందుకు ఉంటున్నాయని కరెంట్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సుల్తానాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు నిర్లక్ష్యం చేస్తున్నారని డాక్టర్లు కాకుండా సిబ్బందితో రోగులకు పరీక్షలు నిర్వహించడం సమంజసం కాదని సభలో పలువురు ఎంపిటిసిలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ నిర్లక్ష్యంతో వైద్యం అందడం లేదని పలువురు మండల సమావేశంలో ఆరోపించారు.తన పదవి కాలాన్ని పూర్తి చేసుకుంటున్న ఎంపీపీ బాలాజీ రావు దంపతులను ఎంపీటసీలను ఎమ్మెల్యే విజయరామరావును పలువురు అధికారులు ఘనంగా సన్మానించి మెమొంటోలు అందజేశారు. జడ్పీటీసీ స్వరూప ప్రకాష్ రావు, ఎంపీడీవో దివ్యదర్శనరావు, తాసిల్దార్ మధుసూదన్ రెడ్డి, మండల వైస్ చైర్మన్ స్వప్న రామ్ రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు ఫకీర్ యాదవ్ రమేష్ గట్టు శ్రీనివాస్ రాజమణి లక్ష్మి సత్యనారాయణ అనూష నిర్మల అనిత విజయ రమణారెడ్డి సింగిల్ విండో చైర్మన్ గడ్డం మహిపాల్ రెడ్డి ,సందీప్ రావు ,మోహన్ రావు ,కోట వీణ రాజ, మల్లారెడ్డి ,కరెంటు ఏఈ శంకర్ ,వెటర్నరీ డాక్టర్ రఘుపతి రెడ్డి ,ఏపీఎం శ్రీనివాస్ ,గర్రెపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు అనుదీప్, ఎంపీ ఓ ఫయాజ్ అలీ తో పాటు కార్యదర్శులు వివిధ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## ముగిసిన జాతీయ సమైక్యత శిబిరం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జులై 1 (జనంసాక్షి)** కామారెడ్డి జిల్లా కేంద్రంలో గత నాలుగు రోజులుగా నిర్వఇస్తున్న జాతీయ సమైక్యతా శిబిరం ఆదివారం అట్టహాసంగా ముగిసింది. దేశంలో ప్రతి ఒక్కరు సమైక్యత భావం పెంపొందించాలనిడాక్టర్ టి వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. వివిధ రాష్ట్రాల యువజన సభ్యులు ప్రదర్శించిన సంస్కృతిక కార్యక్రమాలు పలువురుని ఆకట్టుకున్నాయి.దేశ ఐక్యతకు నిర్మాణానికి యువత కట్టుబడి ఉండాలని శిబిరం నిర్వాహకులు మహమ్మద్ అల్లావుద్దీన్ పేర్కొన్నారు. 21 నుండి ప్రారంభమైన ఏ శిబిరంలో 14 రాష్ట్రాలు నుండి 250 మంది యువతీ యువకులు శిబిరం సందర్భంగా యూత్ పార్లమెంట్ ,గ్రూప్ డైనమిక్స్, లాంగ్వేజ్ క్లాసెస్ ,టాలెంట్ ఎక్స్చేంజెస్ లాంటి పలు శిక్షణ కార్యక్రమాలు ఎంతో రెట్టింపు ఉత్సాహంతో విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.శ్రీనివాస్ మాట్లాడుతూ దేశభక్తి, దేశ సేవ, దేశ నిర్మాణం అనే అంశాలను ప్రతిబింబించే విధంగా తయారుచేసిన పలు జానపద కళా రూపాలను విద్యార్థి వాలంటీర్లు ప్రదర్శించారని పేర్కొన్నారు. విద్యార్థులు దేశభక్తిని పెంపొందించుకొని తద్వార దేశ నిర్మాణానికి పాటుపడాలని పూర్వ విద్యార్థి వాలంటీర్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ అల్లె శ్రీనివాస్ పేర్కొన్నారు. ఆయా రాష్ట్రాలు నుంచి వచ్చిన విద్యార్థి వాలంటీర్ల నాయకులకు మెమొంటోతో పాటు శాలువాతో సత్కరించి మిగతా విద్యార్థిని విద్యార్థులందరికీ నేషనల్ లిమిటెడ్ ప్రాజెక్ట్ చైర్మన్ టి వెంకటేశ్వర్లు చేతుల మీదుగా సర్టిఫికెట్లు ప్రధానం చేశారు.వివిధ రాష్ట్రాల విద్యార్థి వాలంటీర్ల నాయకులు తెలంగాణ నుండి మహమ్మద్ అల్లావుద్దీన్,నిహారిక,పరుశురాం,చందు,మక్సుద్, పవన్, రాజ్ కుమార్,కుల్దీప్,దివ్య మానస,జెస్సికా, సాంచీ,జల్లే.యాకమూర్తి ఎన్. గణేష్ ,కే. మహేష్ ఈ. పవన్. అస్సాం నుండి కనిత, హాజరిక, ఒడిస్సా నుండి గోవింద్, అమిత్ కోటే ,సాహిల్ యాదవ్, డాక్టర్ ప్రశాంత్, డాక్టర్ సుధాకర్, డాక్టర్ సుధీర్ మహమ్మద్ ఫిరోజ్ పాల్గొన్నారు.

## రాజకీయాల్లో పదవులు శాశ్వతం కాదు

**ఎంపీపీ జనగామ శరత్ రావు**



ముస్తాబాద్ (జనంసాక్షి):రాజకీయాల్లో పదవులు శాశ్వతం కాదని పదవీకాలంలో చేసిన అభివృద్ధి పనులు శాశ్వతంగా నిలిచి ప్రజలు గుర్తిస్తారని ఎంపీపీ జనగాం శరత్ రావు అన్నారు మండల కేంద్రంలోని ఎంపీపీ కార్యాలయంలో ఎంపీటీసీల సమక్షంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎంపీపీగా పనిచేయడాన్ని ఎంతో సంతోషం ఉంది అన్నారు మండలంలోని అన్ని గ్రామాల్లో టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సిరిసిల్ల శాసనసభ్యులు కేటీ రామారావు సహకారంతో మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి లో ముందంజలో ఉంచామని సంతోషాన్ని ఇచ్చిందన్నారు. చరిత్రలో నిలిచిపోయే విధంగా ముస్తాబాద్ మండలములోని మెట్ట గ్రామాల్లో సాగునీరు వస్తుందని ఎవరు ఊహించని విధంగా కేటీఆర్ కెసిఆర్ సహకారంతో మల్లన్న సాగర్ నిర్మాణం జరగడం దాని కాలువల ద్వారా ముస్తాబాద్ మండలంలోని మెట్ట ప్రాంత గ్రామాల్లో కాలువల ద్వారా నీటిని తెచ్చి చెరువు కుంటలనిపి వ్యవసాయ రంగాన్ని ముందు ఉంచామని తృప్తినిచ్చిందన్నారు. నాటి మంత్రి కేటీఆర్ సహకారంతో మండలాన్ని కోట్ల రూపాయలతో అన్ని రంగాల్లో అభివృద్ధిలో నిలుపామనే తృప్తితోపాటు ప్రజలకు దగ్గరై ప్రతి గ్రామంలో అభివృద్ధి చేశామన్న తృప్తినిచ్చిందని పేర్కొన్నారు గత ఐదేళ్ల పాలనలో తనకు సహకరించిన అధికారులకు ప్రజలకు ప్రజాప్రతినిధులకు పాత్రికేయ మిత్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. శాలులతో ఘనంగా సన్మానించారు, ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అక్కరాజు శ్రీనివాస్, మండల కో ఆప్షన్ సాదుల్ పప్పా, ఎంపీటీసీలు గుండెలి శ్రీనివాస్, దుబ్బాక స్వేచ్ఛ రాజు, కంచం మంజుల నర్సింలు, కొండని బాలకిషన్, సోమిరెడ్డి చంద్రన్న, బైతి నవీన్, గొప్ప శ్రీధర్, ప్రజా ప్రతినిధులు, మండల, సూపరింటెండెంట్ శ్రీనివాస్ , మండల పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు

## కేటీఆర్‌కు స్వాగతం పలికిన చల్ల హరిశంకర్

**కరీంనగర్ బ్యూరో(జనంసాక్షి):** సోమవారం జగిత్యాలలో బిఆర్ఎస్ పార్టీ సమావేశ కార్యక్రమానికి వెళుతున్న బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు కి కరీంనగర్ లో పూల మొక్క ఇచ్చి స్వాగతం పలికిన బిఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షులు చల్ల హరి శంకర్. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్లు, కో ఆప్షన్ మెంబర్లు, డివిజన్ అధ్యక్షులు, డివిజన్ ఇన్ చార్జీలు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, పార్టీ శ్రేణులు, నాయకులు కార్యకర్తలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## వేములవాడ ఏఎస్పీగా శేషాద్రిని రెడ్డి

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి (జనంసాక్షి):** వేములవాడ ఏఎస్పీగా గ్రేహౌండ్స్ లో విధులు నిర్వహిస్తున్న శేషాద్రిని రెడ్డిని నియమిస్తూ సి ఎస్ శాంత కుమారి సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇక్కడ డిఎస్పీగా విధులు నిర్వహిస్తున్న నాగేంద్ర చారిని బదిలీ చేస్తూ పోస్టింగ్ కేటాయించలేదు. రాష్ట్రంలో నూతన జిల్లాల ఏర్పాటులో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లాను ఏర్పాటు చేయాగా వేములవాడను సబ్ డివిజనల్ ఏర్పాటు చేసి డిఎస్పి అధికారులు నియమించారు. పోలీస్ సబ్ డివిజనల్ ఏర్పాటు అయిన అనంతరం డిఎస్పి ర్యాంక్ అధికారులు మాత్రమే విధులు నిర్వహిస్తున్నారు.ప్రస్తుత బదిలీల్లో భాగంగా వేములవాడకు ఐపీఎస్ అధికారిని ఏఎస్పీగా నియమించడంతో రాష్ట్ర ప్రభుత్వం వేములవాడపై ప్రత్యేక దృష్టి సారించినట్లు చర్చ కొనసాగుతుంది.ఎస్పీ అఖిల్ మహాజన్ వేములవాడ ఏఎస్పీగా శేషాద్రిని రెడ్డి రావడంతో జిల్లాలో ఇద్దరు ఐపీఎస్ అధికారులు పనిచేయనున్నారు.





కరీంనగర్‌లో..



వేములవాడలో..

## ఘనంగా డాక్టర్స్ డే

ఊరూరా డాక్టర్సడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ డా. భాస్కర్ మాదేకర్ ఉదార నేత్ర వైద్యశాలలో డాక్టర్లు పి.శ్వేత, డా. స్వాతి, హరిక, మైమున మహవిష్ , స్వాతి శ్రీ లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి డి ఏంహెచ్ఓ జి. సుజాత ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. వైస్ చైర్మన్ చిదుర సురేష్ , కార్యదర్శి ప్రకాష్ హోల్ల, ట్రస్ట్ సభ్యులు డా. టి .మురళీధర్ రావు, ఇంజినీర్ కోల అన్నా రెడ్డి, క్లబ్ అధ్యక్షులు ముక్క శరత్ కుమార్, కార్యదర్శి మృదం శివకంత్ తదితరులు పాల్గొన్నారు. వేములవాడ కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో వైద్యుల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. వైద్యులు పద్మలత, శ్రీనివాసును పాఠశాల కరస్పాండెంట్ సన్నిధి వెంకట కృష్ణ శాలువాలతో సన్మానించారు. ముస్తాబాద్ మండల కేంద్రంలో స్థానిక పీపుల్స్ ప్రైవేట్ వైద్యశాలలో ప్రభుత్వ వైద్యశాలలో జాతీయ వైద్య దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. సిరిసిల్లలో తెలంగాణ ప్రైవేట్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి సుమన్ మోహన్ రావును ఆత్మీయంగా సత్కరించారు.చొప్పదండిలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం వైద్యుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. బోధన్‌లో లయన్స్ కంటి ఆసు పత్రిలో లయన్స్ క్లబ్ ఆఫ్ బోధన్ ఆధ్వర్యంలో సోమవారం డాక్టర్స్ డే ను ఘనంగా నిర్వహించారు. జగిత్యాలలో మాతా శిశు కేంద్ర సూపర్ స్పెషాలిటీ ప్రభుత్వ ఆస్పత్రిలో తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ,ఆర్ఎంఎ ,పిఎంపిల ఆధ్వర్యంలో జాతీయ వైద్యుల దినోత్సవం నిర్వహించారు కమా న్పూర్‌లో డాక్టర్స్ డే సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ కమాన్ పూర్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని విజయనర్సింగ్ హోమ్ డాక్టర్ విజయ్ కుమార్ దంపతులకు శాలువా కప్పి, మెమంటో అందజేశారు. సుల్తానాబాద్‌లో లయన్స్ క్లబ్ ఆఫ్ సుల్తానాబాద్ ఆధ్వర్యంలో పట్టణంలోని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులకు, సిబ్బందికి జ్ఞాపికలను అందజేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఎల్లారెడ్డిపేటలో ప్రపంచ వైద్యుల దినోత్సవం సందర్భంగా వైద్యులను బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య ఘనంగా సన్మానించారు.



ఎల్లారెడ్డిపేటలో..



జగిత్యాలలో..



బోధన్‌లో..



చొప్పదండిలో..



కమాన్‌పూర్‌లో..



సిరిసిల్లలో..



సుల్తానాబాద్‌లో..



ముస్తాబాద్‌లో..

## ప్రభుత్వభూమి కబ్జాదారులపై చర్యలు తీసుకోండి

**అదనపు కలెక్టర్‌కు కార్పొరేటర్ శ్రీనివాస్ ఫిర్యాదు**



**కరీంనగర్ బ్యూరో, జులై 01 (జనంసాక్షి) :** ఒకటో డివిజన్ తీగల గుట్టపల్లి పరిధిలోని ప్రభుత్వ శిఖం భూమిని కబ్జా చేస్తున్నారని, అట్టి స్థలాన్ని భూ కబ్జాదారుల నుండి కాపాడాలని కార్పొరేటర్ కోలగని శ్రీనివాస్ సోమవారం అదనపు కలెక్టర్, ఇన్చార్జి మున్సిపల్ కమిషనర్ ప్రఫూల్ దేశాయ్ కి ఫిర్యాదు చేసి వినతిపత్రం సమర్పించారు. ముఖ్యంగా తీగలగుట్టపల్లిలోని సర్వేనెంబర్ 103 లోని మాలకుంట వద్ద 15 ఎకరాల 31 గుంటల ప్రభుత్వ శిఖం భూమి ఉం దని పేర్కొన్నారు. ఇట్టి శిఖం భూమిని కొంత మంది భూ కబ్జాదారులు ఆక్రమించుకొని కబ్జా చేస్తున్నారన్నారు. ఇక్కడి ప్రభుత్వ శిఖం భూమిని భూకబ్జాదారుల నుండి రక్షించడానికి తక్షణం చర్యలు తీసుకోవాలన్నారు. ఎమ్మార్వో, సర్వేయ ర్లతో సర్వే చేయించి శిఖం భూమికి హద్దురాళ్ళు ఏర్పాటుచేసి , ప్రజా ప్రయోజనాలు అవసరాల కోసం ఇక్కడి భూమిని వినియోగించాలని ఆయన వినతిపత్రంలో కోరారు.



## సీజనల్ వ్యాధులు రాకుండా చర్యలు

**మున్సిపల్ చైర్ పర్సన్**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 1 (జనంసాక్షి):** సీజనల్ వ్యాధులు రాకుండా జాగ్రత్త తీసుకోవాలని మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ అన్నారు.కామారెడ్డి పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన మెప్మా ఆర్పిల రివ్యూ మీటింగ్ కు ముఖ్య అతిథిగా విచ్చేసిన మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ మాట్లాడుతూ, ప్రభుత్వ సర్వేలు మరియు సిజినల్ వ్యాధులు రాకుండా జాగ్రత్త తీసుకోవాలని, మెప్మా మున్సిపల్ కు ఒక కుటుంబం లాంటిదని అందరూ ఆర్పీలు కలిసికట్టుగా పని చేసుకోవాలని ఏమైనా సమస్యలు ఉంటే పిడి దృష్టికి తీసుకెళ్లాలని చైర్పర్సన్ చెప్పడం జరిగింది. మున్సిపల్ కమిషనర్ సుజాత, మెప్మా పిడి. శ్రీధర్ రెడ్డి, డీ ఈవో. జీవిత,సి ఓ.అనసూయ,ఆర్పీలు పాల్గొన్నారు.

## ఆ బాలుడికి చికిత్స అందించండి

ఎల్వోసీ మంజూరు చేసింది.ప్రస్తుతం అదిల్ అహ్మద్ ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీసిన శ్రీనివాస్ సీఎంఆర్ఎఫ్ కింద అవసరమైన సా యం అందిస్తామని కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు.

## ప్రభుత్వ సలహాదారుగా శ్రీనివాసరాజు నియామకం

దేవస్థానం జేఈవోగా సుదీర్ఘకాలంగా పనిచేసిన కేఎస్ శ్రీనివాసరాజు వీఆర్ఎస్ తీసుకున్న సంగతి తెలిసిందే. ఏపీ ఐఏఎస్ క్యాడర్‌లో 2001 బ్యాచ్‌కు చెందిన ఆయన 2011లో వైజాగ్ డిప్యూటీ కమిషనర్‌గా ఉన్న సమయంలో టీటీడీ జేఈవోగా నియమితులయ్యారు. ఏప్రిల్ 20వ తేదీన జేఈవోగా బాధ్యతలు తీసుకుని 2019 జూన్ వరకు ప్రభుత్వాలతో సంబంధం లేకుండా ఎనిమిదేళ్ల రెండు నెలలపాటు పనిచేశారు. నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి, చంద్రబాబు నాయుడు ప్రభుత్వాల్లో జేఈవోగా విధులు నిర్వహించి, టీటీడీలో తనదైన ముద్ర వేశారు.అయితే జగన్ ప్రభుత్వం వచ్చాక ఆయన ఇంటర్ కేడర్‌పై తెలంగాణ రాష్ట్రానికి వచ్చారు. తెలంగాణలో నాలుగేండ్ల పాటు రహదారులు భవనాలశాఖ ముఖ్య కార్యదర్శిగా విధులు నిర్వర్తించారు. మార్చి నెలతో డిప్యుటేషన్ గడువు ముగియడంతో పొడిగింపునకు క్యాట్‌ను ఆశ్రయించారు. అనుమతి రాకపోవడంతో ఏపీకి రాక తప్పలేదు. గత మే నెలలో ఏపీ సీఎస్‌కు రిపోర్టు చేశారు. టీటీడీ ఈవోగా వచ్చేందుకు తీవ్రస్థాయిలో ప్రయత్నాలు చేసినా కూటమి ప్రభుత్వం శ్యామలరావును ఈవోగా నియమించింది. దీంతో ఈనెల 19వ తేదీన శ్రీనివాసరాజు వీఆర్ఎస్ కోసం దరఖాస్తు చేసుకున్న నేపథ్యంలో గత వారం ఆమోదం తెలుపుతూ ఏపీ ప్రభుత్వ సీఎస్ ఉత్తర్వులు జారీ చేశారు.



# మేమూ క్రికెట్ ఆడుతాం..

ప్రపంచ క్రికెట్‌లో అఫ్గనిస్థాన్ జట్టు సంచలనాలకు కేరాఫ్. పొట్టి ప్రపంచ కప్‌లో ఏకంగా సెమీ ఫైనల్‌కు దూసుకెళ్లిన రషీద్ ఖాన్ బృందం తమ దేశంలో క్రికెట్‌కు ఆదరణ తగ్గలేదని చాటింది. అయితే.. ఆ దేశంలోనే పుట్టిన అమ్మాయిలు మాత్రం అన్ని ఆటలకు దూరమయ్యారు. వరల్డ్ కప్‌లో పురుషుల జట్టు సంచలన విజయాలు చూశాక.. వాళ్లలో క్రికెట్ ఆడాలనే కోరిక మళ్లీ చిగురించింది. తమకు నచ్చిన క్రికెట్ ఆడాలని ఆశపడుతున్నారు. గతంలో అఫ్గనిస్థాన్ జట్టుకు ఆడిన 17 మంది అమ్మాయిల బృందం అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్‌కు ఓ లేఖ రాసింది. ఆస్ట్రేలియాలో తమకోసం శరణార్థుల జట్టును ఏర్పాటు చేయాలని ఐసీసీని ప్రాధేయపడింది. 'అఫ్గనిస్థాన్ పురుషుల జట్టు మాదిరిగానే మేమూ పెద్ద టోర్నీల్లో ఆడాలని కలగంటున్నాం. క్రికెట్ ఆడాలనుకుంటున్న అమ్మాయిలకు శిక్షణ ఇచ్చి అఫ్గన్ మహిళల శక్తిని ప్రపంచానికి చాటుతాం. అందుకోసం మీరు మాకు కోచ్‌ల నియామకంతో పాటు ఆర్థికంగానూ అండగా నిలవాలి. మా కలను నిజం చేసుకొనే అవకాశం కల్పించండి. మేమంతా ఒకే జట్టుగా ఆడాలని అనుకుంటున్నామ'ని ఆ లేఖలో అఫ్గన్ అమ్మాయిలు తమ గోడును వెల్లబోసుకున్నారు. ప్రపంచ క్రికెట్‌లో మహిళలను ప్రోత్సహిస్తూ ఐసీసీ టోర్నీల ప్రైజ్‌మనీ పెంచిన ఐసీసీ.. అఫ్గన్ అమ్మాయిల వినతిపై ఎలా స్పందిస్తుందో చూడాలి.

# కొత్త కోచ్‌తోనే శ్రీలంక సిరీస్?

## టీమిండియా కాబోయే హెడ్ కోచ్‌పై బీసీసీఐ సెక్రటరీ జైషా



టీ20 ప్రపంచకప్‌తో టీమిండియా హెడ్ కోచ్ రాహుల్ ద్రవిడ్ పదవీకాలం ముగిసింది. ఐసీసీ ట్రోఫీని నెగ్గి భారత ఆటగాళ్లు కోచ్‌కు ఘన వీడ్కోలు పలికారు. ఇక ప్రస్తుతం కాబోయే కోచ్ ఎవరనే చర్చ మరోసారి మొదలైంది. హెడ్ కోచ్ దరఖాస్తులు ఆహ్వానించడంతో పాటు ఇంటర్వ్యూలు సైతం నిర్వహించింది. ఇందులో ఎవరిని ఎంపిక చేశారన్నది ప్రకటించలేదు. తాజాగా బీసీసీఐ సెక్రటరీ జైషా కొత్త చీఫ్ నియామకానికి సంబంధించి కీలక అప్‌డేట్ ఇచ్చారు. శ్రీలంక సిరీస్‌లో టీమిండియా కొత్త కోచ్‌తో ఆడుతుందన్నారు. ఇటీవల క్రికెట్ అడ్వైజరీ కమిటీ కొత్త కోచ్‌కు ఇంటర్వ్యూలు చేసిందని గుర్తు చేశారు. ఇందులో ఒకరిని హెడ్ కోచ్‌గా ఎంపిక చేసి.. త్వరలో ప్రకటిస్తారన్నారు. ఇక కొత్త కోచ్ పదవీకాలం జూలై 2024 నుంచి 31 డిసెంబర్ 2027 వరకు సాగుతుంది.
జూన్ 18న బీసీసీఐ క్రికెట్ అడ్వైజరీ కమిటీ గౌతమ్ గంభీర్, డబ్ల్యూవీ రామన్ ప్రధాన కోచ్ పదవికి ఇంటర్వ్యూ చేసిన విషయం తెలిసిందే. శ్రీలంక పర్యటనలో జూలై 27 నుంచి ఆగస్టు 7 మధ్య పర్యటించనున్నది. ఇందులో టీ20లతో పాటు వన్డే సిరీస్‌లో ఆడనున్నది. ఇక టీ20 వరల్డ్ గెలుపొందిన అనంతరం కెప్టెన్ రోహిత్ శర్మ రిటైర్‌మెంట్ ప్రకటించిన విషయం తెలిసిందే. ప్రస్తుతం టెస్టులు, వన్డేల్లోనే ఇండియాకు సారథ్య బాధ్యతలు చూసుకోనున్నాడు. ప్రస్తుతం టీ20 కెప్టెన్ రేసులో హార్దిక్ పాండ్యా ముందువరుసలో ఉన్నాడు. వెస్టిండిస్, అమెరికా వేదికగా జరిగిన టీ20 వరల్డ్ కప్‌లో వైస్ కెప్టెన్‌గా ఎంపికయ్యాడు. అయితే, అంశంపై జైషా స్పందిస్తూ.. 'కెప్టెన్సీపై నిర్ణయాన్ని సెలెక్టర్లు తీసుకుంటారు. వారితో చర్చించిన తర్వాత దాన్ని ప్రకటిస్తాం. హార్దిక్ గురించి అడిగారు. అతని ఫామ్‌పై చాలా ప్రశ్నలు ఉన్నాయి. కానీ, తాము, సెలెక్టర్లు విశ్వాసం చూపించాం. పాండ్యా తనను తాను నిరూపించుకున్నాడు' అన్నారు. గత పదేళ్లలో పలు టోర్నీలో ఫైనల్‌కు చేరినా.. టైటిల్స్‌ను గెలుచుకోలేదని.. ప్రస్తుతం ఆ కరువును తీర్చిందన్నారు. ఇకపై విజయపరంపర కొసాగుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.



# ఏకైక టెస్టులో భారత్ జయభేరి

- చెపాక్ వేదికగా దక్షిణాఫ్రికా, భారత్ మధ్య టెస్టు మ్యాచ్
- సఫారీ జట్టుపై భారత్ బంపర్ విక్టరీ
- ఈ మ్యాచ్‌లో భారత స్పిన్నర్ స్నేహ్ రాణా అరుదైన రికార్డు
- ఒకే మ్యాచ్‌లో 10 వికెట్లు తీసిన రెండో ఇండియన్ బౌలర్‌గా స్నేహ్ రాణా

సొంతగడ్డపై తమకు తిరుగులేదని టీమిండియా మరోసారి చాటింది. వన్డే సిరీస్‌లో దక్షిణాఫ్రికాను వైట్‌వాష్ చేసిన అమ్మాయిలు ఏకైక టెస్టులోనూ పంజా విసిరారు. దాంతో, నాలుగో రోజే హర్మన్‌ప్రీత్ కౌర్ బృందం జయభేరి మోగించింది. రెండో ఇన్నింగ్స్‌లో37 పరుగుల లక్ష్యాన్ని వికెట్ కోల్పోకుండా ఛేదించి.. 10 వికెట్ల తేడాతో సూపర్ విక్టరీ కొట్టింది. సంచలన బౌలింగ్‌తో ప్రత్యర్థిని కుప్పకూల్చిన స్పిన్నర్ స్నేహ్ రానా(8/77, 2/111) 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్'గా ఎంపికైంది.
భారత జట్టు మొదటి రోజు నుంచే మ్యాచ్‌పై పట్టు బిగించింది. ఓపెనర్లతో సహా మిడిలార్డర్ విధ్వంసంతో కెప్టెన్ హర్మన్‌ప్రీత్ 603 వద్ద ఇన్నింగ్స్ డిక్లేర్ చేసింది. అనంతరం స్పిన్నర్ స్నేహ్ రానా(8/77) దక్షిణాఫ్రికా బ్యాటర్లను బెంబేలెత్తించింది. 77 పరుగులకే 8 వికెట్లు తీసి పర్యాటక జట్టును కుప్పకూల్చింది. దాంతో, సఫారీ జట్టు 266 పరుగులకే ఆలౌటయ్యింది. అనంతరం ఫాలోఅన్ ఆడిన సఫారీలకు ఆదిలోనే షాక్ తగిలింది.
అయితే.. సునే లస్(109) సెంచరీతో కదం తొక్కగా.. లారా వొల్వార్ట్(122) కెప్టెన్ ఇన్నింగ్స్ ఆడింది. దాంతో, మూడో రోజు ఆట ముగిసే సరికి దక్షిణాఫ్రికా 2 వికెట్ల నష్టానికి 232 రన్స్ కొట్టింది. అయితే.. నాలుగో రోజు దీప్తి శర్మ, స్నేహ్ రానాల విజృంభణతో మరో 141 రన్స్ చేసిందంతే. ఆ తర్వాత 37 పరుగుల స్వల్ప పరుగుల లక్ష్యాన్ని భారత జట్టు అలవోకగా ఛేదించింది. తొలి ఇన్నింగ్స్‌లో రెచ్చిపోయి ఆడిన షఫాలీ వర్మ(24 నాటౌట్), శుభా సతీశ్(13 నాటౌట్) లు మళ్లీ చితక్కొట్టారు. దాంతో, 10 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది.

**ఫాస్టెస్ట్ డబుల్ సెంచరీ**

భారత తొలి ఇన్నింగ్స్‌ను కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ 603 వద్ద డిక్లేర్ చేసింది. టాస్ గెలిచిన టీమిండియాకు ఓపెనర్లు శుభారంభమిచ్చారు. సఫారీ బౌలర్లను ఉతికేసిన ఓపెనర్ షఫాలీ వర్మ (205) ఫాస్టెస్ట్ డబుల్ సెంచరీతో రికార్డులు బద్దలు కొట్టేసింది. ఇక వన్డే సిరీస్‌లో రెండు సెంచరీలతో మెరిసిన స్మృతి మంధానా (149)ల సుదీర్ఘ ఫార్మాట్‌లోనూ సఫారీలను బాదేసింది.
తొలి వికెట్‌కు ఈ జోడీ 192 పరుగుల రికార్డు భాగస్వామ్యంతో చరిత్ర సృష్టించింది. షఫాలీ, మంధాన మెరుపులతో డీలా పడిన దక్షిణాఫ్రికా బౌలర్లను జెమీమా రోడ్రిగ్స్(55), హర్మన్‌ప్రీత్ కౌర్(69), రీచా ఘోష్(86)లు మరింత ఏడిపించేశారనుకో. ఈ ముగ్గురూ అర్ధ సెంచరీలతో జట్టుకు కొండంత స్కోర్ అందించారు.



## మూడు ఫార్మాట్లలో 'సెంచరీ'..

భారత పర్యటనను ఓటమితో ముగించిన దక్షిణాఫ్రికా కెప్టెన్ లారా వొల్వార్ట్ అరుదైన ఘనత సొంతం చేసుకుంది. టీమిండియాతో చెపాక్ స్టేడియంలో జరిగిన ఏకైక టెస్టులో లారా శతక గర్జన చేసింది. తద్వారా మూడు ఫార్మాట్లలో సెంచరీ చేసిన మూడో క్రికెటర్‌గా సఫారీ సారథి చరిత్ర సృష్టించింది. అంతర్జాయ క్రికెట్‌లో వన్డే, టీ20, టెస్టుల్లో వంద కొట్టిన మూడో మహిళా క్రికెటర్‌గా లారా రికార్డు నెలకొల్పింది. ఆమె కంటే ముందు ఇంగ్లండ్ మహిళా క్రికెటర్లు హీథర్ నైట్, టమ్మీ బ్యూమంట్‌లు మూడు ఫార్మాట్లలో సెంచరీలు బాదేశారు. ఇది వరకూ వన్డే, టీ20ల్లో సెంచరీ బాదేసిన లారా.. ఇప్పుడు టెస్టు శతకంతో ఈ అరుదైన క్లబ్‌లో లారా చోటు దక్కించుకుంది.


# సింగపూర్‌లో ప్రపంచ చాంపియన్‌షిప్..

## భారత గ్రాండ్‌మాస్టర్‌ను ఢీ కొట్టేది అతడే..?

ప్రపంచ చెస్ చాంపియన్‌షిప్ టోర్నీఆతిథ్యమివ్వాలనుకున్న భారత్‌కు నిరాశే ఎదురైంది. ఈ ప్రతిష్ఠాత్మక టోర్నీ నిర్వహణ హక్కులను సింగపూర్ సొంతం చేసుకుంది. వరల్డ్ చాంపియన్‌షిప్ సింగపూర్ గడ్డపై జరగడం ఇదే మొదటిసారి. ఈ ఏడాది నవంబర్ - డిసెంబర్ మధ్యలో చెస్ చాంపియన్‌షిప్ జరుగనుంది. డిఫెండింగ్ చాంపియన్ డింగ్ లిరెన్‌తో భారత గ్రాండ్‌మాస్టర్ డి.గుకేశ్ తలపడనున్నాడు. ఈ బిగ్ మ్యాచ్ నిర్వహణ కోసం ఢిల్లీ, చెన్నై దరఖాస్తు చేసుకున్నాయి. అయితే.. చివరకు సింగపూర్ ఆతిథ్యానికి ఎంపికైంది. నవంబర్ 20, డిసెంబర్ 15 మధ్య గుకేశ్, లిరెన్ గేమ్ ఉంటుందని అంతర్జాతీయ చెస్ సంఘం తెలిపింది. 'వరల్డ్ చెస్ చాంపియన్‌షిప్ ఆతిథ్యం కోసం ఫిడేకు మూడు దరఖాస్తులు వచ్చాయి. భారత్ నుంచి ఢిల్లీ, చెన్నై నగరాలు.. సింగపూర్ పోటీలో నిలిచాయి. బిడ్స్‌ను పరిశీలించడంతో పాటు నిర్వహణకు ఆయా నగరాల్లో ఉన్న వసతులు, ఇతర అంశాలను పరిగణనలోకి తీసుకున్నాక సింగపూర్‌ను ఎంపిక చేశాం' అని ఫిడే ఓ ప్రకటనలో వెల్లడించింది.
వరల్డ్ చాంపియన్‌షిప్ మ్యాచ్‌లో 14 గేమ్స్ ఆడిస్తారు. 7.5 పాయింట్లు సాధించిన లేదా ఎక్కువ మ్యాచ్‌లు గెలిచిన ఆటగాడు విజేత అవుతాడు. 14 మ్యాచ్‌ల తర్వాత ఇద్దరి స్కోర్లు సమం అయితే అప్పుడు టై బ్రేక్ ఆధారంగా విజేతను నిర్ణయిస్తారు. ఈ టోర్నీలో గెలుపొందిన ఆటగాడికి రూ.15 కోట్ల ప్రైజ్‌మనీ దక్కనుంది.

# ఉన్నతాధికారులే అక్రమార్కులా?





## టిఎస్ఇడబ్ల్యుఐడిసి శాఖ భవన నిర్మాణాల్లో అవకతవకలపై ఫిర్యాదు



- నష్టపరిహారంతో సహా డబ్బులు ఇప్పించాలంటూ వేడుకోలు
- నిజామాబాద్ జిల్లా కలెక్టర్‌కి ఫిర్యాదు చేసిన బాధిత కాంట్రాక్టర్

**ఆర్మూర్,జూలై 1 (జనం సాక్షి):** గురుకుల పాఠశాల నిర్మాణాలకు,అదనపు నిర్మాణాలకు ప్రభుత్వం కోట్ల నిధులు మంజూరు చేస్తే పనులు పూర్తికాకుండానే బిల్లులు తీసుకోవడం,ఉన్నత అధికారులే అక్రమాలకు పాల్పడడం,సన్నిహితంగా ఉండే కాంట్రాక్టర్లతోనే టెండర్లు పూర్తిచేయడం కొందరి ఉన్నత అధికారులకు పరిపాటిగా మారింది.ఉన్నత అధికారులకు వత్తాసు పలుకుతూ క్రింది స్థాయి ఆధికారులు జరగని పనులకు ఆన్లైన్ రికార్డు చేసి డబ్బులు తీసుకోవడం, ప్రభుత్వం ఇచ్చిన ప్లాన్ ప్రకారం కాకుండా ఇష్టానుసారంగా నిర్మించడం ఆ అధికారులకు ఇష్టరాజ్యంగా నిలుస్తుంది. ఓ కాంట్రాక్టర్ తన బిల్లులను చేయడంలో జాప్యం చేస్తున్నాడని,నీ ఇష్టం వచ్చినట్టు చేసుకో అంటున్న తీరుకు బాధిత కాంట్రాక్టర్ జిల్లా కలెక్టర్ కి, విజిలెన్స్ అధికారులకు ఉన్నత అధికారులపై ఫిర్యాదు చేశాడు.
అసలు విషయంలోకి వెళ్తే నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ ప్రాంతానికి చెందిన ఖందేష్ సుందర్ ప్రభుత్వ నిర్మాణాలకు సంబంధించి కాంట్రాక్టర్ గా పనిచేస్తున్నాడు.పీఎంజీవీకే కింద మైనారిటీ గురుకుల పాఠశాల భవన నిర్మాణాలలో, యూనివర్సిటీ నిర్మాణాలలో, అదనపు నిర్మాణాలలో పనులు పూర్తికాకుండానే బిల్లును తీసుకొని పూర్తిగా అవినీతి అక్రమాలు చేశారని, వాటిపై ఉన్నతాధికారులపై విచారణ జరిపించాలంటూ కాంట్రాక్టర్ ఫిర్యాదులో పేర్కొన్నాడు. ఇదే శాఖలో విధులు నిర్వహిస్తున్న ఈ ఈ దేవదాస్, డి.ఈ అంజిరెడ్డి, ఏ ఈ గణేష్, ఏఈ మారుతి, ఏఈ ఉదయ్ కిరణ్ అక్రమాలకు పాల్పడి అధికారాన్ని దుర్వినియోగం చేస్తూ ఇష్టరాజ్యంగా వ్యవహరించారని చెప్పాడు. ఆర్మూర్ ప్రాంతంలో ఆరు గదుల కోసం టెండర్ రాగా ఎనిమిది తరగతి గదులు నిర్మాణం చేపించారని, ఆరు గదులకు రావాల్సిన బిల్లులో 75 శాతం మాత్రమే బిల్లును మంజూరు చేశారని బాధిత కాంట్రాక్టర్ వాపోయాడు.అంతేకాకుండా 25 శాతం బిల్లును అడుగుగా మరో దగ్గర మంజూరు చేయిస్తానని చెప్పి, బిల్లులు పూర్తిగా మంజూరు చేశామని వేధిస్తున్నారని అన్నారు.ఉన్నత అధికారులుగా ఉండి కాంట్రాక్టర్లకు న్యాయం చేయాల్సిన వారే అక్రమాలకు పాల్పడుతున్న వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని బాధిత కాంట్రాక్టర్ డిమాండ్ చేస్తున్నాడు.

**నష్టపరిహారంతో సహా డబ్బులు చెల్లించండి**

అంక్సాపూర్ జిల్లా పరిషత్ పాఠశాలకు భవన నిర్మాణ పెండింగ్ పనులు పూర్తి చేయడానికి ఎస్ఎంసి చైర్మన్, పాఠశాల ప్రధానోపాధ్యాయుల సమక్షంలోనే తీర్మానం చేసిన డబ్బులను పూర్తి మొత్తం చెల్లించాలంటూ అదే బాధిత కాంట్రాక్టర్ గతవారం జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశాడు. 2021 సంవత్సరంలో పూర్తిగా భవన నిర్మాణం చేసేందుకు 28 లక్షల 61 వేల రూపాయలు ఒప్పందం జరిగిందని బాధితుడు చెప్పాడు.ఇంకా 5 లక్షల 50వేల రూపాయలు చెల్లించాల్సి ఉండగా జిల్లా పరిషత్ పాఠశాల అంక్సాపూర్ ఉపాధ్యాయిని మొత్తం డబ్బులు చెల్లించినట్లు డిఈఓ రాతపూర్వకంగా వివరణ ఇచ్చిందటూ బాధితుడు వివరించాడు.



కాంట్రాక్టర్‌నైనా నాకు మోసం జరగడంతో పాఠశాల నిర్మాణం జరిగిన భవనానికి తాళాలు వేయడం జరిగిందని చెప్పాడు. కాగా ఉపాధ్యాయిని వనజ తాళాలను పగలగొట్టి ఇష్ట రీతిన దూషించినట్లు బాధిత కాంట్రాక్టర్ ఆవేదన వెల్లబుచ్చాడు.తన డబ్బులు తనకు నష్టపరిహారంతో సహా ఇప్పించి న్యాయం చేయాలంటూ ఫిర్యాదులో తెలిపాడు.



# ఉచిత శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

**ఖమ్మం, (జనం సాక్షి):**
సివిల్ సర్వీసెస్ లాంగ్ టర్మ్ 2025 పరీక్ష కొరకు ఉచిత శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానిస్తున్నట్లు బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ శ్రీలత తెలిపారు. ఈ శిక్షణ 9 నెలల పాటు కొనసాగుతుందని అన్నారు. శిక్షణ సమయంలో విద్యార్థులకు హాస్టల్ వసతి కోసం ఐదు వేల రూపాయలు అందించడం జరుగుతుందని వివరించారు. శిక్షణ కోసం గతంలో గ్రూప్స్ శిక్షణ మరియు ఇతర శిక్షణ తీసుకున్న వారు కూడా అప్లై చేసుకోవచ్చునారు. డిగ్రీ పాసైన బీసీ, ఎస్సీ ,ఎస్టీ ,ఈబీసీ అభ్యర్థులు శిక్షణకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈనెల 19-6-2024 తారీకు నుండి వచ్చే నెల 3 తారీకు వరకు అప్లై చేసుకోవలన్నారు. శిక్షణ తరగతులు తరగతులు జూలై 18 నుండి ప్రారంభమవుతాయన్నారు. మొత్తం 150 మంది అభ్యర్థులకు కోచింగ్ ఇవ్వనుండగా, అందులో 100 మందికి గాను జూలై 07 నిర్వహించే ఆన్లైన్ స్క్రీనింగ్ టెస్ట్ ద్వారా ప్రతిభావంతులైన విద్యార్థులను ఎంపిక చేస్తామన్నారు. మరో 50 మంది అభ్యర్థులను ఇంతకు ముందు యూపిఎస్‌సి వారు నిర్వహించిన సివిల్ సర్వీసెస్ (ప్రిలిమ్స్) పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన వారిని తీసుకుంటామన్నారు. వారు సంబంధిత పత్రాలతో జూలై 03లోగా నేరుగా టి.జీ.బీ.సీ. స్టడీ సర్కిల్ లక్ష్మీనగర్ కాలనీ, సైదాబాద్, హైదరాబాద్‌లో దరఖాస్తును సమర్పించాలన్నారు.

# పదవులు శాశ్వతం కాదు ప్రజాసేవే ముఖ్యం

- ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో ప్రజా పురస్కారాల సన్మానం
- మహబూబ్ నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి
- బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్
- తలకొండపల్లి జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్




**కడ్తాల్ జూలై 01(జనం సాక్షి):**
ప్రజా ప్రతినిధులకు పదవులు శాశ్వతం కాదు అని ప్రజలకు సేవ చేయడమే ముఖ్యమని స్థానిక సంస్థల ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి,డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు.సోమవారం ఆమనగల్ పట్టణ కేంద్రంలోని శ్రీ లక్ష్మి గార్డెన్ లో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో ఏర్పాటుచేసిన ప్రజాసేవ పురస్కారాల కార్యక్రమానికి బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్,స్థానిక సంస్థల ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి,ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తలకొండపల్లి జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ ముఖ్య అతిథులుగా హాజరైనారు.ఇటీవల శాసనమండలికి ఎన్నికైన మహబూబ్ నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి,ని అదేవిధంగా పదవీరమణ పొందుతున్న జెడ్పిటిసిలు,ఎంపీపీలు ఎంపీటీసీల,ను ప్రజాసేవ పురస్కారాలతో సన్మానించి పురస్కారాలను అందజేశారు.ఈ సందర్భంగా తలకొండపల్లి ఎంపీపీ నిర్మల శ్రీశైలం గౌడ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో నవీన్ కుమార్ రెడ్డి ప్రవీణ్ కుమార్ ఉప్పల వెంకటేష్ పలువురు ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ,ప్రజా ప్రతినిధుల సేవలను గుర్తించి సన్మానించడం గొప్ప విషయమని అన్నారు.అధికారం ఎవరికి శాశ్వతం కాదని ప్రజల సేవే శాశ్వితమని అన్నారు.అధికారంలో ఉన్న లేకున్నా ప్రజా అవసరాలను తీర్చడానికి ఎప్పుడు ముందుండే వారే ప్రజా నాయకుడు అవుతారని తెలిపారు.బీఆర్ఎస్ పార్టీ అధికారంలో లేకున్నా పార్టీ కార్యకర్తలకు నాయకులకు ఎప్పుడు అండగా ఉండి కాపాడుకుంటామని అన్నారు.ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలలో గులాబీ జెండా ఎగురవేయాలని కార్యకర్తలకు సూచించారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 7 నెలల కాలం గడుస్తున్న ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని గుర్తు చేస్తారు.కాంగ్రెస్ పాలనలో ప్రజా ప్రతినిధులకు కనీస గౌరవ వేతనాలు కూడా చెల్లించలేని దుస్థితిలో ఉందని దుయ్యబట్టారు.ప్రజలకు అమలు కాని హామీలను ఇచ్చి ప్రజలను మోసం చేసి ఎన్నికలలో గెలిచిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల మనసులను గెలవలేదని అన్నారు. నిరుద్యోగులను,విద్యావ్యవస్థను భ్రష్టు పట్టిస్తుందన్నారు.వచ్చే ఎన్నికలు ఏవైనా గెలిచేది బీఆర్ఎస్ పార్టీ,ఎగిరేది గులాబీ జెండా మాత్రమేనని అన్నారు.అనంతరం ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయమని,ఇలాంటి నాయకుడు ఉండడం ఈ ప్రాంత ప్రజల అదృష్టమని ఉప్పల వెంకటేష్,ని అభినందించారు.ఈ కార్యక్రమంలో కడ్తాల్ జెడ్పిటిసి దశరథ నాయక్,ఆమనగల్ జడ్పిటిసి అనురాధ పత్యానాయక్, తలకొండపల్లి జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్,ఎంపీపీ నిర్మల శ్రీశైలం గౌడ్,వెల్దండ ఎంపీపీ,శాంతి గోపాల్,కల్వకుర్తి ఎంపీపీ చేన్న కేశవులు,కడ్తాల్ మాజీ సర్పంచ్ లక్ష్మీ నరసింహ రెడ్డి,ఆమనగల్ మార్కెట్ మాజీ చైర్మన్ నాలాపురం శ్రీనివాస్ రెడ్డి,తలకొండపల్లి మాజీ సర్పంచ్ లలిత జ్యోతయ్య, కల్వకుర్తి మాడ్గుల్, ఆమనగల్, తలకొండపల్లి, కడ్తాల్,వెల్దండ మండలాలకు చెందిన ఎంపీటీసీలు నాయకులు మాజీ సర్పంచులు, కటికల శేఖర్, శ్రీశైలం యాదవ్, బుచ్చిబాబు, సంపత్ పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
మంగళవారం
02 జూలై 2024

# తెలంగాణ ఆత్మగౌరవం ఢిల్లీలో తాకట్టు

- వైద్యానికి పెద్దపీట వేస్తానని కార్పోరేట్‌కు దాసోహం
- సిఎం రేంవత్ తీరుపై మండిపడ్డ బిజెపి నేత ఏలేటి

**హైదరాబాద్, జూలై1 (జనంసాక్షి) :** తెలంగాణ ప్రజల ఆత్మ గౌరవాన్ని సీఎం రేవంత్ రెడ్డి దిల్లీలో తాకట్టు పెట్టారని భాజపా శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి విమర్శించారు. వైద్యానికి పెద్దపీట వేస్తామన్న ముఖ్యమంత్రి కార్పొరేట్ ఆసుపత్రులను ప్రోత్సహిస్తున్నారని ఆరోపించారు. వరంగల్‌లో కార్పొరేట్ ఆసుపత్రిని ముఖ్యమంత్రి ప్రారంభించి.. కార్పొరేట్‌ను ప్రోత్సహిస్తున్నారన్నారు. గాంధీ ఆసుపత్రి వద్ద మీడియాకు ఆంక్షలు విధించడమే ప్రజాపాలనా అని ప్రశ్నించారు. నిరుద్యోగ యువతపై కనికరం లేకుండా లాఠీఛార్జ్ చేయించడం అప్రజాస్వామి కమన్నారు. రాష్ట్రంలో రెండు లక్షల ఉద్యోగాలు ఎప్పటి వరకు భర్తీ చేస్తారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యేలు పార్టీ మారితే వారి ఇళ్ల ముందు చావు డప్పు కొట్టమన్నారు. ఇప్పుడు భారాస ఎమ్మెల్యేలను కాంగ్రెస్ పార్టీ చేర్చుకుంటోంది. మరి ఆ ఎమ్మెల్యేల ఇంటి ముందు ఏ డప్పు కొట్టాలో చెప్పాలని ప్రశ్నించారు. పార్టీ ఫిరాయింపులపై స్పీకర్‌కు ఫిర్యాదు చేద్దామంటే అందుబాటులో ఉండటం లేదు.. సమయం ఇవ్వడం లేదు. పౌర సరఫరాల శాఖ అవినీతిపై ఉత్తమ్ కుమార్ రెడ్డి సమాధానం చెప్పడం లేదు. దానం నాగేందర్‌పై అనర్హత పిటిషన్ ఇస్తున్నాం. త్వరలో పార్టీ మారిన మిగతా ఎమ్మెల్యేలపై అనర్హత పిటిషన్ వేస్తాం. దానం ఒక పార్టీ ఎమ్మెల్యేగా ఉండి.. మరో పార్టీ నుంచి ఎంపీగా పోటీ చేశారు అని మహేశ్వర్ రెడ్డి విమర్శించారు.

# నార్సింగ్‌లో ఇంజనీర్ హత్య కేసు ఛేదన

- అక్రమ సంబంధం కాణంగానే హత్య
- వివరాలు వెల్లడించిన పోలీసులు

**హైదరాబాద్, జూలై1 (జనంసాక్షి) :** నార్సింగిలో దారుణ హత్యకు గురైన ఇంజనీర్ ఇదాయత్ ఆలీ హత్య కేసులో విస్తుపోయే నిజాలను పోలీసులు బయటపెట్టారు. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం.. దుబాయ్‌లో ఇంజనీర్ గా పనిచేస్తున్న ఆలీకి గోల్కొండ ప్రాంతానికి చెందిన సీమా బేగంతో అక్రమ సంబంధం ఉంది. అయితే హిదాయత్ దుబాయ్ వెళ్లిన తరువాత ఓ ఫంక్షన్ లో ఆమెకు సయ్యద్ ఆరిఫ్ తో పరిచయం ఏర్పడింది. ఆరిఫ్ వీడియోగ్రాఫర్ గా పనిచేస్తాడు. అయితే ఆరిఫ్ తో ఏర్పడిన పరిచయం అక్రమ సంబంధానికి దారితీసింది. దీంతో సీమా ఇద్దరితో అక్రమసంబంధాన్ని కొనసాగించింది. 15 రోజుల క్రితం ఆలీ దుబాయ్ నుంచి హైదరాబాద్ కు వచ్చేశాడు. తిరిగి దుబాయ్ వెళ్తున్న క్రమంలో సీమా బేగాన్ని కలవాలని.. మంచిరేవులకు వచ్చాడు. కారులో సీమాతో శృంగారం చేస్తుండగా ఆరిఫ్ వీడియోలో రికార్డు చేశాడు. దీంతో ఆలీని బెదిరించడం మొదలుపెట్టాడు. డబ్బులు ఇస్తానని ఆలీ బ్రతిమిలాడాడు. ఈ క్రమంలో మాట్లాడుకుందామని ఓ నిర్మానుష ప్రాంతానికి వెళ్లిన ఇద్దరికి అక్కడ మాట మాట పెరగడంతో ఆరిఫ్ తన వద్ద ఉన్న కత్తితో ఆలీని పొడిచి దారుణంగా హత్య చేశాడని సైబరాబాద్ ఎస్‌ఓటీ పోలీస్ అధికారులు తెలిపారు. ఈ కేసులో సీమా, ఆరిఫ్‌లను అరెస్టు చేసినట్లుగా వెల్లడించారు.

# విద్యార్థుల చదువుకు ఆర్టీసీ బ్రేకులు

- విద్యార్థుల రవాణాకు ఉచిత బస్సులు కట్
- చదువుకు దూరమయ్యే ప్రమాదం
- ఆవేదన వ్యక్తం చేస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులు





**ఖమ్మం జిల్లా ప్రతినిధి, (జనంసాక్షి) :** ప్రభుత్వం మారింది.. నిర్ణయాలూ మారాయి.. కొత్త ప్రభుత్వంలో అంతా మంచే జరుగుతుంది అనుకున్నారు.. పేదల కష్టాలు అన్ని తీరిపోతాయి అనుకున్నారు.. అయితే పరిస్థితి మాత్రం అందుకు పూర్తి భిన్నంగా తయారయింది.. అనుకున్నదొక్కటి అయినది ఒక్కటి అనే సామెత ఇక్కడ అతికినట్లు సరిపోతుంది.. ప్రజలు ఒకటి తలిస్తే ఆర్టీసీ అధికారులు మాత్రం మరొకటి తలిచారు.. ప్రభుత్వ ఆదేశాలో.. అధికారుల తీరో తెలియదు గానీ విద్యార్థుల చదువులపై తీవ్ర ప్రభావం చూపుతోంది.. ఫలితంగా కొంతమంది విద్యార్థులు చదువులకు దూరమయ్యే ప్రమాదం దాపురించింది. ఆర్టీసీలో ప్రయాణం శుభప్రదం.. సుఖవంతం అంటూ అధికారులు పదేపదే చెబుతుంటారు. గత విద్యాసంవత్సరం ఆర్టీసీ అధికారులు విద్యార్థుల కోసం ఉచితంగా బస్సు సౌకర్యం కల్పించారు. దీనిని ఉపయోగించుకొని వందలాదిమంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలు, కేంద్రీయ విద్యాలయంలో చదువులు కొనసాగించేందుకు ప్రతిరోజు ఉచిత పాస్ తో పాఠశాలకు వెళ్లేవారు. విద్యార్థుల రవాణా కోసం గత ఏడాది నాలుగు బస్సులను ఖమ్మం ఆర్టీసీ నడిపించింది.

### బస్సు రూట్ లు ఇవే..

గణేష్ టౌన్షిప్ నుండి . బల్లేపల్లి, ఎన్టీఆర్ సర్కిల్, కరుణగిరి ఒక బస్సు, శ్రీ శ్రీ సర్కిల్ నుండి ఇందిరానగర్, ఇల్లందు క్రాస్ రోడ్డు, జెడ్పీ సెంటర్ మీదిగ ఒక బస్సు, అగ్రహారం కాలనీ నుండి ముస్తఫా నగర్, చర్చి కాంపౌండ్, గాంధీ చౌక్, కాల్వొడ్డు మీదుగా ఒక బస్సు, ఖమ్మం రూరల్ మండలం తెల్లారుపల్లి నుండి మరొక బస్సు విద్యార్థుల రవాణాకు సేవలు అందించేవి. ఈ బస్సుల వల్ల కేంద్రీయ విద్యాలయంతో పాటు జలగం నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ఏదులాపురం ప్రభుత్వ పాఠశాల, వెంకటగిరి ప్రభుత్వ పాఠశాల, వి వెంకటాయపాలెం ప్రభుత్వ ఉన్నత పాఠశాల, వెంకటగిరి ప్రభుత్వ పాఠశాల లో సుమారు 600 మందికి పైగా విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు.

### విద్యార్థులకు ఉచితపాసులే..


ఖమ్మం నగరం తో పాటు రఘునాథపాలెం మండలం, ఖమ్మం రూరల్ మండలం పరిధిలోని గ్రామాల్లో విద్యను అభ్యసించేందుకు ప్రభుత్వ పాఠశాలలకు వెళ్లే విద్యార్థుల కోసం ఆర్టీసీ ఉచితంగా బస్సు పాసులు అందించింది. దీంతోపాటు విద్యార్థుల కోసం ప్రత్యేకంగా ఉదయం సాయంత్రం వేళల్లో బస్సు సౌకర్యం కల్పించి సేవలు అందించింది. ఈ విద్యా సంవత్సరం ప్రారంభమై సుమారు నెలరోజులు గడుస్తున్నప్పటికీ విద్యార్థుల కోసం ఉచిత రవాణా సౌకర్యం ఏర్పాటు చేయలేదు. దీంతో విద్యార్థుల తల్లిదండ్రులు కొంతమంది తమ పిల్లలను ప్రైవేటు రవాణా ద్వారా పాఠశాలలకు పంపిస్తున్నారు. మరి కొంతమంది ప్రైవేట్ రవాణా కల్పించే స్తోమత లేక తమ పిల్లలను చదువు మాన్పించేందుకు సమాయతమవుతున్నారు. ఉచిత రవాణా కల్పించాలని కోరేందుకు విద్యార్థుల తల్లిదండ్రులు ఖమ్మంలోని బస్సు డిపోకు వెళ్లి డిపో మేనేజర్ కు మొర పెట్టుకోగా ఉచిత బస్సు సౌకర్యం కల్పించలేమని చేతులెత్తేసినట్లు విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు. బస్సు సౌకర్యం కల్పించాలంటే ప్రతినెల ఒక్కొక్క విద్యార్థి రూ.980 విలువైన బస్సు పాసుతీసుకోవాలని సలహా ఇచ్చినట్లు వారు చెబుతున్నారు. అంత మొత్తం ప్రతినెలా చెల్లించే స్తోమత లేకనే ప్రభుత్వ పాఠశాలలకు తమ పిల్లల్ని పంపిస్తున్నామని, ఇప్పుడు అలాంటి పరిస్థితి వస్తే తమ పిల్లలను ఎలా చదివించాలని వారు మనోవేదనకు గురవుతున్నారు. రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు లు స్వయంగా ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గాల పరిధిలో ఇలాంటి పరిస్థితి రావడం గమనార్హం. ప్రతి ఏడాది విద్యార్థులకు కల్పించే ఉచిత బస్సు సౌకర్యాన్ని ఈ ఏడాది కల్పించినట్లయితే వందలాది మంది విద్యార్థులు చదువుకు దూరమయ్యే ప్రమాదం ఉంది. ఇప్పటికైనా దీనిపై రాష్ట్ర మంత్రులు, ఆర్టీసీ ఉన్నత అధికారులు దృష్టి సారించి విద్యార్థుల చదువుకు తమ వంతు కృషి చేయాలని తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాల నాయకులు కోరుతున్నారు.



# ఆయన ఎక్కడుంటే అక్కడ దర్బారే!

(మంచిర్యాల ప్రతినిధి / జనం సాక్షి)





చెన్నూర్ ఎమ్మెల్యే, మాజీ ఎంపీ వివేక్ వెంకటస్వామి ఎక్కడ ఉంటే అక్కడ ప్రజా దర్బారే అయిపోతుంది. ఆయన స్టయిల్ ఏదైనా కావచ్చు, ఆయన ఇండస్ట్రీ యలిస్ట్, అయినా, ఖరీదైనా కార్లో తిరిగినా,కాని ఆయన ఒక మాస్ పీపుల్ నాయకుడు!ప్రజల కోసం రాజకీయాల్లోకి వచ్చిన వాడు!అతి సామాన్యుని తో సైతం కలిసి సమస్యలు అడిగి తెలుసుకుని మరీ పరిష్కారం కోసం కృషి చేస్తాడు!వారంలో ఖచ్చితంగా మూడు రోజులు నియోజకవర్గం ప్రజలకు అందుబాటులో ఉంటాడు. ఆయన ఎక్కడ ఉంటే అక్కడ రెండు, మూడు వందల మంది తమ సమస్యలు చెప్పుకోడానికి గుమి గూడుతారు! అక్కడ ఒక ప్రజా దర్బార్ వాతావరణం వచ్చేస్తుంది. నియోజకవర్గంలో ఆయనకు ఎవరు వ్యక్తి గతంగా పరిచయం ఉండాల్సిన అవసరం లేదు. నేరుగా కలిసి ఎవరైనా ఆయనకు తమ సమస్యను వివరిస్తే చాలు, వెనువెంటనే స్పందించే గుణం ఉన్న నేత ఆయన! ఎలాంటి శషబిషలు ఉండవు!ఎక్కడ బడితే అక్కడ కూర్చుంటాడు! మాట్లాడుతాడు!సాటి వాడికి సాయం చేయని చేతులెందుకంటారు. అలాంటి ఓపెన్ హార్ట్, హ్యాండ్స్ ఉన్న వ్యక్తిత్వం వివేక్ ది! పైరవికారులను సహించే గుణం కాదు! ముఖం మీదే విషయం ఏదైనా మొహమాటం లేకుండా చెప్పేస్తాడు, అనే పేరున్నది. అవినీతి, అక్రమాలు, రియల్ ఎస్టేట్ లు, భూ కబ్జాల చరిత్ర ఉన్న వారిని,ఇసుక మాఫియా గాండ్లను,వారు తన పార్టీ వారు అయినా, వారిని దూరంగానే ఉంచుతారు. వివేకానంద ఒక మంచితనం, మానవత్వం ఉట్టి పడే వ్యక్తిత్వం ఉన్న మనిషి, చెయ్యి చాచే అవకాశం ఇవ్వకుండానే కష్టాల్లో ఉన్నవారిని ఆదుకునే మనస్తత్వం ఉన్న ప్రజా ప్రతినిధిగా పేరున్నది. తెలంగాణ ఉద్యమం లో ఎంపీ గా కీలకంగా వ్యవహారించారు. అరెస్ట్ అయ్యాడు. తెలంగాణ నుంచి ఢిల్లీ దాకా తోటి ఎంపిలను ఒక్కటి చేసి, అందరితో కలిసి పోరాడిన చరిత్ర ఉన్నది. వివేక్ కొడుకు ఈ ప్రాంతం లో మంచి పేరున్న, కార్మికుల గుండె చప్పుడు, మాజీ కేంద్ర మంత్రి కాకా గడ్డం వెంకట స్వామి మనవడు,గడ్డం వంశీ కృష్ణ ఎంపీ గా విజయం సాధించడంలోనూ ఎమ్మెల్యే లు, ముఖ్యంగా మంత్రి శ్రీధర్ బాబు ల పూర్తి మద్దతు కృషి ఉన్నప్పటికీ వివేక్ కు పెద్దపల్లి పార్లమెంట్ లో ఉన్న మంచి పేరు కూడ పని చేసింది, అనక తప్పదు.వివేక్ వెంకటస్వామి ఒకవైపు ఎమ్మెల్యే గా పనులు ప్రభుత్వ పరంగా చేస్తూనే, గత మూడు దశాబ్దాలు గా తమ విశాఖ ట్రస్ట్ నుంచి మంచి నీటి బోర్ లు వేయడం, స్కూల్స్ భవనాలు నిర్మించడం, స్కూల్ లకు బెంచీలు ఇతర సామాగ్రి ఇవ్వడం, ఇంకా పలు సేవా కార్యక్రమాలు పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం లో చేయడం జరుగుతున్నది.మందమర్రి లాంటి పట్టణాల్లో ప్రతి వేసవిలో గతంలో ట్యాంకర్ లు పెట్టి మంచినీళ్లు సరఫరా చేయడం జరిగింది. ఇప్పటికి తమ ట్రస్ట్ ద్వారా సేవా కార్యక్రమాలు ఆగలేదు!చాలా మంది ఎమ్మెల్యే లకు వివేక్ వెంకటస్వామి ఆదర్శంగా పేర్కొనవచ్చు! ఎమ్మెల్యే హెూతో అయిసా వివేక్ వెంకటస్వామి జైసా! ఆల్ ది బెస్ట్ ఎమ్మెల్యే వివేక్ సాబ్!

# నల్లగొండ నవీకరణే లక్ష్యం

- రాష్ట్ర రోడ్లు, భవనాల, సినిమాటోగ్రఫీ శాఖ మాత్యులు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి
- నల్లగొండ పట్టణంలోని బీట్ మా ర్కెట్ వద్ద రూ. 3 కోట్లతో నిర్మించే 33/11కెవి సబ్ స్టేషన్ శంకుస్థాపన



**నల్గొండటౌన్, జులై 01(జనంసాక్షి) :** నల్లగొండ జిల్లా కేంద్రమైన నల్లగొండ పట్టణాన్ని పూర్తిస్థాయిలో నవీకరించడమే లక్ష్యంగా ముందుకు సాగుతామని రాష్ట్ర రోడ్ల భవనాలు సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పునరుద్ధాటించారు.రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరం తర్వాత నల్లగొండ జిల్లాను అభివృద్ధి పథంలో పరుగులు పెట్టించేందుకు సాయ శక్తుల కృషిచేస్తానని హామీ ఇచ్చారు. నల్లగొండ పట్టణంలోని బీట్ మార్కెట్ వద్ద రూ. 3 కోట్ల తో నిర్మిం చే 33/11 కెవి సబ్ స్టేషన్ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ నూతనంగా నిర్మిస్తున్న సబ్ స్టేషన్ వల్ల 15 వేల కుటుంబాల వరకు లోవోల్టేజి సమస్యను అధిగమించి ఉపశమనం పొందుతాయని పేర్కొన్నారు.రాబోయే రెండు మాసాల్లోనే సబ్ స్టేషన్ నిర్మాణ పనులను పూర్తి చేయాలని విద్యుత్ శాఖ ఇంజనీర్లు, కాంట్రాక్టర్ లను ఆదేశించారు. నుడాలో నూతనంగా కల్పిన గ్రామాలకు సాగునీటి వ్యవస్థ పునరుద్ధరణ కోసం రూ. 200 కోట్ల కేటాయించామని, రూ. 90 కోట్లతో నీలగిరి సాంస్కృతిక నిలయాన్ని నిర్మిస్తున్నామని తెలిపారు. అవసరానికి సరిపోయే భూమి ఇస్తే మరో సబ్ స్టేషన్ చేపడతామని వెల్లడించారు. పట్టణంలో టి హబ్ తో పాటు కలెక్టరేట్ వద్ద మరో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ను కడుతున్నామని చెప్పారు. రాబోయే రోజుల్లో ఇబ్బందులు లేకుండా మరో మూడు సబ్ స్టేషన్ ల కోసం ప్రణాళికలు సిద్ధం చేయాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు. నల్గొండ పట్టణంలో తాగునీటి సమస్యను అధికమించేందుకు 10 ఎం ఎల్ డి వాటర్ ట్యాంక్ నిర్మాణానికి రూ. 30 కోట్ల మంజూరు చేశామని, అదేవిధంగా రూ. 700 కోట్లతో ఔటర్ రింగ్ రోడ్డు ఓ ఆర్ ఆర్ నిర్మాణం చేపడుతున్నామని వివరించారు.ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణం లో ఎవరికీ నష్టంచేయబోమని,మార్కెట్ ధర కన్నా ఎక్కువ నష్ట పరిహారం ఇప్పిస్తామని స్పష్టం చేశారు.ఎస్ ఎల్ బి సి వద్ద అన్ని వసతులతో మల్టీ పర్పస్ హాస్టల్ ను నిర్మించబోతున్నామని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆస్తులను కాపాడాలని, ప్రభుత్వ స్థలంలో అక్రమంగా ఎలాంటి నిర్మాణాలు చేపట్టిన తీసి వేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.నల్లగొండ పట్టణాన్ని మోడల్ గా తీర్చి దిద్దుతామని, సబ్ స్టేషన్లు అన్ని పూర్తిచేసి ఆరు నెలల్లో లో ఓల్టే జీ సమస్యను అధిగమించేందుకు అధికారులు నిరంతరం పనిచే యాలని కోరారు. ఎస్ ఎల్ బి సి సొరంగ మార్గం పూర్తి చేసేందుకు చిత్తశు ద్ధితో ముందుకు సాగుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బ గోని రమేష్ గౌడ్, ట్రాన్స్ కో ఎస్ ఈచంద్రమోహన్, ఆర్డిఓ రవి తదితరులు ఫాల్గున్నారు.

# పారమిత ఉన్నత పాఠశాల విద్యార్థుల హౌస్‌ల ప్రారంభోత్సవ వేడుకలు




**కరీంనగర్ బ్యూరో, జులై 01 (జనం సాక్షి) :** మంకమ్మతోటలోని పారమిత ఉన్నత పాఠశాలలో విధ్యార్థుల హౌస్ ల ప్రారంభోత్సవ కార్యక్రమాలను పాఠశాలల అధినేత డా.ఇ. ప్రసాదరావు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.పాఠశాల క్రమశిక్షణలో భాగంగా మంకమ్మ తోటలోని పారమిత ఉన్నత పాఠశాల విధ్యార్థులను చీతాస్, ఈగల్స్, టైగర్స్, లయన్స్, అనే పేర్లతో గ్రూపులుగా విభజించారు. ఇట్టి హౌస్ ల ప్రారంభోత్సవ వేడుకలను అట్టహాసంగా పాఠశాలల అధినేత డా. ఇ. ప్రసాదరావు ప్రారంభించారు. ఈ సంధర్భంగా విధ్యార్థిని విధ్యార్థులు చేసిన కవాతు, పిరమిడ్స్, సాంస్కృతిక కార్యక్రమాలు ఆద్యంతం అలరించాయన్నారు. ఈ సంధర్భంగా ప్రసాదరావు మాట్లాడుతూ... ప్రతి విద్యాసంవత్సరం విద్యార్థులు చీతాస్, ఈగల్స్, టైగర్స్, లయన్స్, అనే పేర్లతో హౌస్ లు (బృందాలు) గా ఏర్పడి విద్యా విషయాలలో గాని ఆటలు పాటల విషయాలలో గాని సాంస్కృతిక అంశాలలోగాని పోటీపడం జరుగుతుంది. తద్వారా విద్యార్థులలో క్రమశిక్షణ, పట్టుదల, పోటీతత్వం, నాయకత్వ లక్షణాలు ఏర్పరచుకుని వారిలో ఆత్మవిశ్వాసం పెంపొందించుకుంటారని ఈ సంధర్భంగా హౌస్ లకు తగిన సలహాలు సూచనలు ఇచ్చి చిన్నారులలో ఆత్మ విశ్వాసాన్ని కల్పించి వారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ ప్రసూన, రశ్మిత, అనుకర్ రావు, టి.యస్.వి.రమణ, వి.యు.యం.ప్రసాద్, హన్మంత రావు, ప్రధానోపాధ్యాయులు బాలాజీ, ప్రశాంత్, కవిత ప్రసాద్ సమన్వయకర్తలు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.




### పారమిత విద్యాసంస్థలో ఘనంగా డాక్టర్స్ డే సెలబ్రేషన్స్

జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా స్థానిక పద్మనగర్ లోని పారమిత హెరిటేజ్ , మంకమ్మతోటలోని పారమిత లిటిల్ జీనియస్ పాఠశాలల్లో ఘనంగా వైద్యుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కరీంనగర్ కి చెందిన వైద్యులు డా. ఆకుల విద్యాసాగర్ (కార్డియాలజిస్ట్), డా.రేఖాసాగర్ (గైనకాలజీ), ఎస్ బి ఆర్ చంద్రమూర్తి (యూరాలజిస్ట్), డా.తులసీరెడ్డి (గైనకాలజీ), డా.అమర్నాద్ రెడ్డి (ఆయుర్వేదనిపుణులు), డా.శ్రీనివాస్ (హోమియోపతి), డా.ప్రశాంత్ (సర్జికల్అంకాలజిస్ట్), డా.సత్యనారాయణ (డెంటిస్ట్), డా. సందీప్ రెడ్డి (పిల్లల వైద్య నిపుణులు), డా.శరత్ బంగారి (పిల్లల వైద్య నిపుణులు) పాల్గొని వారి అమూల్యమైన సలహాలను అందించారు. ప్రాణాపాయ స్థితిలోనున్న వారిని కాపాడడమే వారి ప్రధాన కర్తవ్యమని తెలిపారు. అలాగే పిల్లలకు హెల్త్ క్యాంప్ నిర్వహించి, ప్రమాదంలో ఉన్న వ్యక్తులకు ప్రథమ చికిత్స ఎలా చేయాలో విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా పారమిత పాఠశాలల అధినేత డా. ఇనుగంటి ప్రసాదరావు మాట్లాడుతూ... వైద్యుల సేవలను గుర్తెరిగిన పూర్వికులు "వైద్యో నారాయణో హరి" అన్నారని అనగా వైద్యులు దేవునితో సమానమని వారి సేవలు అనన్యమైనవని, రోగి లో ఆత్మవిశ్వాసాన్ని నింపి వారి బాగు కొరకు నిరంతరం శ్రమించే వారు నిజంగా దైవ స్వరూపులని, వారు లేని సమాజం ఊహించలేమని వైద్యులను ప్రశంసించి, ప్రత్యేకంగా వారిని సన్మానించారు. పారమిత పాఠశాలల అధినేత డా. ఇనుగంటి ప్రసాదరావు వైద్యులందరికీ డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పారమిత పాఠశాలల అధినేత డా. ఇనుగంటి ప్రసాదరావుగారితో పాటు, డైరెక్టర్స్ రశ్మిత,ప్రసూన, అనూకర్ రావు, రమణ, వి.యు.యం.ప్రసాద్,వినోద్ రావు, హన్మంతరావు, ప్రిన్సిపాల్ కవిత ప్రసాద్, ప్రోగ్రాం హెడ్ గోపికృష్ణ, సమన్వయ కర్తలు నాగరాజు, రాము, సమత, నాజిష్ , ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# తిరిగి కాంగ్రెస్‌లోకి సారయ్య

- సంప్రదింపులు పూర్తయినట్లు సమాచారం



**వరంగల్, జూలై1 (జనంసాక్షి) :** వరంగల్ ఉమ్మడి జిల్లాకు చెందిన భారాస ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య హస్తం గూటికి చేరడం దాదాపు ఖాయమైంది. ఆయనతో పాటు ఉమ్మడి జిల్లాకు చెందిన మరో ఇద్దరు ఎమ్మెల్సీలు సైతం కాంగ్రెస్‌లో చేరనున్నట్లు తెలిసింది. శనివారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వరంగల్ జిల్లా పర్యటన సందర్భంగా హనుమకొండ కలెక్టరేట్‌లో ఎమ్మెల్సీ సారయ్యతో సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి కొంతసేపు ఏకాంతంగా మాట్లాడారు. సారయ్యతో పాటు ఉమ్మడి జిల్లాకు చెందిన ఎమ్మెల్సీల చేరికలపై ఈ సందర్భంగా చర్చించినట్లు తెలిసింది. రెండు నెలల క్రితమే సారయ్య కాంగ్రెస్‌లో చేరుతారని భావించారు. అయితే ఆయనతో పాటు ఒకేసారి 10 మంది భారాస ఎమ్మెల్సీలను చేర్చుకోవాలని కాంగ్రెస్ అధిష్ఠానం, సీఎం భావిస్తున్నట్లు తెలిసింది. ఈ విషయమై సారయ్యను సంప్రదించగా.. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, మాజీ ఎంపీ రామసహాయం సురేందర్‌రెడ్డితో చర్చించి ఒకటి, రెండు రోజుల్లో నిర్ణయం తీసుకోనున్నట్లు తెలిపారు. కాంగ్రెస్‌కే చెందిన సారయ్య గతంలో మంత్రిగా పనిచేశారు. బిఆర్ఎస్‌లో చేరి ఎమ్మెల్సీ అయ్యారు.

# మొరాయించిన శ్రీశైలం దేవస్థానం వెబ్‌సైట్

**శ్రీశైలం, జూలై1 (జనంసాక్షి) :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీశైలం దేవస్థానం వెబ్‌సైట్ మొరాయించింది. ఆదివారం సాయంత్రం నుంచి ఆలయ వెబ్‌సైట్ పనిచేయడం లేదు. సాంకేతిక సమస్యలతో ఆన్‌లైన్ టికెట్ల జారీ నిలిచిపోయింది. దీంతో ఆలయ అధికారులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేశారు. మాన్యువల్ దర్శనం టికెట్లను జారీ చేశారు. సాంకేతిక సమస్యలతో ఆర్జిత సేవా టికెట్లు అందుబాటులోకి రాలేదు. దీంతో భక్తులు ఆర్జిత సేవలు, అభిషేకం, కుంకుమార్చన సేవలు నిర్వహించలేకపోతున్నారు.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370